అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

గురువారం 28-11-2024

సంపుటి : 10 | సంచిక : 279 | Published from Rangareddy, Hyderabad, Khammam, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50

కాల్పుల విరమణ

ఇజ్రాయిల్, హిజ్బుల్లా ఒప్పందం

14 నెలల పోరుకు స్వస్తి 11లో..



NDTV నేరపూరిత కుట్ర లేదు

అధికార దుర్వినియోగమూ జరగలేదు

అవన్నీ సాధారణ వ్యాపార లావాదేవీలే

బ్యాంకింగ్ చట్టం ఉల్లంఘన కాలేదు :

ప్రణయ్‌రాయ్, రాధికారాయ్‌ల మీద ఆరోపణలపై సీబీఐ నివేదిక 10లో.


నిగ్గు తేల్చాల్సిందే..

అదానీ ముడుపులపై దద్దరిల్లిన పార్లమెంట్.. పట్టుబట్టిన ప్రతిపక్షాలు

వాయిదాల పర్వంలో ఉభయ సభలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

అదానీ ముడుపుల వ్యవహారంపై నిగ్గు తేల్చాల్సిందేనంటూ ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. దీంతో ఒక్కసారిగా పార్లమెంట్ దద్దరిల్లింది. ఇటు లోక్‌సభ, అటు రాజ్యసభ వాయిదాల పర్వం కొనసాగింది. చివరికి ఈ రెండు సభలూ గురువారానికి వాయిదా పడ్డాయి. అదానీ లంచావతారం, సంభాల్ హింసపై చర్చించాలని, అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాలని ప్రతిపక్షాలు కోరాయి. అందుకు ప్రభుత్వం సమ్మతించకపోవడంతో పార్లమెంట్ అట్టుడికింది. ఈ అంశాలపై చర్చించాలని పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్ష పార్టీలు వాయిదా తీర్మానం ఇచ్చాయి. లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో చైర్మెన్ జగదీప్ ధన్కర్ తిరస్కరించారు. ముందుగా బుధవారం ప్రారంభమైన లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో సభ ప్రారంభమైన కొద్దిసేపటికే మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. నిమిషాల వ్యవధిలోనే గురువారానికి వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ లంచం వ్యవహారంపై ప్రతిపక్షాలు చర్చకు పట్టుపట్టాయి. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సభలో ప్రతిపక్ష పార్టీల నేతలు నినాదాలు చేశారు. దీంతో సభను **11.30** గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలోనూ ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో సభను చైర్మెన్ ధన్కర్ గురువారానికి వాయిదా వేశారు.



సంభాల్ హింసపై విచారణ సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరపాలి : ఎస్పీ ఎంపీలు



ఉత్తరప్రదేశ్ సంభాల్ పట్టణంలో హింసకు దారితీసిన సంఘటనలపై ఏదైనా విచారణను సుప్రీంకోర్టు పర్యవేక్షణలో నిర్వహించాలి. "సంభాల్‌లో జరిగిన సంఘటనపై చర్చ జరగాలని మేము కోరుకుంటున్నాం. దీనికి సంబంధించి మన ఎంపీలు స్పీకర్‌కి నోటీసులు ఇచ్చారు. పోలీసుల అమానవీయ ప్రవర్తన, ప్రజలకు వ్యతిరేకంగా పరిపాలన చర్యల గురించి మేం సభా వేదికపై మాట్లాడాలనుకుంటున్నాం".

ఎస్పీ ఎంపీ డింపుల్ యాదవ్

అదానీ జైల్లో ఉండాలి | కేంద్రమే రక్షిస్తున్నది : రాహుల్ గాంధీ



వేల కోట్ల రూపాయల ఆరోపణలు ఎదుర్కొంటున్న అదానీ జైల్లో ఉండాలి. చిన్న చిన్న ఆరోపణలపై వందలాది మందిని అరెస్టు చేశారు. అలాంటప్పుడు వేల కోట్ల రూపాయల ఆరోపణలు ఎదుర్కొంటున్న అదానీని ఎందుకు అరెస్టు చేయటం లేదు."అదానీ ఆరోపణలను అంగీకరిస్తారని మీరు అనుకుంటున్నారా? ఆయన ఆరోపణలను తిరస్కరించబోతున్నాడని మీరు అనుకుంటున్నారు. అసలు విషయం ఏమిటంటే, ఆయనను ఇప్పటికే అరెస్టు చేయవలసి ఉంది. ఆ పెద్దమనిషి (గౌతమ్ అదానీ)పై అమెరికాలో వేల కోట్ల అభియోగాలు మోపారు. ఆయన జైలులో ఉండాలి. ఆయనని కేంద్రం రక్షించడం దారుణం".





ప్రాణాలు పోతేనే

స్పందిస్తారా?

అధికారులు నిద్రపోతున్నారా? : మధ్యాహ్న భోజనం వికటించడంపై హైకోర్టు ఆగ్రహం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ విద్యా సంస్థల్లో అందించే మధ్యాహ్న భోజనం తిని విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతున్న ఘటనలపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకే పాఠశాలలో వారం రోజుల్లో మూడుసార్లు మధ్యాహ్న భోజనం వికటించడంపై విస్మయాన్ని వ్యక్తం ...10లో

రూపాయి డీలా

డాలర్‌తో రూపాయి మారకం విలువ 15 పైసలు పతనమై రూ.84.44కి



ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ మరింత పడిపోయింది. బుధవారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 15 పైసలు పతనమై 84.44 స్థాయికి దిగజారింది. అమెరికాకు ట్రంప్ అధ్యక్షునిగి ఎన్నికైన తర్వాత డాలర్ బలపడటానికి తోడు దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపర్లు ...11లో



వామ్మో..దొంగ నోట్లు

రూ. 500 ఫేక్ కరెన్సీ మూడు రెట్లు : కేంద్రం

నల్లధనాన్ని వెలికితీస్తామన్న మోడీ మాటలు ఉత్తవే

న్యూఢిల్లీ : భారత్‌లో పెద్ద నోట్లను రద్దు చేయడం ద్వారా దొంగ నోట్లను కట్టడి చేయడంతో పాటుగా దేశ, విదేశాల్లోని నల్లధనాన్ని వెలికితీస్తామని బీరాలు పలికిన ప్రధానీ నరేంద్ర మోడీ ఆచరణలో విఫలం అయ్యారు. నల్లధనం బయటికి ...11లో

గ్రూపులొద్దు..కలిసి పనిచేయండి

రాష్ట్ర బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు ప్రధాని స్ట్రాంగ్ వార్నింగ్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

బీజేపీకి చెందిన రాష్ట్ర ఎంపీలు, ఎమ్మెల్యేలకు ప్రధాని మోడీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పార్టీలో గ్రూప్ రాజకీయాలు, ఒకరిపై ఒకరు తెరవెనక కుట్రలకు స్వస్తి చెప్పాలని హెచ్చరించారు. గ్రూపులుగా వీడి... రాష్ట్ర, జిల్లా, మండల కార్యకర్తలను ఆగం చేయొద్దని స్పష్టం చేశారు. ఇకపై ఇలాంటి వాటిని పక్కన పెట్టి కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. అందరూ వ్యక్తిగత ఎజెండాలు విడిచి... పార్టీ స్టాండ్ లో ముందుకు సాగాలని దిశా నిర్దేశం చేశారు. హైకమాండ్ ఇచ్చే సూచనలు సంయుక్తంగా అమలు చేసి వచ్చే ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని స్పష్టం చేశారు. బుధవారం మధ్యాహ్నం 12 నుంచి 12:30 గంటల వరకు పార్లమెంట్‌లోని ...11లో

బీజేపీకి డౌన్ ట్రెండ్

కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోంది

రైతు భరోసా విధి, విధానాలపై కసరత్తు

ప్రభుత్వంపై కేటీఆర్ ఇష్టానుసారం విమర్శలు

తమ లక్ష్యం సంక్షేమం, అభివృద్ధి, ప్రగతిశీల భావాలు

మంత్రులు పనిమంతులే..

బాగా కష్టపడుతున్నారు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

11లో..



బీఆర్ఎస్ గురుకుల బాట

30 నుంచి 7వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమం

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ

గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులపై అధ్యయనం : కేటీఆర్

10లో.



మధ్యతరగతికి ఆర్థిక సవాళ్లు

పడిపోతున్న ఆదాయాలు



పట్టణ వినిమయంపై తీవ్ర ప్రభావం

న్యూఢిల్లీ : భారత్‌లోని మధ్యతరగతికి ఆర్థిక సవాళ్లు పెరిగాయి. ఆదాయాలు తగ్గడంతో వారి వినిమయంపైనా ప్రభావం పడుతోంది. మార్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ నివేదిక ప్రకారం.. మధ్యతరగతిని ముఖ్యంగా మూడు సవాళ్లు వెంటాడుతున్నాయి. ఆర్థిక మందగమనానికి తోడు టెక్నాలజీ సమస్యలు, కుటుంబాల ఆదాయాలు క్షీణించడం. ఒకప్పుడు ఉపాధి పొందడంలో అత్యంత కీలకంగా ఉన్న మధ్యతరగతి ప్రజలు ఇప్పుడు ఆటోమేషన్, ఇతర సాంకేతికతతో ఆ వర్గం వారికి ఉద్యోగాలను లేకుండా చేస్తోంది. అదే విధంగా కార్యాలయాలు, ఫ్యాక్టరీల్లోనూ క్లరికల్, సూపర్‌వైజరీ పోస్టులు తగ్గాయి. "అవుట్‌సోర్సింగ్, ఆటోమేషన్ వాటితో ఖర్చు తగ్గించే చర్యల కారణంగా అనేక మేనేజర్ స్థాయి పోస్టులు అదృశ్యమవుతున్నాయి. ఎఐతో కొన్ని ఉద్యోగాలు పోతున్నాయని ఇటీవల విప్రో చైర్మెన్ ప్రేమ్‌జీ వ్యాఖ్యలే నిదర్శనం. వైట్‌కాలర్ ఉద్యోగాల్లో ఇబ్బందులు పెరుగుతున్నాయి." అని నేషనల్ స్టాటిస్టికల్ కమిషన్ మాజీ చైర్మెన్ పిసి మోహనన్ పేర్కొన్నారు. కరోనా తర్వాత భారత వృద్ధి మందగించింది. ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలోకి నెట్టబడింది. 2008 ఆర్థిక పతనం వంటి సంక్షోభం కాకపోయినప్పటికీ 2024-25 సెప్టెంబర్ త్రైమాసికంలో కార్పొరేట్ ఆదాయాలు భారీగా తగ్గాయి. గడిచిన రెండు దశాబ్దాల్లో ఇదే ...11లో

నేటి నుంచి రైతుల పండుగ

మూడు రోజులు విజయోత్సవాలు

మహబూబ్‌నగర్‌లో నిర్వహణ

ఏడాదిలో రైతుల సంక్షేమానికి

సర్కారు చేసిన ఖర్చు రూ.55 వేల కోట్లు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంగా ప్రజాప్రభుత్వం గురువారం నుంచి మూడు రోజుల పాటు రైతు పండుగను నిర్వహిస్తున్నది. అన్ని జిల్లాల రైతులు ఈ వేడుకల్లో పాలుపంచుకునేందుకు వ్యవసాయ, దాని అనుబంధశాఖలతో కలిసి భారీ ఏర్పాట్లు చేశారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, లాభసాటి విధానాలు, వివిధ పంట ఉత్పత్తులపై అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో పాటు వివిధ జిల్లాల నుంచి ఆదర్శ రైతులు కూడా ఈ సదస్సులో పాల్గొంటున్నారు. ప్రజా ప్రభుత్వం తొలి ఏడాదిలో రైతు సంక్షేమం కోసం రూ.55,336 కోట్లను ఖర్చు చేసినట్టు ప్రకటించారు. రాష్ట్రంలో 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా, 153 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది. రూ. 2 లక్షల పంట రుణాలు మాఫీ చేశారు. 22.22 లక్షల మంది రైతుల కుటుంబాలకు దాదాపు రూ.17,870 కోట్ల రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఇంకా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని వేములవాడ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ కోసం ఈ ఏడాది రూ.10,444 కోట్లు సబ్సిడీగా చెల్లించిచనట్టు ప్రభుత్వం పేర్కొంది. రైతు భరోసా పథకం ద్వారా ఎకరానికి రూ.5 వేల చొప్పున మొత్తం 1,57,51,000 ఎకరాలకు రూ.7,625 కోట్ల నిధులను 69,86,519 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్టు తెలిపారు. నష్ట పరిహారం అందేలా పంటల బీమా ప్రీమియం రూ. 1,300 కోట్లు చెల్లించారు. ప్రమాదవశాత్తూ రైతు మరణిస్తే రూ.5 లక్షలు బీమా పరిహారం చెల్లించేలా రైతు బీమా పథకం ప్రీమియం రూ. 1,455 కోట్లు చెల్లించారు. ధాన్యం కొనుగోళ్లను కట్టుదిట్టంగా నిర్వహించామని ప్రభుత్వం తెలిపింది. దాదాపు 9 లక్షల మంది రైతుల నుంచి రూ.10,547 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు పేర్కొన్నారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ప్రకటించారు. రైతు నేస్తం పథకం ద్వారా రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించి, సలహాలు సూచనలు అందచేస్తున్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖల్లో క్షేత్రస్థాయి పోస్టుల్ని భర్తీ చేశారు. ఆయిల్ పామ్ రైతులకు టన్నుకు రూ.2 వేలు అదనపు ఆదాయం లభించేలా అశ్వారావుపేట ఆయిల్‌ఫెడ్ ఫ్యాక్టరీలో క్యాప్టివ్ పవర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. వ్యవసాయ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. రైతు రుణమాఫీకి రూ.17,869 కోట్లు, రైతు భరోసాకు ...11లో

ఇథనాల్ పరిశ్రమకు బ్రేక్

పనుల నిలిపివేతకు కలెక్టర్ ఆదేశం



దిలావర్‌పూర్ నుంచి ఫ్యాక్టరీని తరలించాలని ప్రభుత్వానికి నివేదిక

రిలే దీక్షలు విరమించిన రైతులు

గ్రామాల్లో సంబురాలు

పొలాల కోసం ఏడాది పాటు పోరు సల్పిన రైతాంగం

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రైతుల పోరాటం ఫలించింది. పచ్చని పంట పొలాల్లో నుంచి విషాన్ని వెదజల్లే ఇథనాల్ పరిశ్రమను తరిమేసే వరకు విశ్రమించలేదు. పచ్చని పంట పొలాలను కాపాడుకునేందుకు గ్రామాలన్నీ ఐక్యంగా పోరాడాయి. చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ ఉద్యమంలో భాగస్వాములయ్యారు. పెద్దఎత్తున రణం సాగించారు. మంగళవారం ఉదయం నుంచి రోడ్డుపై బైటాయించి ఆందోళన కొనసాగించారు. చివరకు ప్రభుత్వం దిగొచ్చింది. ఇథనాల్ పరిశ్రమను ఇక్కడ్నుంచి తరలించేలా నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం పరిశ్రమ నిర్మాణ పనులను నిలిపివేయించిన జిల్లా కలెక్టర్.. పూర్తిగా రద్దు చేయాలని ప్రభుత్వానికి నివేదిక పంపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం ఇందుకు సానుకూలంగా స్పందించినట్టు ...10లో

3లో.. **శిండే సరెండర్** — 'మహా' సీఎంను తేల్చేది ప్రధానే

నా నిర్ణయాన్ని ఆయనకే వదిలేశా

ఆపద్ధర్మ ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు

అజిత్ పవార్ స్టాండ్‌పైనే ఉత్కంఠ

3లో.. **చిన్నారులకు నో సోషల్ మీడియా** — ఆస్ట్రేలియా దిగువ సభలో బిల్లు ఆమోదం

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూసేకరణ) శాఖ
ఫారం-VI
(ప్రాథమిక నోటిఫికేషన్)

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013, కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రూల్ 19 సబ్ రూల్ (1)ను అనుసరించి.

కలెక్టర్ గారి కార్యాలయం ఫైల్ నెం.ఐ3/2828/2024 తేది: 18.11.2024
రెవెన్యూ డివిజనల్ అధికారి, హుస్నాబాద్ ఫైల్ నం.డి/1412/2024 తేది: 13.11.2024
గెజిట్ నెంబరు 149/2024 తేది: 18.11.2024

తెలంగాణ ప్రభుత్వము/ జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారి ఆదేశానుసారం దిగువ నిర్దిష్ట పరచిన సిద్దిపేట జిల్లా కోహెడ మండలము మరియు నకిరేకొమ్ముల, సముద్రాల మరియు పరివేద గ్రామాలలో ఉన్న భూమి విస్తీర్ణం ఎకరములు 6.33 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా గౌరవెల్లి రిజర్వాయర్ యొక్క గౌరవెల్లి ఎడమ వైపు ప్రధాన కాలువ యొక్క డిస్ట్రిబ్యూటరీలపై మైనర్ & సబ్ మైనర్ కాలువ నిర్మాణ నిమిత్తం ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013 లోని సెక్షన్ 11(1) అనుసరించి ఈ ప్రకటన జారీ చేయనైనది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జి.ఓ.ఎం.ఎస్.నెం.41, (ఎల్ఏ.ఆర్& ఆర్/ఎ2) Dept., తేది: 22-07-2017 ద్వారా నీటి పారుదల మరియు కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ శాఖ వారు 10-ఏ అనుసరించి సోషల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ మరియు ఆహార భద్రతను మినహాయింపు ఇవ్వనైనది.

కావున సిద్దిపేట జిల్లా కోహెడ మండలము మరియు నకిరేకొమ్ముల, సముద్రాల మరియు పరివేద గ్రామాలలో ఉన్న భూమి విస్తీర్ణం ఎకరములు 6.33 గుంటలు గల భూమి యొక్క వివరములు ఈ క్రింది చూపిన వారికి భూసేకరణ పనుల ప్రారంభ నిమిత్తం, ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేయనైనది.

షెడ్యూల్

క్ర.సం.	సర్వే నెంబర్	భూమి స్వభావం	భూసేకరణ చేయు విస్తీర్ణం	పట్టాదారు పేరు & అనుభవదారు పేరు	నిర్మాణాలు/ (బావి, బోరుబావులు, చెట్లు మొదలగునవి ఏమైనా ఉంటే)
1	2	3	4	5	6
గ్రామము: నకిరేకొమ్ముల		మండలము: కోహెడ		జిల్లా: సిద్దిపేట	
కి.మీ. 4.510 నుండి కి.మీ.5.850 వరకు గౌరవెల్లి లెఫ్ట్‌సైడ్ మెయిన్ కెనాల్‌పై డి6					
1	26	మెట్ట/ పట్టా	2.02	హరి వెంకటమల్లయ్య పరకాల శ్రీకాంత్ రెడ్డి తండ్రి యెల్లా రెడ్డి చిన్నబుట్టు చంద్రారెడ్డి తండ్రి రాంరెడ్డి చిన్నబుట్టు రాజేశ్వరి భర్త చంద్రారెడ్డి బొంతం లక్ష్మి భర్త కొమురయ్య	
2	27	మెట్ట/ పట్టా	0.20	కర్నల కిష్టయ్య తండ్రి పెద్ద ఒదయ్య గాజుల రాజమౌళి తండ్రి సర్వయ్య బొల్లి సంపత్ తండ్రి రామయ్య దామరపల్లి రాజు తండ్రి యల్లారెడ్డి బుర్ర మల్లయ్య తండ్రి నారాయణ గాజుల సత్యనారాయణ తండ్రి సర్వయ్య బుర్రా లచ్చవ్వ భర్త మొందయ్య గొరిత్యాల వెంకటగిరి తండ్రి భూమయ్య బుర్రా శ్రీనివాస్ తండ్రి మల్లయ్య కర్నల చరణ్ తండ్రి శంకర్	
3	30	మెట్ట/ పట్టా	0.16	బొల్లి సంపత్ తండ్రి రామయ్య బుర్రా మల్లయ్య తండ్రి నారాయణ బుర్రా లచ్చవ్వ భర్త మొందయ్య బుర్ర శ్రీనివాస్ తండ్రి మల్లయ్య	
4	31	మెట్ట/ పట్టా	0.18	బొల్లి సంపత్ తండ్రి రామయ్య బుర్రా లచ్చవ్వ భర్త మొందయ్య బుర్ర శ్రీనివాస్ తండ్రి మల్లయ్య	
5	32	మెట్ట/ పట్టా	0.07	నరల మల్లేష్ తండ్రి కొమురయ్య	
6	39	మెట్ట/ పట్టా	0.04	వేముల శ్రీనివాస్ తండ్రి చంద్రయ్య వేముల లత భర్త శ్రీనివాస్ కధ భారతమ్మ భర్త రాజయ్య	
7	38	మెట్ట/ పట్టా	0.02	నక్క చిన్నా కొమురయ్య తండ్రి మల్లయ్య నక్కా రాజు తండ్రి పెద్ద కొమురయ్య	
8	36	మెట్ట/ పట్టా	0.10	సిరవేణి కమల భర్త బాల్ రాజ్	
		విస్తీర్ణం	3.39		
గ్రామము: సముద్రాల		మండలము: కోహెడ		జిల్లా: సిద్దిపేట	
కి.మీ. 0.000 నుండి కి.మీ. 0.342 వరకు గౌరవెల్లి లెఫ్ట్‌సైడ్ మెయిన్ కెనాల్‌పై మైనర్ 2ఆర్ యొక్క డి2					
1	566	మెట్ట/ పట్టా	1.26	దాసరి వెంకటలక్ష్మి తండ్రి రాజయ్య దాసరి మురళీధర్ తండ్రి మల్లయ్య దాసరి రాజయ్య తండ్రి మల్లయ్య ఇప్ప శివలింగం తండ్రి వెంకట్ నారాయణ మదుమదకల రాధిక తండ్రి మధుసూధన్‌రెడ్డి మదుమదకల మధుసూధన్‌రెడ్డి తండ్రి దుర్గా రెడ్డి మేకల స్వప్న తండ్రి వంగా నర్సింహా రెడ్డి	
2	554	మెట్ట/ పట్టా	0.07	వెల్లంది సురేష్ తండ్రి వెల్లంది శివరాజం ఉప్పల సర్వయ్య తండ్రి ఉప్పల సోమయ్య	
		విస్తీర్ణం	1.33		
గ్రామము: పరివేద		మండలము: కోహెడ		జిల్లా: సిద్దిపేట	
కి.మీ. 0.686 నుండి కి.మీ. 0.900 వరకు గౌరవెల్లి లెఫ్ట్‌సైడ్ మెయిన్ కెనాల్‌పై సబ్‌మైనర్ 1ఎల్ - మైనర్ 3ఆర్ యొక్క డి2					
1	317	మెట్ట/ పట్టా	0.27	బసాని అభినయ్ ప్రకాష్ రెడ్డి తండ్రి కన్నారెడ్డి గాదె విజోన్ రెడ్డి తండ్రి జన్నా రెడ్డి గాదె బాల భరత్ తండ్రి జయపాల్ రెడ్డి తుమ్మ స్వర్ణమేరి తండ్రి బాల్రెడ్డి ఏరువ సురేష్ రెడ్డి తండ్రి రాజా రెడ్డి	
2	318	మెట్ట/ పట్టా	0.14	గోలమారి సుధీర్ రెడ్డి తండ్రి జయ రెడ్డి తుమ్మ స్వర్ణమేరి తండ్రి బాల్రెడ్డి గోలమారి కవిత మేరి తండ్రి సుధీర్ రెడ్డి గోప్ప స్లీవా రోజ్ రాణి తండ్రి స్లీవా రెడ్డి గాదె రామప్ప రెడ్డి తండ్రి పో రెడ్డి ఏరువ సురేష్ రెడ్డి తండ్రి రాజా రెడ్డి ముత్తిగ ఓజయ్య తండ్రి బక్కయ్య	
	విస్తీర్ణం	1.01			
	మొత్తం విస్తీర్ణం		6.33		

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూయజమానులకు చట్టప్రకారం భూ నష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీచేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, సిద్దిపేట మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, హుస్నాబాద్ వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయాల పని వేళలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్ సిద్దిపేట గారు రెవెన్యూ డివిజనల్ అధికారి, హుస్నాబాద్ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్-12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదేని ప్రదేశములో ప్రవేశించి సర్వే జరిపి భూ కమతాన్ని కొలిచే అధికారం, అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారి అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేసిన తేది నుండి ఆ నోటిఫికేషన్‌లో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి కొనుగోలు / అమ్మకాలు / తాకట్లకు సంబంధించిన చర్యలు చేపట్టరాదు.

ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అనంతరం పైన చూపిన భూములలో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైన భూసేకరణ పై సెక్షన్ 15(1) ప్రకారం అభ్యంతరములు ఉన్నచో, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలో భూసేకరణ అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి, హుస్నాబాద్.
సం/- అదనపు కలెక్టర్, సిద్దిపేట జిల్లా
సం/- జిల్లా కలెక్టర్ సిద్దిపేట జిల్లా

DIPR Ro.No.386/ LA-PP/Advt/Pub/2024-25

మాదాపూర్‌లో హైడ్రా కమిషనర్ పర్యటన



- రెండోసారి ఈదులకుంట పరిశీలన
- రెండు మండలాల రెవెన్యూ రికార్డులను పరిశీలించాలని అధికారులకు సూచన

నవతెలంగాణ-మియాపూర్

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి, మాదాపూర్ ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుధవారం పర్యటించారు. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి మండలాల సరిహద్దుల్లోని ఖానామెట్ విలేజ్ రెవెన్యూ సర్వే నంబర్ 7లోని ఈదులకుంటను రెండోసారి ఆయన పరిశీలించారు. ఆరెకరాల విస్తీర్ణంలో ఈదులకుంట చెరువు ఉండేదని, కాలక్రమేణా చెరువులోకి నీళ్లను వెళ్లకుండా నాలా మార్గం మార్చి ఒక బడా రియల్ ఎస్టేట్ సంస్థ కబ్జాకు ప్రయత్నం చేస్తోందని సీపీఐ(ఎం) నాయకులు హైడ్రా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ చెరువును కాపాడాలని పలుమార్లు వినతిపత్రాలు అందజేశారు. దీనిపై స్పందించిన కమిషనర్ గతంలో ఒకసారి పరిశీలించగా మళ్లీ బుధవారం పరిశీలనకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు మండలాలకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను పరిశీలించాలని అధికారులకు సూచించారు. చెరువును కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

పలుమార్లు వినతులతోనే మరోసారి పర్యటన : సీపీఐ(ఎం) నాయకులు శోభన్

గతంలో హైడ్రా కమిషనర్ పర్యటించిన అనంతరం నిర్మాణ పనులు ఆపేసిన ఆ రియల్ ఎస్టేట్ సంస్థ.. మళ్లీ నిర్మాణ పనులను వేగవంతం చేసిందని సీపీఐ(ఎం) నాయకులు శోభన్ అన్నారు. ఇదే విషయాన్ని తాము కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన రెండోసారి పర్యటించారని తెలిపారు. ఆయన పర్యటన తమ పోరాటానికి బలాన్ని ఇచ్చిందని తెలిపారు. రియల్ ఎస్టేట్ సంస్థ చెరువుకు పక్కన ఉన్న ఒక ప్రయివేట్ సర్వే నెంబర్ ప్రకారం పర్మిషన్ తీసుకుని చెరువులో నిర్మాణం చేపడుతోందని చెప్పారు. గతంలోనే ఈ విషయంపై రెవెన్యూ, ఇరిగేషన్, వివిధ శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పర్మిషన్ ఇచ్చారని తెలిపారు. ఈ పర్మిషన్‌పై సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మాగనూర్ పాఠశాలను సందర్శించిన స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్

విద్యార్థులు, ఉపాధ్యాయులతో విచారణ
వంట గది, సరుకులు, తాగునీరు పరిశీలన

నవతెలంగాణ-మాగనూర్

నారాయణపేట జిల్లా మాగనూరు జెడ్పీ ఉన్నత పాఠశాలను బుధవారం రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి సందర్శించారు. పాఠశాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ జరగడం, మంగళవారం కూడా విద్యార్థులను ఆస్పత్రికి తరలించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణ చేసేందుకు వచ్చిన విద్యాశాఖ డైరెక్టర్ కలెక్టర్‌తో కలిసి పాఠశాలలో నిల్వ ఉన్న బియ్యం, వంట గది, పరిసరాలను, వంటకు ఉపయోగించే సరుకులను పరిశీలించారు. తాగు నీటి నమూనాలను మిషన్ భగీరథ అధికారులు పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని పెడుతున్నారా లేదా అని వంట ఏజెన్సీ నిర్వాహకులను డైరెక్టర్ ప్రశ్నించారు. వంటకు ఉపయోగించే బియ్యాన్ని, పప్పు, ఉప్పు, కారం, పసుపు నూనెను చూశారు. మధ్యాహ్నం భోజనానికి సిద్ధం చేసిన అన్నం, పాలకూరను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య శిబిరానికి వెళ్లిన ఆయన విద్యార్థులకు ఏ ఏ పరీక్షలు చేస్తున్నారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని, డాక్టర్ సౌభాగ్య లక్ష్మిని అడిగి తెలుసుకున్నారు.

మదనాపురం గురుకులంలో విద్యార్థి ఆత్మహత్య

బైక్‌పై ఆస్పత్రికి తరలింపు!
విద్యార్థి సంఘాలు, వివిధ పార్టీల ధర్నా


(ఫైల్)

నవతెలంగాణ-మదనాపురం

వనపర్తి జిల్లా మదనాపురం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏడో తరగతి విద్యార్థి టి.ప్రవీణ్(14) బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే, మృతిపై అనుమానాలున్నాయంటూ కుటుంబీకులు, విద్యార్థి సంఘాలు, వివిధ పార్టీల నాయకులు ధర్నా చేశారు. కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల సిబ్బంది, కుటుంబీకులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి..మదనాపురం మండల పరిధిలోని కొన్నూర్‌కు చెందిన తప్పెడ శ్రీనివాస్, సత్యమ్మ దంపతులు తమ చిన్న కుమారుడు ప్రవీణ్‌ను మదనాపురం గురుకుల పాఠశాలలో చేర్పించారు. మంగళవారం కబడ్డీ ఆడుతుండగా తలకు గాయం కావడంతో పాఠశాల సిబ్బంది చికిత్స చేయించారు. ఆ విషయాన్ని తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పాడు. బుధవారం ఉదయం అల్పాహారం తరువాత అందరూ తరగతి గదుల్లోకి వెళ్లగా.. ప్రవీణ్ తలనొప్పి వస్తుందని ఉపాధ్యాయులకు చెప్పి విశ్రాంతి గదికి వెళ్లాడు. ఆ తరువాత కొద్ది సేపటికే ఫ్యాన్‌కి ఉరేసుకున్నాడు. అది గమనించిన తోటి విద్యార్థులు ఉపాధ్యాయులకు చెప్పగా.. వెంటనే మదనాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే విద్యార్థి మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. జిల్లా ఆస్పత్రి మార్చురీ వద్ద ప్రవీణ్ మృతదేహాన్ని చూసి తల్లి సత్యమ్మ, తండ్రి తప్పెట శ్రీనివాస్, అక్క రూతు బోరున ఏడ్చారు.తన అన్న కుమారుడు ప్రవీణ్‌కు ముందు రోజు తలకు గాయమైందని స్నేహితులు చెప్పినట్టు అతని బాబాయ్ అన్నారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా.
రీజనల్ ఆఫీసు : హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు, టి19 టవర్స్, కర్బాల మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003. www.hindujahousingfinance.com

అనుబంధం-4-ఏ (రూల్ 8(6)కు నియమాలను చూడండి) ఇ-వేలం మరియు అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం-4ఎ) (రూల్ 8(6))

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్) దీని కార్పొరేట్ ఆఫీసు:167-169, 2వ అంతస్తు, లిటిల్‌మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015 మరియు రీజనల్ ఆఫీసు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్: 2వ అంతస్తు, టి-19 టవర్స్, కర్బాల మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003 వద్ద కలిగియుండి ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టంగా" పిలువబడును) క్రింద తాకట్టుపెట్టబడిన స్థిరాస్తి అమ్మకం. ఏదైతే, హెచ్‌హెచ్‌ఎఫ్ యొక్క అధీకృత అధికారిగా బకాయి మొత్తాలను రాబట్టుట కొరకు "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే" ప్రాతిపదికన వాటిని విక్రయించు అధికారాలతో దిగువ రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నెం.లలో చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన నోటీసు అనుసరించి సెక్షన్ 13(4) క్రింద దిగువ ఆస్తిని స్వాధీనంచేసుకున్నారు. అమ్మకం అనునది దిగువ సంతకందారుచే వెబ్‌సైట్: www.bankeauctions.com వద్ద కల్పించిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా చేపట్టబడును.

క్ర.సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు /హామీదారులు/ లాన్ నెం.	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	బాకీపడిన మొత్తం	స్వాధీనతా తేది	రిజర్వు ధర	ఆస్తి తనిఖీచేయు తేది
1.	1) శ్రీ వి శ్రీకాంత్, 2) శ్రీమతి బి రాధిక నివాసం: ఇ.నెం.8-61, రాయగడ్డ వీధి, సవాయిగూడెం, వనపర్తి, తెలంగాణ-509103 LAN: AP/HDB/MBNR/A000000062	30-05-2024 & రూ.21,93,159/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల తొంభై మూడు వేల నూట యాభై తొమ్మిది మాత్రమే)	26/11/2024 తేదీ నాటికి మొత్తం బకాయి రూ. 20,61,126/-	23-09-2024	Rs. 20,61,126 /-	09 డిసెంబర్, 2024 1100గం.ల-1400గం.ల; ధరావత్తుకు చివరి తేది: 27 డిసెంబర్, 2024న మ.03.00గం.ల
				బిడ్ పెంపుదల మొత్తాలు Rs.10000 /-	ధరావత్తు మొత్తం రూ. Rs. 2,06,113 /-	ఇ-వేలం తేది/సమయం: 30 డిసెంబర్, 2024న 1100గంల-1300గం.ల
	స్థిరాస్తి/ సెక్యూర్డు అసెట్ యొక్క వివరణ: రాయగడ్డ వీధి, వనపర్తి టౌన్& జిల్లాలోని 83.33 చ.గ.ల విస్తీర్ణంతో సర్వే నెం.లు1268, 1269& 1270లోని ప్లాట్ నెం.15 పార్ట్‌లోని ఇ.నెం.9-1-4/1 మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.16, దక్షిణం:ప్లాట్ నెం.14, తూర్పు: 20'.0'రోడ్, పడమర: ఎం.నర్సింహా ప్లాట్ రిజిస్ట్రేషన్‌లో ప్లాట్ నెం.15/భాగం.					
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నింటిని హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టు ద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెంబరు: HHFLTDAPHDBMBNRA62, d) IFSCCode: HDFC0004989					
2	1) శ్రీ అంజనేయులు గౌడ్ 2) శ్రీమతి కవిత నివాసం: ఇ.నెం.1-3/46, కంసాన్‌పల్లి గ్రామం, దామరగిద్ద, నారాయణపేట, తెలంగాణ-509407 LAN: AP/HDB/MBNR/A000000864	02-08-2024 & రూ.7,92,470/- (రూపాయలు ఏడు లక్షల తొంభై రెండువేల నాలుగు వందల డెబ్భై మాత్రమే)	26/11/2024 తేదీ నాటికి మొత్తం బకాయి రూ. 8,10,432/-	19-10-2024	Rs. 10,71,360 /-	09 డిసెంబర్, 2024 1100గం.ల-1400గం.ల; ధరావత్తుకు చివరి తేది: 27 డిసెంబర్, 2024న మ.03.00గం.ల
				Rs.10000 /-	Rs. 1,07,136 /-	ఇ-వేలం తేది/సమయం: 30 డిసెంబర్, 2024న 1100గంల-1300గం.ల
	స్థిరాస్తి/ సెక్యూర్డు అసెట్ యొక్క వివరణ: కంసాన్‌పల్లి గ్రామం, దామరగిద్ద మండలం, నారాయణపేట జిల్లాలోని 486 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 78 చ.గ.ల విస్తీర్ణపు అసెస్‌మెంట్ నెం.320501500238, ఇంటి నెం.1-3/46 మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: జి.పి.సి.సి.రోడ్, దక్షిణం: ఎం సత్యనారాయణ ఇల్లు, తూర్పు: జె.శరణప్ప గౌడ్ ఇల్లు, పడమర: జె. శివయ్య గౌడ్ ఇల్లు.					
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నింటిని హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టు ద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెంబరు: HHFLTDAPHDBMBNRA864, d) IFSC Code: HDFC0004989					
3	1) శ్రీ అంజప్ప ఎర్రా, 2) శ్రీమతి నర్సమ్మ కొత్తపెల్ల నివాసం: ఇ.నెం.1-84/1, భీంపూర్ గ్రామం, మద్దూరు మండలం, నారాయణపేట జిల్లా, నారాయణపేట, తెలంగాణ, ఇండియా-509411 LAN: AP/HDB/MBNR/A000000821	02/08/2024 & రూ.10,49,047/- (రూపాయలు పది లక్షల నలభై తొమ్మిది వేల నలభై ఏడు మాత్రమే)	26/11/2024 నాటికి మొత్తం బకాయిలు రూ. 11,13,899 /-	19-10-2024	Rs. 18,68,160 /-	09 డిసెంబర్, 2024 1100గం.ల-1400గం.ల; ధరావత్తుకు చివరి తేది: 27 డిసెంబర్, 2024న మ.03.00గం.ల
				Amount Rs.10000 /-	Rs. 1,86,816 /-	ఇ-వేలం తేది/సమయం: 30 డిసెంబర్, 2024న 1100గంల-1300గం.ల
	స్థిరాస్తి/ సెక్యూర్డు అసెట్ యొక్క వివరణ: బీంపూర్ గ్రామం మరియు గ్రామపంచాయతీ, మద్దూరు మండలం, నారాయణపేట జిల్లాలోని ఆర్‌సిసి రూఫ్ యొక్క 1188చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియాతో 132.00చ.గ.ల విస్తీర్ణపు ఇంటి నెం.1-84/1 మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఎల్.హన్మప్ప బహిరంగ ప్రదేశం, తూర్పు: ఎర్ర కిష్టప్ప ఇల్లు, పడమర: మేకల పెంటన్న ఇల్లు.					
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నింటిని హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టు ద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెంబరు: HHFLTDAPHDBMBNRA821, d) IFSC Code: HDFC0004989					
4	1) శ్రీ చందర్ నాయక్ విస్లావత్, 2) శ్రీమతి బుజ్జి బాయి విస్లావత్ నివాసం: ఇంటి నెం.1-25, హన్మయనాయక్ తండా, మద్దూర్ మండలం, నారాయణపేట, తెలంగాణ, ఇండియా- 509339. LAN: AP/HDB/KOSG/A000000042	02-08-2024 & రూ.10,19,047 /- (రూపాయలు పది లక్షల పంతొమ్మిది వెయ్యి నలభై ఏడు మాత్రమే)	26/11/2024 నాటికి మొత్తం బకాయిలు రూ. 9,98,757/-	19-10-2024	Rs. 14,37,732 /-	09 డిసెంబర్, 2024 1100గం.ల-1400గం.ల; ధరావత్తుకు చివరి తేది: 27 డిసెంబర్, 2024న మ.03.00గం.ల
				Rs.10000 /-	Rs. 1,43,774 /-	ఇ-వేలం తేది/సమయం: 30 డిసెంబర్, 2024న 1100గంల-1300గం.ల
	స్థిరాస్తి/ సెక్యూర్డు అసెట్ యొక్క వివరణ: గ్రామకంఠం, హన్మ నాయక్ తండా గ్రామం, మద్దూర్ మండలం, నారాయణపేట జిల్లాలోని 782.9 చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ నిర్మితమైన ఏరియాతో 151.37 చ.గ.ల విస్తీర్ణపు ఇంటి నెం.1-25 (అసెస్‌మెంట్ నెం.30) మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓనర్స్ ఓపెన్ ప్లేస్ & దేవి బాయి ప్లేస్, దక్షిణం: ఓనర్స్ ఓపెన్ ప్లేస్ &చిన్ని బాయి భర్త రాజు నాయక్ ఇల్లు, తూర్పు: ఓనర్స్ ఓపెన్ ప్లేస్ & సిసి రోడ్, పడమర: ఓనర్స్ ఓపెన్ ప్లేస్ & పాండ్యా నాయక్ ప్లేస్.					
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నింటిని హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టు ద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెంబరు: HHFLTDAPHDBKOSGA42, d) IFSC Code: - HDFC0004989					
5	1) శ్రీ అంజనేయులు దాసరి, 2) శ్రీమతి లలిత దాసరి నివాసం: ఇ.నెం.4-213, బసవేశ్వర కాలనీ, మక్తల్ టౌన్, నారాయణపేట, తెలంగాణ-509208 LAN: AP/HDB/MBNR/A000000519 & CO/CPC/CPOF/A000000904	30-05-2024 & రూ.11,80,095 /- (రూపాయలు పదకొండు లక్షల ఎనభై వెయ్యి తొంభై ఐదు మాత్రమే)	26/11/2024 నాటికి మొత్తం బకాయిలు రూ. 10,60,806 /-	20-09-2024	Rs. 14,44,800 /-	09 డిసెంబర్, 2024 1100గం.ల-1400గం.ల; ధరావత్తుకు చివరి తేది: 27 డిసెంబర్, 2024న మ.03.00గం.ల
				Rs.10000 /-	Rs. 1,44,480 /-	ఇ-వేలం తేది/సమయం: 30 డిసెంబర్, 2024న 1100గంల-1300గం.ల
	స్థిరాస్తి/ సెక్యూర్డు అసెట్ యొక్క వివరణ: మక్తల్ గ్రామం, నారాయణపేట, తెలంగాణలోని 100.00చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.209/బి/1, సర్వేనెం.40, ఇ.నెం.4-213 మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.209/బి/2, దక్షిణం : నరసింహారెడ్డి ప్లాట్ నెం.209/ఏ, తూర్పు: 15 అ.ల రోడ్డు, పడమర: అనంతమ్మ ప్లాట్ నెం.210/బి.					
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నింటిని హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టు ద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెంబరు: HHFLTDAPHDBMBNRA519, d) IFSC Code: HDFC0004989					
6	1) శ్రీ. ఖలీల్ అహ్మద్ మహమ్మద్ 2) శ్రీమతి ఫిర్దోస్ బేగం 3) శ్రీమతి బషీరా బేగం నివాసం: ఇంటి నెం.1-6/6, వెంకటేశ్వర కాలనీ, మక్తల్ పట్టణం, నారాయణ పేట్ జిల్లా, నారాయణపేట, తెలంగాణ-509206 LAN: AP/HDB/MBNR/A000000391	15/07/2024 & రూ.18,42,145 /- (రూపాయలు పద్దెనిమిది లక్షల నలభై రెండు వేల ఒక వంద నలభై ఐదు మాత్రమే)	26/11/2024 నాటికి మొత్తం బకాయిలు రూ. 19,59,972 /-	13-11-2024	Rs. 34,26,400/-	09 డిసెంబర్, 2024 1100గం.ల-1400గం.ల; ధరావత్తుకు చివరి తేది: 27 డిసెంబర్, 2024న మ.03.00గం.ల
				Rs.10000 /-	Rs. 3,42,640/-	ఇ-వేలం తేది/సమయం: 30 డిసెంబర్, 2024న 1100గంల-1300గం.ల
	స్థిరాస్తి/ సెక్యూర్డు అసెట్ యొక్క వివరణ: "మక్తల్" గ్రామపంచాయతీ & మున్సిపాలిటీ, నారాయణపేట జిల్లాలోని సర్వే నెం.లు 28బి, 30, & 31/2లోని (డాక్యుమెంట్స్ నెం.లు 1118/2020 & 1117/2020 ప్రకారం 401చ.గ.లు + 400 చ.గ.లు కలిగియున్న) 801 చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.కేటాయించని మొత్తం భాగం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులుగా: ఉత్తరం : ఓపెన్ ప్లాట్, దక్షిణం: 33 అ.ల రోడ్డు, తూర్పు : 33 అ.ల రోడ్డు, పడమర: 33 అ.ల రోడ్డు.					
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నింటిని హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టు ద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెంబరు: HHFLTDAPHDBMBNRA391, d) IFSC Code: HDFC0004989					
7	1) శ్రీ మర్పల్లి కనకయ్య 2) శ్రీమతి మర్పల్లి వినోద నివాసం: ఇ.నెం.1-60-44, అంజయ్య నగర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, హైదరాబాద్, తెలంగాణ-500032 LAN: AP/HDB/MBNR/A000000074 & AP/HDB/LBNG/A000000269	30-05-2024 & రూ.16,69,427 /- (రూపాయలు పదహారు లక్షల అరవై తొమ్మిది వేల నాలుగు వందల ఇరవై ఏడు మాత్రమే)	26/11/2024 నాటికి మొత్తం బకాయిలు రూ. 17,05,042/-	23-09-2024	Rs. 30,84,496/-	09 డిసెంబర్, 2024 1100గం.ల-1400గం.ల; ధరావత్తుకు చివరి తేది: 27 డిసెంబర్, 2024న మ.03.00గం.ల
				Rs.10000 /-	Rs. 3,08,450 /-	ఇ-వేలం తేది/సమయం: 30 డిసెంబర్, 2024న 1100గంల-1300గం.ల
	స్థిరాస్తి/ సెక్యూర్డు అసెట్ యొక్క వివరణ: నాగవరం గ్రామం, వనపర్తి టౌన్ & జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని 543.3 చ.గ.ల విస్తీర్ణంతో సర్వేనెం.142/ఏ లోని ఓపెన్ ప్లాట్‌లోని (రెండు ఆర్‌సిసి రూమ్స్ &రెండు రూమ్స్ టిన్‌షెడ్) ఇ.నెం.2-65పై నివాసిత ఇంటి నిర్మాణం మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: టీచర్ బుచ్చన్న ఇల్లు, దక్షిణం : దామోదర్ రెడ్డి ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు.					
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నింటిని హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టు ద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెంబరు: HHFLTDAPHDBMBNRA74, d) IFSC Code: - HDFC0004989					
8	1) శ్రీముకుంద్ జక్కంగారి 2) శ్రీమతి లాలమ్మ పల్లె నివాసం: ఇ.నెం.1-67 భీంపూర్ గ్రామం, మద్దూర్ మండలం, నారాయణపేట, తెలంగాణ-509411 LAN: AP/HDB/MBNR/A000000863	02-08-2024 & రూ.8,16,069/- (రూపాయలు ఎనిమిది లక్షల పదహారు వేల అరవై తొమ్మిది మాత్రమే)	26/11/2024 నాటికి మొత్తం బకాయిలు రూ. 8,62,377 /-	19-10-2024	Rs. 11,32,796/-	09 డిసెంబర్, 2024 1100గం.ల-1400గం.ల; ధరావత్తుకు చివరి తేది: 27 డిసెంబర్, 2024న మ.03.00గం.ల
				Rs.10000 /-	Rs. 1,13,280 /-	ఇ-వేలం తేది/సమయం: 30 డిసెంబర్, 2024న 1100గంల-1300గం.ల
	స్థిరాస్తి/ సెక్యూర్డు అసెట్ యొక్క వివరణ: భీంపూర్ గ్రామ పంచాయితీ మరియు గ్రామం మద్దూర్ మండలం, నారాయణ్ పేట జిల్లాలోని 215.11 చ.గ.ల విస్తీర్ణపు ఇంటి నెం. 1-67 మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: కె.హన్మంతు తండ్రి సాయప్ప ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: మేకల పెంటప్ప ఇల్లు.					
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నింటిని హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టు ద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెంబరు: HHFLTDAPHDBMBNRA863, d) IFSC Code: HDFC0004989					
9	1) శ్రీ నరసింహ.ఇ, 2) శ్రీమతి ఈశ్వరమ్మ. ఇ, 3) శ్రీమతి లావణ్య. ఇ నివాసం: ఇంటి నెం.10-122, రాంనగర్ కాలనీ, నాగర్‌కర్నూల్ టౌన్ మరియు జిల్లా, నాగర్‌కర్నూల్, తెలంగాణ, ఇండియా-509209 LAN: AP/HDB/KWKT/A000000003	15-07-2024 & రూ.15,21,650 /- (రూపాయలు పదిహేను లక్షల ఇరవై ఒకటి వెయ్యి ఆరు వందల యాభై మాత్రమే)	26/11/2024 నాటికి మొత్తం బకాయిలు రూ. 16,45,200 /-	12-11-2024	Rs. 27,68,000/-	09 డిసెంబర్, 2024 1100గం.ల-1400గం.ల; ధరావత్తుకు చివరి తేది: 27 డిసెంబర్, 2024న మ.03.00గం.ల
				Amount Rs.10000 /-	Rs. 2,76,800 /-	ఇ-వేలం తేది/సమయం: 30 డిసెంబర్, 2024న 1100గంల-1300గం.ల
	స్థిరాస్తి/ సెక్యూర్డు అసెట్ యొక్క వివరణ: నాగర్‌కర్నూల్ పట్టణం మరియు మునిసిపాలిటీ మరియు జిల్లా పరిధిలోని సర్వే నెం.3/ఏలోని 353.5చ.గ.ల విస్తీర్ణపు నిర్మించిన ఇంటి నెం.10-198పి మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: బుచ్చమ్మ ఇల్లు, దక్షిణం: వెంకటమ్మ ఇల్లు, తూర్పు: రాములు గౌడ్ ఇల్లు మరియు రోడ్, పడమర: ఎం. లక్ష్మయ్య ఇల్లు.					
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నింటిని హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టు ద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెంబరు: HHFLTDAPHDBKWKTA3, d) IFSC Code: - HDFC0004989					
10	1) శ్రీ రాజ్ కుమార్ కావలి 2) శ్రీమతి సరస్వతి కోట నివాసం: ఇ.నెం.1-48/ఏ, జిన్నారం గ్రామం, గండీడ్ మండలం, మహబూబ్ నగర్, తెలంగాణ-509339 LAN: AP/HDB/KOSG/A000000063	20/11/2023 & రూ.31,74,883/- (రూపాయలు ముప్పై ఒక్క లక్షల డెబ్బై నాలుగు వేల ఎనిమిది వందల ఎనభై మూడు మాత్రమే)	01/11/2024 నాటికి మొత్తం బకాయిలు రూ. 28,11,736 /-	12/06/2024	Rs. 41,97,120 /-	09 డిసెంబర్, 2024 1100గం.ల-1400గం.ల; ధరావత్తుకు చివరి తేది: 27 డిసెంబర్, 2024న మ.03.00గం.ల
				Rs.10000 /-	Rs. 4,19,712 /-	ఇ-వేలం తేది/సమయం: 30 డిసెంబర్, 2024న 1100గంల-1300గం.ల
	స్థిరాస్తి/ సెక్యూర్డు అసెట్ యొక్క వివరణ: కుల్కచెర్ల గ్రామం మరియు మండలం, వికారాబాద్ జిల్లాలోని సర్వే నెం.697లోని 200 చ.గ.ల విస్తీర్ణపు ఓపెన్ ప్లాట్‌పై నిర్మించిన ఆర్‌సిసి ఫ్లోర్ ఇంటి నెం.12-65 మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: సర్వే నెం.697, దక్షిణం: శ్రీప్రకాష్ రెడ్డి మరియు బోలుసాని శ్రీధర్ రెడ్డి మిగిలిన భాగం, తూర్పు: సర్వే నెం.697, పడమర: పరిగి నుండి నాచర్ల రోడ్డు.					
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నింటిని హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టు ద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెంబరు: HHFLTDAPHDBKOSGA63, d) IFSC Code: HDFC0004989					
11	1) శ్రీ శ్రీహరి అలివేలి, 2) శ్రీమతి అనురాధ ఎ నివాసం: ఇ.నెం.3-272, మొహమ్మదాబాద్, గండీడ్, రంగారెడ్డి, తెలంగాణ, మొహమ్మదాబాద్, గండీడ్ హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-509337 LAN: AP/HDB/MBNR/A000000447	15-07-2024 & రూ.13,13,560 /- (రూపాయలు పదమూడు లక్షల పదమూడు వేల ఐదు వందల అరవై మాత్రమే)	26/11/2024 నాటికి మొత్తం బకాయిలు రూ. 13,21,390 /-	14-11-2024	Rs. 27,40,816	09 డిసెంబర్, 2024 1100గం.ల-1400గం.ల; ధరావత్తుకు చివరి తేది: 27 డిసెంబర్, 2024న మ.03.00గం.ల
				Rs.10000 /-	Rs. 2,74,082 /-	ఇ-వేలం తేది/సమయం: 30 డిసెంబర్, 2024న 1100గంల-1300గం.ల
	స్థిరాస్తి/ సెక్యూర్డు అసెట్ యొక్క వివరణ: మహ్మదాబాద్ గ్రామం మరియు గ్రామపంచాయత్, గండీడ్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా మహబూబ్‌నగర్ పరిధిలోని 283.33 చ.మీ.లకు సమానమైన 338.88 చ.గ.ల విస్తీర్ణంతో సర్వే నెం.636లోని ఓపెన్ ప్లాట్ నెం.లు 11/ఏ మరియు 11/బి మొత్తం భాగం మరియు కింది విధంగా సరిహద్దులుగా: ఉత్తరం: 6.0' రోడ్, దక్షిణం: 15.0' అ.ల రోడ్డు, తూర్పు: ఇంటి నెం.3-17 గురుజాచారి, పడమర: జెమ్లా నాయక్ ఇల్లు మరియు ఎ. కిష్టప్ప ఓపెన్ ప్లేస్.					
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నింటిని హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టు ద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెంబరు: HHFLTDAPHDBMBNRA447, d) IFSC Code: HDFC0004989					
12	1) శ్రీమతి శ్రీలక్ష్మి కొండేటి 2) శ్రీ శశాంక్ గౌడ్ కొండేటి నివాసం: ఇ.నెం.7-2-ఐఎన్0001, ఇందిరానగర్, కల్వకుర్తి టౌన్, నాగర్‌కర్నూల్, తెలంగాణ, ఇండియా-509324 LAN: AP/HDB/MBNR/A000000640 & CO/CPC/CPOF/A000001041	02/08/2024 & రూ.15,73,689 /- (రూపాయలు పదిహేను లక్షల డెబ్బై మూడు వేల ఆరు వందల ఎనభై తొమ్మిది మాత్రమే)	26/11/2024 నాటికి మొత్తం బకాయిలు రూ. 16,36,388 /-	23-10-2024	Rs. 17,85,920/-	09 డిసెంబర్, 2024 1100గం.ల-1400గం.ల; ధరావత్తుకు చివరి తేది: 27 డిసెంబర్, 2024న మ.03.00గం.ల
				Rs.10000 /-	Rs. 1,78,592 /-	ఇ-వేలం తేది/సమయం: 30 డిసెంబర్, 2024న 1100గంల-1300గం.ల
	స్థిరాస్తి/ సెక్యూర్డు అసెట్ యొక్క వివరణ: కల్వకుర్తి గ్రామం & మండలం, నాగర్ కర్నూల్ జిల్లా రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కల్వకుర్తి పరిధిలోని 100.00 చ.గ.ల విస్తీర్ణపు ఇంటి నెం.7-2-ఐఎన్00001 మొత్తం మరియు క్రింది సరిహద్దులుగా: ఉత్తరం:25.00 అ.ల రోడ్డు, దక్షిణం:ముత్యాలమ్మ ప్లాట్, తూర్పు:లలితమ్మ ఇల్లు, పడమర: బాలస్వామి ఇల్లు.					
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నింటిని హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టు ద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెంబరు: HHFLTDAPHDBMBNRA640, d) IFSC Code: - HDFC0004989					

ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకపు నియమ & నిబంధనలు: 1) ఆస్తి అనునది "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలాగే మరియు రికోర్స్ ప్రాతిపదికన" విక్రయించబడుతుంది. ఇట్టి అమ్మకం ఏలాంటి వ్యారంటీలు& నష్టపరిహారాలు లేకుండా నిర్వహించబడుతుంది. 2) ఆస్తి/ అసెట్స్ వివరాలు (అనగా, విస్తీర్ణం& కొలతలు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసినంత వరకు ఇ-వేలం అమ్మకం ప్రకటనలో సూచించబడినవి మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ ఏవేనిలోపాలు, తప్పులకు జవాబుదారు కారు. వాస్తవ విస్తీర్ణం& కొలతలలో మార్పులుండవచ్చు. 3) ఇ-వేలం అమ్మకం ప్రకటన అనునది సర్వజనులు వారి బిడ్స్‌ను దాఖలుచేయుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్‌చే జారీచేయబడినది మరియు అందుకు సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదేని కమిట్‌మెంట్ లేదా ఏదేని బాధ్యత తీసుకోరు. ఆసక్తిగల బిడ్డరుదారులకు సలహా ఇవ్వడమేమనగా, బిడ్స్ దాఖలుచేయుటకు ముందుగానే ఆస్తికి సంబంధించిన టైటిల్ డీడ్స్/ఆస్తి/ఆస్తుల ప్రస్తుత షరతులు/ ఆస్తిని ప్రభావితంచేయు క్లెయిం/బకాయిల కాపీలు మరియు ఆస్తిత తగిన విచారణలు/ ఏవేని వాస్తవ స్వతంత్రంగా విచారణ జరుపుకొని సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బిడ్స్ దాఖలుచేయవలెను. 4) వేలం/బిడ్డింగ్ కేవలం "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ విధానం"ద్వారా వెబ్‌సైట్: https://www.bankeauctions.com ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా లిమిటెడ్, ఎవరైతే ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా వేలం అన్ని ఏర్పాట్లును నిర్వహిస్తున్నారో వారు వేలం నిర్వహించబడుతుంది. 5) బిడ్డరుదారులు వారు ఉన్నచోటు నుండే బిడ్డింగ్ కొరకు ఇ-వేలంలో పాల్గొనవచ్చును. ఇంటర్నెట్ సదుపాయంను బిడ్డరుదారులు తమకుతాముగా సమకూర్చుకోవలెను. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, స్వంత సిస్టమ్ క్రాష్, పవర్ ఫెయిల్యూర్ మొ॥వాటిపట్ల సెక్యూర్డ్ క్రెడిటర్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యులు కారు. 6) వివరాలు, సహకారం, విధానం మరియు ఇ-వేలం పై ఆన్‌లైన్ బిడ్డింగ్ కొరకు, నిర్దిష్ట బిడ్డరుదారులు సంప్రదించండి: మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.68, 3వ అంతస్తు, సెక్టార్ 44, గుర్గామ్, హర్యానా-122003 (సంప్రదించు నెం: 7291981124, 25, 26), సపోర్టు ఇమెయిల్: Support@bankeauctions.com, శ్రీమతి ధరణి, మొబైల్ నెం.9948 182222, ఇమెయిల్ ఐడి: andhra@c1india.com వారిని సంప్రదించవచ్చును. 7) ఇ-వేలం అమ్మకంలో పాల్గొనుట కొరకు ఆసక్తిగల బిడ్డరుదారులు వారి పేర్లను తప్పనిసరిగా https://www.bankeauctions.com వద్ద నమోదుచేసుకోవలసిందిగా కోరబడుచున్నది అదే విధంగా ముందుగానే వారి యూజర్ ఐడి& పాస్‌వర్డ్‌ను పొందవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది. 8) ఇ-వేలంలో పాల్గొనుట కొరకు, ఆసక్తిగల బిడ్డరుదారులు తిరిగి ఇవ్వబడు ధరావత్తు (ఇఎండి) రిజర్వు ధరలో 10%ను (పై పేర్కొన్నట్లుగా)ను ఆసక్తిగల బిడ్డరుదారులు **27 డిసెంబర్, 2024**న లేదా ముందుగా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్టు/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా చెల్లించవలెను. 9) ఆసక్తిగల బిడ్డరుదారులు బిడ్డు ఫారం (https://www.bankeauctions.comలో ఫార్మాట్ లభించును) డిమాండు డ్రాఫ్టుతోపాటు సీల్డు కవరులో అధీకృత అధికారి, హెచ్‌హెచ్‌ఎఫ్ బ్రాంచ్ ఆఫీసు: 2వ అంతస్తు, టి-19 టవర్స్, కర్బాల మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003 వద్ద **27 డిసెంబర్, 2024 మ.3:00గం.ల**లోగా దాఖలుచేయవలెను. పై పేర్కొన్నట్లుగా రుణ ఖాతానెం.లో ఇ-వేలం అమ్మకం లో పాల్గొనుట కొరకు బిడ్స్"గా వ్రాసిన వారి బిడ్స్‌ను సీల్డు కవరులో పెద్ద అక్షరాలలో వ్రాసి దాఖలుచేయవలెను. 10) ధరావత్తుతో బిడ్డు దాఖలుచేయుటకు చివరి తేది ముగిసిన తరువాత, అధీకృత అధికారి అతనిచే స్వీకరించబడిన బిడ్డును పరిశీలించి మరియు అర్హతగల బిడ్డ వివరాలను ఆమోదిస్తారు (ఎవరైతే వారి బిడ్స్ పైన రిజర్వు ధరకు మించిన& సూచించిన ధరావత్తుతో సెక్యూర్డ్ క్రెడిటర్‌కు) సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ 4 క్లోజర్ అనుమతిస్తారు వారు మాత్రమే ఇ-వేలం అమ్మకపు ప్రకటనలో ఇవ్వబడిన తేది మరియు సమయమున ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్/వేలం ప్రక్రియల్లో పాల్గొనవలసి ఉంటుంది. 11) అర్హతగల బిడ్డరుదారులచే ఇంటర్‌సే బిడ్డింగ్ ద్వారా గరిష్ట ధర కోట్‌చేసిన అర్హత గల బిడ్డర్లు నుండి ఇంటర్ సె బిడ్డింగ్ ప్రక్రియ కొనసాగునప్పుడు ప్రతి 10 నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది. అనగా., ఇ-వేలం సమయం ముగింపు చివరి క్షణాల్లో బిడ్‌వేయబడినచో ప్రతిసారి 10 నిమిషాలు పొడిగింపు ఉంటుంది. 12) ఒకసారి వేసిన తరువాత బిడ్‌ను మార్చుకోలేరు లేదా ఉపసంహరించుకోలేరు. అన్ని బిడ్స్ బిడ్డరుకు ఇవ్వబడిన యూజర్ ఐడి నుండి చేసినవిగా భావించబడును. 13) ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, గరిష్ట బిడ్డరుదారుగా వారిచే కోట్‌చేయబడిన బిడ్ తుది మొత్తాలను ఇ-మెయిల్ ద్వారా బిడ్డరుదారుకు మరియు అధీకృత అధికారి, శ్రీ.శీగా సరేష్ (సిఎల్ఎం), బ్రాంచ్ ఆఫీసు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్: 2వ అంతస్తు, టి-19 టవర్స్, కర్బాల మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ- 500003 వారికి కూడా తెలియజేయబడుతుంది మరియు గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటన పొందుట కొరకు సర్వీస్ ప్రొవైడర్‌తో ఇ-వేలం అమ్మకం ప్రక్రియల్లో పాల్గొనవలెను. 14) గెలుపొందిన బిడ్డరు వెంటనే అదే రోజున బిడ్ మొత్తాలు (ధరావత్తుతో కలిపి) 25%ను డిపాజిట్ చేయవలెను, మిగతా మొత్తాలను హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున డిడి/పే ఆర్డర్/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్/చెక్కు ద్వారా అమ్మకం తేదీ నుండి 15 రోజుల్లోగా మిగతా 75% ను డిపాజిట్ చేయవలెను. 15) గెలుపొందిన బిడ్డరుదారు/ వేలం కొనుగోలుదారుచే నిర్ణయించిన 15 రోజుల్లోగా చెల్లింపులుచేయుటలో విఫలం చెందినచో, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటి వరకు చెల్లించిన మొత్తాలు (ధరావత్తుతో కలిపి) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి తిరిగి విక్రయించబడుతుంది. 16) గెలుపొందిన బిడ్డరుదారు అభ్యర్థన మేరకు, అధీకృత అధికారికి బిడ్ మొత్తాలలో మిగతా మొత్తాన్ని ఎప్పటి వరకు చెల్లిస్తారో వ్రాతపూర్వకంగా వ్రాసి ఇవ్వవలసి ఉంటుంది. 17) గెలుపొందిన బిడ్డరుదారు టిడిఎస్ (అమ్మకపు ప్రక్రియలకుగాను) అమ్మకం ధరలో 1% చెల్లించవలెను, ఆఫర్ ఆమోదించబడిన 15 పని దినముల్లోగా లేదా ఇట్టి పొడిగింపు రోజుల్లోగా ధరావత్తు అధీకృత అధికారిచే సర్దుబాటు చేయబడుతుంది. విఫలం చెందినచో, ధరావత్తు జప్తు చేయబడుతుంది. 18) మున్సిపల్/పంచాయత్ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏవేని ఉన్న) మరియు ఏవేని ఇతర బకాయిలను అమ్మకం సర్టిఫికేట్ జారీచేయుటకు ముందే గెలుపొందిన బిడ్డరుదారుచే చెల్లించవలసి ఉంటుంది. ఆస్తికి సంబంధించి అన్ని చట్టబద్ధమైన బకాయిలను బిడ్డను తీసుకునే సమయంలో పరిగణలోకి తీసుకోబడును. 19) గెలుపొందిన బిడ్డరుదారు పేరున మాత్రమే అమ్మకం సర్టిఫికేట్ జారీ చేయబడుతుంది వారి పూర్తి కొన్న ధర/బిడ్ మొత్తం డిపాజిట్‌చేసిన వారుగా ఉంటారు మరియు వారు అవసరమైన రుజువులు అన్ని పన్నులు/ఛార్జీలుకు సంబంధించి రుజువులు దాఖలుచేయాల్సి ఉంటుంది. 20) వేలం కొనుగోలు ద్వారా కన్వేయన్స్, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు ఇతర ఇన్సిడెంటల్ ఛార్జీలను భరించవలసి ఉంటుంది. 21) అధీకృత అధికారి ఏవేని కారణాలు చూపకుండానే ఇ-వేలం అమ్మకం ప్రక్రియలను వాయిదావేయుట/ రద్దుచేయవచ్చును. ఇ-వేలం అమ్మకం షెడ్యూలు వాయిదా పడిన విషయంలో తరువాతి రోజున అమ్మకం షెడ్యూలు తేది నుండి 30 రోజుల ముందుగా, దీనిని సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ పై ఉంచబడుతుంది. 22) అధీకృత అధికారి నిర్ణయమే తుది నిర్ణయం, దానికి అందరు కట్టుబడియుండవలెను మరియు ప్రశ్నించటానికి వీలు ఉండదు. 23) బిడ్డరుదారులందరు వారిచే ఇ-వేలం అమ్మకం యొక్క నియమ& నిబంధనలను క్షుణ్ణంగా చదివి మరియు అర్థంచేసుకొని బిడ్స్ దాఖలుచేయవలెను. 24) తదుపరి వివరాలు మరియు సందేహాల కొరకు, సంప్రదించండి: అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, శీగా సరేష్ (సిఎల్ఎం), సెల్ నెం.9494540552. ఈ ప్రచురణ కూడా పైన పేర్కొన్న తేదీ/స్థలంలో వేలం విక్రయాన్ని నిర్వహించడం గురించి సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) ప్రకారం, పైన పేర్కొన్న లోన్ ఖాతా యొక్క రుణగ్రహీత / తాకట్టుదారు/ హామీదారులకు 30 (ముప్పై) రోజుల నోటీసుగా ఉంటుంది.

తేది: 28-11-2024, ప్రదేశం: రంగారెడ్డి — సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక సూచనలు/హెచ్చరికలు: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ యొక్క ఏదైనాలోపానికి (ఇంటర్నెట్ ఫెయిల్యూర్, విద్యుత్ ఫెయిల్యూర్ మొదలైనవి) బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితులను నివారించడానికి, బిడ్డర్లు అవసరమైన అన్ని ఏర్పాట్లు /బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు& అవసరమైన ఏవైనా వాటిని చేయాలని అభ్యర్థించారు, తద్వారా వారు అటువంటి పరిస్థితిని అధిగమించి మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

తెలంగాణ ప్రభుత్వం
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం
ఫోన్ నెం : 0878-2243438, ఫ్యాక్స్ నెం. 0878-2240624, ఇమెయిల్ : knrcmnr@rediffmail.com
సీల్డ్ కొటేషన్ ప్రకటన
నెం. E1/Quotations/Non-SoR/Vanamhostavam/2024, తేది : 26-11-2024
నాన్ ఎస్ఓఆర్ ధరల ఐటెంల కొరకు సీల్డ్ కొటేషన్ నోటీసు, పనుల కొరకు., నాన్ ఎస్ఓఆర్ ఐటెంల కొరకు కొటేషన్, వనమహోత్సవం పని కొరకు వస్తువులు., నర్సరీ, పార్కులు, ఎంసికె యొక్క సెంట్రల్ మీడియన్ మెయింటెనెన్స్ కొరకు. కొటేషన్ స్వీకరణకు చివరి తేది : 29-11-2024, సా. 04.00 గం. మరిన్ని వివరాల కొరకు తయచేసి సంప్రదించండి : 7093972078
సం./- కమిషనర్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్.
DIPR R.O.No.7118-PP/CL/ADVT/1/2024-25, Dt:27.11.2024

తెలంగాణ ప్రభుత్వం
GHMC
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ఇ.ఇ.,సర్కిల్-30, బేగంపేట, సికింద్రాబాద్ జోన్
ఇ-వేలం టెండర్ ప్రకటన
నిట్ నెం. 22/EE-30/SDZ/GHMC/2024-25, తేది : 27-11-2024 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌పై ప్రచురించబడును. వివరాలను @ https:// tender.eprocurement.gov.in లాగిన్ చేయుట ద్వారా చూడవచ్చును. పనుల శీర్షిక వివరాలు క్రింద ఇవ్వబడినాయి నిట్ నెం. 22/EE-30/SDZ/GHMC/2024-25, తేది : 27-11-2024 పని యొక్క పేరు 1. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు మరియు దివ్యాంగుల అంతర్జాతీయ దినోత్సవం కొరకు స్టేజ్, కుర్చీలు, షెడ్లు మరియు ఇతర ఏర్పాట్లు సమకూర్చడం, బేగంపేట సర్కిల్-30, జిహెచ్ఎంసి-1 పని క్రింద. అంచనా మొత్తం లక్షలలో, 4.80 బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది & సమయం/ బిడ్ సమర్పణకు ముగింపు తేది & సమయం, 28-11-2024 ఉ.10.30 గం. 02-12-2024 ఉ.10.30 గం. ఆఫీసర్ పేరు & చిరునామా, సెల్ నెం. ఇ.ఇ., సర్కిల్-30, జిహెచ్ఎంసి., సికింద్రాబాద్, సెల్ నెం.7331181426 / 9849906750 సంబంధిత అధికారి చిరునామా: శ్రీ.సుదర్శన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-30,బేగంపేట,సికింద్రాబాద్ జోన్, జిహెచ్ఎంసి తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ https:// tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-30, బేగంపేట.
DIPR R.O.No.7157-PP/CL/ADVT/1/2024-25, Dt: 27.11.2024

తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, పబ్లిక్ హెల్త్ డివిజన్, కరీంనగర్,
ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన-1వ పిలుపు
1) నిట్ నెం : 2007/T4/NIT/EEPHKNR/Dharmapuri/TUFIDC/1st call/2024-25, తేది : 27-11-2024. 2) పనుల యొక్క పేరు : **టియుఎఫ్ఐడిసి క్రింద ధర్మపురి మున్సిపాలిటీలో చిల్డ్రన్ పార్క్ అభివృద్ధి మరియు ద్వారం ఆర్చీల ఏర్పాటు** 3) పనుల సంఖ్య : (2) పనులు 4) మొత్తం అంచనా వ్యయం : రూ.37,16,777-00. 5) బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది.29-11-2024 ఉ.10:30 గం. వరకు. 6) బిడ్ల స్వీకరణకు చివరి తేది.17-12-2024 సా. 4:00 గం. వరకు. 7) ప్రైస్ బిడ్ తెరిచే తేది :17-12-2024, సా.4:01 గం. నుంచి 8) టెండర్ ఆహ్వానిస్తున్న అధికారి పేరు & చిరునామా : ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పిహెచ్ డివిజన్, కరీంనగర్., తదుపరి వివరాలను www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును
సం./- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎఫ్ఏసి), పబ్లిక్ హెల్త్ డివిజన్, కరీంనగర్.
DIPR R.O.No.7155-PP/CL/ADVT/1/2024-25, Dt: 27.11.2024

విద్వేషం... విభజన రాజకీయం

మైనారిటీలపై
విషం చిమ్ముతున్న బీజేపీ నేతలు
ఎన్నికల ప్రసంగాల్లో
అసత్యాలు, ఆరోపణలు
సమాజంలో దెబ్బతింటున్న సోదరభావం

దేశమంతా రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని రాష్ట్రపతి, ప్రధాని మొదలు భారతావని యావత్తూ గుర్తు చేసుకొని గర్వంతో పులకించిపోయింది. రాజ్యాంగం దృష్టిలో ప్రజలంతా సమానులే. కానీ నేడు దేశంలో జరుగుతున్నదేమిటి? మతోన్మాదం జడలు విప్పి మైనారిటీలను అభద్రతాభావంలోకి నెట్టేస్తోంది. సాక్షాత్తూ దేశ ప్రధానమంత్రే ఎన్నికల ప్రచారాలలో విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తూ విభజన రాజకీయాలకు తెర తీస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశాన్ని మత ప్రాతిపదికన విభజించేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై మానవ హక్కుల కార్యకర్త రామ్ పునియని 'న్యూస్‌క్లిక్' పోర్టల్‌కు అందించిన విశ్లేషణాత్మక కథనం...

న్యూఢిల్లీ : మైనారిటీలను కించపరచడానికి, వారిని ద్రోహులుగా చిత్రీకరించడానికి ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ, వాటి అనుబంధ సంస్థలు అందివచ్చిన ప్రతి అవకాశాన్నీ వినియోగించుకుంటున్నాయి. ఈ సంస్థల నేతలు తమ ప్రసంగాలలో మైనారిటీలపై విషం చిమ్ముతుంటారు. విద్వేష ప్రసంగాలు చేసే వారిని చట్ట ప్రకారం శిక్షించవచ్చు. అయితే వారిలో చాలా మంది ఆ శిక్షల నుండి తప్పించుకుంటూనే ఉన్నారు. గత దశాబ్ద కాలంగా దేశంలో మతతత్వ పార్టీ అధికారంలో ఉండడంతో మైనారిటీలను ద్వేషించే సంస్కృతి ప్రబలిపోయింది. ముఖ్యంగా వాట్సప్ గ్రూపులలో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారింది. వీటి కారణంగా సమాజంలో సోదరభావం దెబ్బతింటోంది. చివరికి శరణార్థి శిబిరాలలో తలదాచుకుంటున్న ముస్లింలను కించపరుస్తూ 'అవి పిల్లలను కనే ఫ్యాక్టరీలు' అని తూలనాడే వరకూ వెళ్లారు.

'ధరించే దుస్తులను బట్టి వారిని గుర్తించవచ్చు. వాళ్లు మన పవిత్ర గోమాతను వధించే హంతకులు. మన బాలికలు, మహిళలను లవ్ జిహాద్ పేరుతో ఆకర్షిస్తున్నారు'....ఇవన్నీ ముస్లింలను లక్ష్యంగా చేసుకొని చేస్తున్న వ్యాఖ్యలే. ఈ జిహాద్ సిరీస్‌లో తాజాగా ల్యాండ్ జిహాద్, ఓట్ జిహాద్ అనే పదాలు కూడా కలిశాయి.



ఆ మాటే ఎత్తరట

బీజేపీ, మోడీ మాత్రం తాము ముస్లింలకు వ్యతిరేకం కాదని నమ్మించేందుకు నానా తంటాలు పడుతున్నారు. ఎన్నికల్లో మీరు ముస్లిం వ్యతిరేక ప్రచారం చేశారు కదా అని పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు మోడీ బదులిస్తూ 'రాజకీయాల్లో హిందూ-ముస్లిం గురించి మాట్లాడే మొదటి రోజు నుండే నేను ప్రజా జీవితానికి అనర్హుడిని అవుతాను. హిందూ-ముస్లిం అనే మాటే ఎత్తను. అది నా సంకల్పం' అని చెప్పారు. మాటలకు, చేతలకు మధ్య ఎంత వ్యత్యాసం ఉంటుందో ఇక్కడ కన్పిస్తోంది. ఏదేమైనా విద్వేషం ఒకవైపు వెలివేతకు దారితీస్తుంటే మరోవైపు ముస్లిం సమాజాన్ని రెండో తరగతి పౌరసత్వం వైపు నెడుతోంది.

ఎన్నికల ప్రచారంలో...

ఇటీవలి సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నరేంద్ర మోడీ డజన్ల కొద్దీ విద్వేష ప్రసంగాలు చేశారు. ఆ ఎన్నికల్లో మోడీ 110 ద్వేషపూరిత ప్రసంగాలు చేశారని హ్యూమన్ రైట్స్ వాచ్ అనే సంస్థ తెలిపింది. రాజకీయ ప్రత్యర్థులను అణచివేయడానికి మోడీ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం ద్వారా మెజారిటీ హిందూ సమాజంలో భయాందోళనలు రేకెత్తించారని ఆ సంస్థ తన నివేదికలో చెప్పింది. ఇక్కడ మరో ఉదాహరణను చూద్దాం. ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని మోడీ ప్రస్తావిస్తూ అవి కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు హామీలు అని ఎద్దేవా చేశారు. 'భారత్‌ను ఇస్లామీకరణ చేసేందుకు, దేశాన్ని విభజన దిశగా నడిపేందుకు జరుగుతున్న నీచ ప్రయత్నాలలో ఇది ఓ భాగం. యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ఆ సమయంలో కూడా కొన్ని ప్రయత్నాలు చేసింది. దీనిపై బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించింది. అది జస్టిస్ వర్మ కమిటీ నివేదిక కానీండి...లేదా సచార్ కమిటీ నివేదిక కానీండి. అవన్నీ ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీల రిజర్వేషన్లను లూటీ చేసేందుకు కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలే' అని మోడీ చెప్పుకొచ్చారు.

విడిపోతే వధిస్తారు

ఈసారి బీజేపీకి చెందిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నుండి ఓ నినాదం వెలువడింది. అదేమిటంటే 'మనం విడిపోతే మనల్ని వధిస్తారు'. హిందువుల ఐక్యతను దృష్టిలో పెట్టుకొని ఆయన ఈ వ్యాఖ్య చేశారు. యోగి వ్యాఖ్యను బీజేపీ మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్ సమర్థించింది. ఆ సంస్థకు చెందిన దత్తాత్రేయ హొసాబలే మాట్లాడుతూ 'ముఖ్యమైన విషయమేమిటంటే హిందువులు సంఘటితంగా ఉంటే అది అందరికీ ప్రయోజనకరం. హిందువుల ఐక్యత అనేది సంఘ్ జీవితకాల ప్రతిజ్ఞ' అని స్పష్టం చేశారు. ఆదిత్యనాథ్ ప్రకటనను ప్రధాని మోడీ కొంచెం సవరిస్తూ 'హిందువులు ఐక్యంగా ఉంటే సురక్షితంగా ఉంటారు' అని అన్నారు. మైనారిటీల కారణంగా హిందువులు ప్రమాదంలో ఉన్నందున వారిని సురక్షితంగా ఉంచాలంటే హిందూ ఐక్యతే పునాది అని చాటిచెప్పడమే బీజేపీ నేతల ఉద్దేశమని అర్థమవుతోంది.

ముస్లింలపై వ్యతిరేకత నూరిపోస్తూ...

బీజేపీకే చెందిన మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ల్యాండ్ జిహాద్, ఓట్ జిహాద్ పైన దృష్టి సారించడంతో సరిపెట్టుకోకుండా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో అర్బన్ నక్సల్స్, అల్ట్రా లెఫ్ట్ భాగస్వాములయ్యాయని నిందించారు. ఈ దుష్ప్రచార ప్రభావం హిందూ సమీకరణ విషయంలో కాకుండా దాని ద్వారా ఓటింగ్ సరళిలో కూడా కన్పిస్తోంది. ఇప్పుడు హిందూ కుటుంబాలలో వేలాది వాట్సప్ గ్రూపులు విషాన్ని తలకెక్కిస్తున్నాయి. సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ (సీఎస్‌డీఎస్) అనే సంస్థ ఈ ఏడాది మార్చి 28 నుండి ఏప్రిల్ వరకూ ఓ అధ్యయనాన్ని నిర్వహించింది. హిందువులు ముస్లింలను ఎలా చూస్తున్నారో తెలుసుకునేందుకు అందులో ప్రయత్నించింది. ముస్లింల విష యంలో హిందువుల్లో నెలకొన్న దురభిప్రాయం ఆ అధ్య యనంలో తేట తెల్లమైంది. మన సమాజంలో కూడా ఇదే అభిప్రాయం నెలకొన్నదనడంలో ఎలాంటి సందేహం లేదు.

జార్ఖండ్‌లోనూ...

ఇటీవల జరిగిన జార్ఖండ్, మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఈ మతోన్మాద ధోరణి మరోసారి బయటపడింది. జార్ఖండ్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీజేపీ నేత, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ రాష్ట్రంలోని ముస్లింలను చొరబాటుదారులుగా చిత్రీకరించారు. ఎన్నికల సమయంలో ముస్లింలను కించపరిచేలా బీజేపీ ఓ అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చింది.

ఓ పెద్ద ముస్లిం కుటుంబం హిందువుల ఇంటిపై దాడి చేసి, దానిని ఆక్రమించినట్లు అందులో చూపారు. వాస్తవానికి జార్ఖండ్‌కు అంతర్జాతీయ సరిహద్దు ఏదీ లేదు. అలాంటప్పుడు హిందువుల ఇంటిని ఆక్రమించుకున్న ఆ ముస్లింలు ఎవరు? ఈ ఎన్నికల ప్రకటనపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో ఎలక్షన్ కమిషన్ దానిపై ఆంక్షలు విధించింది. కానీ దాని లక్ష్యం అప్పటికే నెరవేరింది. ఆ ప్రకటనకు సంబంధించిన వీడియో అనేక ప్రాంతాలలో అందుబాటులోకి వచ్చింది.

జార్ఖండ్‌లో మరో విద్వేష ప్రచారానికి కూడా తెర లేపారు. ముస్లింలు ఆదివాసీలను వివాహం చేసుకుంటారని, వారి భూములు స్వాధీనం చేసుకుంటారని తప్పుడు ప్రచారం చేశారు. అయితే ఈ వాదనకు మద్దతుగా ఎలాంటి ఆధారాలు, గణాంకాలు చూపలేకపోయారు. అది కేవలం విభజన రాజకీయాలకు మాత్రమే ఉద్దేశించిన ప్రచారం. 'మీ రోటీని, బేటీని, మట్టిని ముస్లిం చొరబాటుదారులు లాగేసుకుంటారు' అనే నినాదాన్ని ప్రచారంలో పెట్టారు. ఈ ప్రకటన వచ్చింది వేరెవరి నుండో కాదు. సాక్షాత్తూ ఈ దేశ ప్రధాని మోడీ నుండే.

అదానీ ప్రాజెక్టుకు రుణ సాయంపై పునఃపరిశీలన : అమెరికా సంస్థ

వాషింగ్టన్ : అదానీ గ్రూప్ సహకారంతో చేపట్టిన శ్రీలంక ఓడరేవు ప్రాజెక్టుకు 553 మిలియన్ డాలర్ల రుణాన్ని అందించే విషయంలో గతంలో తీసుకున్న నిర్ణయాన్ని ఓ అమెరికా సంస్థ పునసమీక్షిస్తోంది. అవినీతి, మోసం ఆరోపణలపై అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు గౌతమ్ అదానీ, మరో ఏడుగురిపై అమెరికా న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలైన నేపథ్యంలో అమెరికా ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ అనే సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది. శ్రీలంక రాజధాని కొలంబోలో పోర్ట్



టెర్మినల్ ప్రాజెక్టుకు 553 మిలియన్ డాలర్ల రుణాన్ని అందజేసేందుకు గత నవంబరులో ఈ సంస్థ అంగీకరించింది. ఈ ప్రాజెక్టులో అదానీ గ్రూప్ సహ భాగస్వామిగా ఉంటోంది. అదానీ గ్రూపుపై వచ్చిన ఆరోపణల ప్రభావాన్ని అంచనా వేస్తున్నామని ఆ సంస్థ అధికారి ఒకరు తెలిపారు. తమ ప్రాజెక్టులు, భాగస్వాములు ఉన్నత ప్రమాణాలు పాటించేలా చూస్తామని ఆయన చెప్పారు. కాగా రుణ ఒప్పందం ప్రకారం ఈ ప్రాజెక్టుకు అమెరికా సంస్థ ఇప్పటి వరకూ ఒక్క డాలరు కూడా అందజేయలేదు.

ప్రతీకార చర్యలు తప్పవు

ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో మెక్సికో అధ్యక్షురాలి లేఖ

మెక్సికో సిటీ : మాదకద్రవ్యాల రవాణాను, శరణార్థులను కట్టడి చేయకపోతే అమెరికా నుండి వచ్చే ఉత్పత్తులపై 25శాతం టారిఫ్‌లు విధిస్తామంటూ అధ్యక్షుడుగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో తాము కూడా ప్రతీకార చర్యలు తీసుకుంటామని మెక్సికో ప్రకటించింది. ఈ మేరకు మెక్సికో అధ్యక్షుడు క్లాడియా షబ్నమ్ ఒక ప్రకటన జారీ చేశారు. ఇలాంటి పెనాల్టీలు విధించడం వల్ల అమెరికాకు వెళ్ళే శరణార్థులు లేదా మాదకద్రవ్యాల రవాణా ఆగదని అన్నారు. పైగా ఇరు దేశాల్లో ద్రవ్యోల్బణం, నిరుద్యోగానికి కారణమవుతాయని తెలిపారు. దానికి బదులుగా ఈ సవాళ్లను ఎదుర్కొనడంలో పరస్పరం సహకరించుకోవాలని ఆమె పిలుపిచ్చారు. విధించిన ప్రతి పన్నుకు ప్రతిగా తాము కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఇరు దేశాల మధ్య ఉమ్మడి వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు స్తంభించేవరకు ఇది కొనసాగుతుందన్నారు. ఈ మేరకు ఆమె ట్రంప్‌నకు మంగళవారం ఒక లేఖ రాశారు. చట్టవిరుద్ధమైన ఇమ్మిగ్రేషన్, ఫెంటానిల్ మాదకద్రవ్యాల సంక్షోభం నేపథ్యంలో ట్రంప్ సోమవారం మాట్లాడుతూ కెనడా, మెక్సికో, చైనా ఉత్పత్తులపై భారీగా సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. అమెరికా నుండి భారీగా ఆయుధాలు అక్రమ రవాణా అవుతున్నాయని వాటివల్ల మెక్సికో తీవ్రంగా ఇబ్బందులు పడుతోందని షబ్నమ్ చెప్పారు. అయినా ఇలా టారిఫ్‌లు విధించడం వల్ల కలిగే ప్రయోజనాలేంటని ఆమె ప్రశ్నించారు.

శిండే సరెండర్

'మహా' సీఎంను తేల్చేది ప్రధానే
నా నిర్ణయాన్ని ఆయనకే వదిలేశా

- ఆపద్ధర్మ ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు
- అజిత్ పవార్ స్టాండ్‌పైనే ఉత్కంఠ



ముంబయి : మహారాష్ట్ర తదుపరి సీఎం ఎవరనేదానికి ఇంకా స్పష్టత రాలేదు. ముఖ్యమంత్రి కుర్చీ కోసం బీజేపీ, శివసేన, ఎన్సీపీల మధ్య ముక్కోణపు పోటీ నెలకొన్నది. ఈ నేపథ్యంలో సీఎం ఎంపిక విషయంలో శివసేన(చీలికవర్గం) అధినేత, ఆ రాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే బీజేపీ హైకమాండ్‌కు సరెండర్ అయ్యారు. "మహారాష్ట్ర తదుపరి సీఎంను తేల్చే విషయంలో నా నిర్ణయాన్ని ప్రధాని మోడీ, బీజేపీ అధినాయకత్వానికి వదిలేశాను. నేను అడ్డంకి కాబోనని ప్రధానికి చెప్పాను. ఆయనేది నిర్ణయిస్తే దాని ప్రకారమే వెళ్తాం" అని థానేలో నిర్వహించిన ఒక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో శిండే ఈ వ్యాఖ్యలు చేశారు. "నేను ప్రధానితో మాట్లాడాను. మహారాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు విషయంలో పూర్తి మద్దతిస్తానని ఆయనకు నేను హామీనిచ్చాను. ప్రభుత్వ ఏర్పాటు విషయంలో బీజేపీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా.. శివసేన మద్దతిస్తుంది. మీరు (ప్రధాని) మా కుటుంబ పెద్ద. బీజేపీ వారు మీ నిర్ణయాన్ని ఆమోదించినట్టే మేము కూడా కట్టుబడి ఉంటాం. నా వల్ల ప్రభుత్వ ఏర్పాటులో ఎలాంటి సమస్యా ఉండదని నిన్న(మంగళవారం) మోడీ, కేంద్ర హౌం మంత్రి అమిత్ షాకు ఫోన్ చేసి చెప్పాను" అని ఏక్‌నాథ్ శిండే తెలిపారు. అయితే, మహారాష్ట్ర ప్రభుత్వ విషయంలో బీజేపీ హైకమాండ్ నిర్ణయాన్ని ఒప్పుకుంటానంటూ శిండే సంకేతాలివ్వటాన్ని బట్టి చూస్తే తదుపరి సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్‌కు మార్గం దాదాపు సుగమమైనట్టేనని విశ్వసనీయ వర్గాలు చెప్తున్నాయి.

మహారాష్ట్ర తదుపరి సీఎం ఎవరనేదానిపై ప్రతిష్టంభనను తొలగించటానికి బీజేపీ అధినాయకత్వం సిద్ధమైంది. మహాయుతి నాయకులు ఢిల్లీకి రావాలని పిలుపు వచ్చింది. వారితో అధినాయకత్వం సమావేశమై ప్రస్తుత అనిశ్చితిపై చర్చించనున్నది. దీంతో ఏక్‌నాథ్ శిండే, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్‌లు ఢిల్లీకి వెళ్లనున్నట్టు సమాచారం. అమిత్ షాతో సమావేశం అనంతరం సీఎం పదవి, ప్రభుత్వ ఏర్పాటుపై ఒక స్పష్టత వచ్చే అవకాశమున్నదని తెలుస్తున్నది. కాగా, బీజేపీ హైకమాండ్‌ను కలవటానికి దేవేంద్ర ఫడ్నవీస్ ఇప్పటికే ఢిల్లీ వెళ్లారు. 288 స్థానాలున్న మహారాష్ట్ర అసెంబ్లీలో 230 సీట్లతో భారీ విజయాన్ని నమోదు చేసిన మహాయుతి కూటమి.. కొత్త సీఎం ఎంపిక విషయంలో తర్జనభర్జనలు పడుతుండటం గమనార్హం. కొత్త సీఎంను నిర్ణయించే విషయంలో కూటమిలోని మూడు పార్టీలు కూర్చోని, నిర్ణయం తీసుకుంటాయనీ, కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయని దేవేంద్ర ఫడ్నవీస్ ఇప్పటికే చెప్పారు. ఇక శివసేనలోని సంజయ్ షిర్సాత్ వంటి నాయకులు మాత్రం ముఖ్యమంత్రి పదవి శిండేకే ఇవ్వాలని తెలపటం గమనార్హం. "ఏక్‌నాథ్ షిండే ఉప ముఖ్యమంత్రి పదవిని ఎప్పటికీ ఒప్పుకోరు. ఏక్‌నాథ్ శిండే పేరు మీదే ఎన్నికల్లో పోటీ చేశాం. సీఎం పదవిని మళ్లీ చేపట్టటానికి ఆయన అర్హుడు" అని సంజయ్ షిర్సాత్ ఇప్పటికే వ్యాఖ్యానించారు. తదుపరి సీఎంగా ఫడ్నవీస్‌కు ఇటు ఆరెస్సెస్, అటు కూటమిలో భాగస్వామి అయిన ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ల మద్దతు ఉన్నదని ప్రచారం జరుగుతోంది. అయితే అజిత్ పవార్ బాబాయ్ శరద్‌పవార్‌పైనే తిరుగుబావుటా ఎగురవేశారు. మరీ సీఎం ఛైర్ గేమ్‌లో ఆయన ఏవిధంగా రెస్పాండ్ అవుతారో వెయిట్ అండ్ సీ..



గుండెపోటుతో సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి మృతి

పొంగులేటి, తమ్మినేని, కూనంనేనితోపాటు పలువురు నివాళి
డిప్యూటీ సీఎం, మంత్రులు పొంగులేటి, తుమ్మల సంతాపం

నవతెలంగాణ-ఖమ్మం

సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్(64) బుధవారం గుండెపోటుతో మృతిచెందారు. ఖమ్మంలో బుధవారం ఉదయం వాకింగ్ చేస్తున్న క్రమంలో గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. స్థానికంగా ఉన్న అతని స్నేహితులు ప్రాథమిక చికిత్స అందిద్దామనుకునే లోపే ఆయన మరణించారు. ప్రసాద్‌కు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన మరణవార్తతో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు సీపీఐ కార్యాలయానికి చేరుకున్నారు. కాగా, ప్రజల సందర్శనార్థం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన భౌతికకాయాన్ని ఉంచారు.

ప్రసాద్ మృతదేహంపై సీపీఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పార్టీ పతాకాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమం ప్రసాద్ మరణంతో నిజమైన కమ్యూనిస్టును కోల్పోయిందన్నారు. పోటు ప్రసాద్ మృతిపట్ల సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అమెరికాలో ఉన్న నారాయణ పోటు ప్రసాద్ కుమారుడు స్వాతిక్‌తో మాట్లాడి మనోధైర్యం కల్పించారు.

పలువురు నివాళి

రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, పి. సుదర్శన్ రావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు, సీపీఐ(ఎంఎల్) నాయకులు ఆవులూరి మధు, గుర్రం అచ్చయ్య, ఆవుల అశోక్, రామయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, బానోత్ చంద్రావతి, మాజీ ఎంఎస్సీ బాలసాని లక్ష్మినారాయణ, సీపీఐ సీనియర్ నాయకులు పాకాలపాటి వెంకటేశ్వరరావు, మహ్మద్ మౌలాన, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఎస్.కె. సాబీర్ పాషా, గన్నా చంద్రశేఖర్, దండి సురేష్, విద్యాసంస్థల యాజమాన్యాలు, గ్రానైట్ అసోసియేషన్స్ ప్రముఖ వైద్యులు డాక్టర్ పి.గోర్కీ, డాక్టర్ వై.ప్రసాద్, డాక్టర్ భారవి, డాక్టర్ యలమంచలి రవీంద్రనాథ్, న్యాయవాదులు, ప్రజా సంఘాల బాధ్యులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

పలువురి సంతాపం

పోట ప్రసాద్ మృతిపట్ల ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తమ సంతాపాన్ని ప్రకటించారు. ఎంపీలు రేణుకా చౌదరి, వద్దిరాజు రవిచంద్ర, రామసహాయం రఘురామరెడ్డి, ప్రముఖ సంగీత దర్శకులు వందేమాతరం శ్రీనివాస్, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లా కొండలరావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నవతెలంగాణ రీజియల్ మేనేజర్ ఎస్డీ జావిద్, సిబ్బంది సిహెచ్. నారాయణ, ఇ.వెంకటేశ్వర్లు, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర నాయకులు, వీ6 బ్యూరో ఇన్‌చార్జి సయ్యద్ ఖదీర్ తదితరులు సంతాపం తెలిపారు.

చిన్నారులకు నో సోషల్ మీడియా

ఆస్ట్రేలియా దిగువ సభలో బిల్లు ఆమోదం

సిడ్నీ : 16 ఏండ్ల కంటే తక్కువ వయసున్న చిన్నారులకు సోషల్ మీడియా వినియోగాన్ని నిషేధించిన విషయంలో ఆస్ట్రేలియా ఒక అడుగు ముందుకేసింది. పార్లమెంటు దిగువ సభలో ఈ బిల్లు ఆమోదం పొందింది. బిల్లు ఆలస్యం విషయంలో గూగుల్, ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాలు ప్రయత్నాలు చేసినా.. దిగువ సభ మాత్రం ఆమోదించటం గమనార్హం. ఈ బిల్లుకు ఆస్ట్రేలియా పార్లమెంటులోని ప్రతినిధుల సభలో 102 మంది సభ్యులు మద్దతివ్వగా, 13 మంది వ్యతిరేకించారు. ఈ బిల్లుకు మేజర్ పార్టీలు మద్దతు పలికాయి. ఈ బిల్లు ప్రకారం.. 16 ఏండ్ల లోపు వయసున్న చిన్నారులు సోషల్ మీడియా ఖాతాలు కలిగి ఉండటాన్ని నిరోధించే విషయంలో విఫలమైతే.. ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్, ఫేస్‌బుక్, స్నాప్‌చాట్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాలు 50 మిలియన్ ఆస్ట్రేలియా డాలర్ల వరకు జరినామా చెల్లించాల్సి ఉంటుంది. బిల్లు అమలు



తర్వాత పెనాల్టీలను ఎదుర్కొనే ముందు.. వయో పరిమితులను అమలు చేయటానికి సోషల్ మీడియా కంపెనీలకు ఒక సంవత్సరం సమయం ఉంటుంది. పిల్లలకు సోషల్ మీడియా నిషేధంపై ఆస్ట్రేలియాలో మిశ్రమ స్పందన లభిస్తున్నది. బ్యాన్ మంచిదేననీ కొందరు అంటుండగా.. నిషేధం చిన్నారులను ఒంటరి చేస్తుందనీ, డార్క్ వెబ్‌కు వారు ఆకర్షితులవుతారని కొందరు విమర్శకులు అంటున్నారు.

రోహింగ్యాలపై నేరాలకు పాల్పడిన మయన్మార్ సైనిక నేతపై చర్యలు ?

అరెస్టు వారంట్ల జారీ యోచనలో ఐసీసీ

నెపిడా : ముస్లిం మైనారిటీలైన రోహింగ్యాలను హింస, వేధింపులకు గురి చేయడం ద్వారా మయన్మార్ మిలటరీ నేత మిన్ ఆంగ్ హ్లేయింగ్ మానవాళికి వ్యతిరేకంగా పాల్పడిన నేరాలకు అరెస్టు వారంట్లు జారీ చేయాలని భావిస్తున్నట్లు అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం (ఐసీసీ) ప్రాసిక్యూటర్ బుధవారం తెలిపారు. మయన్మార్, బంగ్లాదేశ్‌ల్లో రోహింగ్యాలను వేధిస్తూ, వారిని దేశం నుంచి తరిమివేసినందుకు నేరపూరితమైన బాధ్యత వహించడానికి తగిన కారణాలు వున్నాయా లేదా అన్న అంశంపై ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన కమిటీ నిర్ణయించనుంది. అయితే వారు నిర్ణయం తీసుకోవడానికి కాలపరిమితి అంటూ లేదు. కానీ అరెస్టు వారంటు జారీ చేయాలంటే కనీసం మూడు నెలలు పడుతుందని అంచనా. కాగా దీనిపై మయన్మార్ పాలక జుంటా ప్రతినిధి వ్యాఖ్యానించడానికి తిరస్కరించారు. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు, మాజీ రక్షణ చీఫ్ యోవ్ గాలంట్‌లకు అరెస్టు వారంట్లు జారీ అయిన నేపథ్యంలో మయన్మార్ నేతపై కూడా ఈ తరహా చర్యలు చేపట్టాలని అమెరికా సహా పలు దేశాలు ఐసీసీపై ఒత్తిడి తెస్తున్నాయి. దాంతో ఈ విషయంపై ఆలోచన చేస్తున్నట్లు ఐసీసీ ప్రాసిక్యూటర్ కార్యాలయం తెలిపింది. 7,30,000వేల మందికి పైగా రోహింగ్యా ముస్లింలు బంగ్లాదేశ్‌కు పారిపోయారని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. కాగా ఊచకోత ఆరోపణలను మయన్మార్ తిరస్కరిస్తోంది. పౌరులను లక్ష్యంగా చేసుకోలేదని, తీవ్రవాదులపైనే తమ చర్యలని చెబుతోంది.

వాట్సాప్, జీమెయిల్ వద్దు

- అధికారిక డాక్యుమెంట్లను వాటి ద్వారా పంపొద్దు
- థర్డ్-పార్టీ ప్లాట్‌ఫామ్‌లకు జమ్మూకాశ్మీర్ నో
- సమగ్రత, భద్రత కారణాలుగా చూపుతూ నిషేధం
- ప్రభుత్వాధికారులకు ఆదేశాలు

మార్గదర్శకాలను విడుదల చేసిన ప్రభుత్వం



జమ్మూకాశ్మీర్ : అధికారిక డాక్యుమెంట్లను పంపించే విషయంలో థర్డ్-పార్టీ ప్లాట్‌ఫామ్‌లైన వాట్సాప్, జీమెయిల్‌లను ఉపయోగించటాన్ని జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం నిషేధం విధించింది. సమగ్రత, భద్రతను కారణాలుగా పేర్కొన్నది. థర్డ్-పార్టీ ప్లాట్‌ఫామ్‌ల ఉపయోగం ద్వారా ఉండే ముప్పును ఎత్తి చూపింది. ఈ మేరకు సున్నితమైన, అధికారిక సమాచార మార్పిడి విషయంలో ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను విడుదల చేసింది. దీని ప్రకారం.. గోప్యత, పరిమిత సమాచార మార్పిడి, ప్రసారం కోసం ప్రభుత్వాధి.కారులు ఇక ప్రభుత్వ ఈమెయిల్ సర్వీసులను, దాని తక్షణ సురక్షిత సందేశ ప్లాట్‌ఫామ్‌లను కచ్చితంగా ఉపయోగించాలే ఆదేశాలు జారీ అయ్యాయి. సున్నిత, రహస్య, గోప్యమైన సమాచార ప్రసార విషయంలో థర్డ్-పార్టీ టూల్స్ అయిన వాట్సాప్, జీమెయిల్, ఇలాంటి ఇతర ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగిస్తున్న ట్రెండ్ అధికారుల్లో పెరిగిపోతున్నదన్న విషయం యంత్రాంగం దృష్టికి వచ్చిందని జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ కమిషనర్ సెక్రెటరీ సంజీవ్ వర్మ అన్నారు. థర్డ్-పార్టీ టూల్స్‌ను ఉపయోగించటం ద్వారా అది అనధికారిక యాక్సెస్, సమాచార ఉల్లంఘున, రహస్యమైన సమాచార లీక్‌కు దారి తీయగలదని తెలిపారు. వాట్సప్, జీమెయిల్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో కఠినమైన భద్రతా ప్రోటోకాల్‌లు లేవని ఆయన నొక్కి చెప్పారు. అలాంటి టూల్స్‌ను ఉపయోగించటం ద్వారా ప్రభుత్వ కార్యకలాపాల సమగ్రత దెబ్బతింటుందనీ, తీవ్రమైన భద్రతా ఉల్లంఘనలకు దారి తీస్తుందని తెలిపారు. వీటికి బదులుగా ప్రభుత్వ మెసెజింగ్ ప్లాట్‌ఫామ్‌లైన ఎన్ఐసీ ఈమెయిల్, సంవాద్, సందేశ్‌లను ఉపయోగించాలని ప్రభుత్వాధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.

సంపాదకీయం

మూలాల్లోకి వెళ్లాలి...



పుండెక్కడుందో.. మందక్కడే వేయాలంటారు పెద్దలు. అప్పుడే అది తగ్గుతుంది. ఈపని చేయకపోవటం వల్లే రాష్ట్రంలో ఇప్పుడు ఫుడ్ పాయిజన్ ఘటనలు పునరావృతమవుతున్నాయి. ఫలి తంగా విద్యార్థులు బలైపోతున్నారు. నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వారం రోజుల వ్యవధిలో మూడుసార్లు మధ్యాహ్న భోజనం వికటించింది. మొత్తం ఎనభై మంది పిల్లలు ఆస్పత్రి పాలయ్యారు. ఇలాంటి ఘటనలే రాష్ట్రంలోని పలు గురుకులాల్లో ఇటీవల చోటు చేసుకోవటం ఆందోళనాకరం.

మాగనూరు పాఠశాలకు సంబంధించి మొదటి ఘటన అశ్రద్ధ, నిర్లక్ష్యం వల్లే సంభవించిందని చెప్పక తప్పదు. పౌర సరఫరాలశాఖ సరఫరా చేసిన బియ్యాన్ని బాగు చేయకుండా (గ్రేడింగ్) నేరుగా వండితే పురుగులు రాకుండా ఇంకేం వస్తాయంటూ ప్రశ్నిస్తున్నారు ఆహార నిపుణులు. అందువల్ల ఆ ఒక్క పాఠశాలే కాదు...తెలంగాణలోని మిగతా బడుల్లోని ఉపాధ్యాయులు, సిబ్బంది సైతం పిల్లలకు పెట్టే భోజనం విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరముంది. ఇదే సమయంలో అదే పాఠశాలలో సోమవారం నాటి ఘటనపై విచారణకు వెళ్లిన స్థానిక తహశీల్దార్, అక్కడి ఉపాధ్యాయులు కూడా వాస్తవాలను తెలుసుకునేందుకు వీలుగా విద్యార్థులకు వడ్డించిన భోజనాన్నే తినటాన్ని మనం అభినందించాల్సిందే. ఇదే శ్రద్ధ, చొరవతో అప్రమత్తంగా ఉండటం ద్వారా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అటు ప్రభుత్వానిది, ఇటు ఉపాధ్యాయులది కూడా.

> రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోవటం పలు విమర్శలకు తావిస్తోంది. ఆ శాఖను స్వయంగా ముఖ్యమంత్రి రేవంతే పర్యవేక్షిస్తోన్న నేపథ్యంలో ఆయన భుజాలపై ఇప్పుడు బృహత్తర బాధ్యత ఉంది. ఫుడ్ పాయిజన్ ఘటనలపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కూడా ఆగ్రహం వ్యక్తం చేసిన దరిమిలా... సీఎం నేరుగా రంగంలోకి దిగి, సమస్యలకు గల మూల కారణాలను వెతకాలి. వాటి మూలాల్లోకి వెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలి. గురకులాలు, ప్రభుత్వ బడుల్లో చదువుకునే పిల్లలందరూ పేదలు, బలహీనవర్గాలకు చెందిన వారు కాబట్టి, వారికి సమయానికి మధ్యాహ్న భోజనాన్ని అందించటమేగాదు, అది నాణ్యంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత కూడా సర్కారుదే.

ఇక గురుకులాల విషయానికొస్తే... గత ప్రభుత్వ విధానపరమైన లోపాలు, నిర్ణయాలు... నేటి రేవంత్ సర్కారుకు శాపాలుగా మారాయి. బీఆర్ఎస్ సర్కారు హడావుడిగా, అనాలోచితంగా ప్రారం భించిన గురుకులాల్లో అత్యధికం అద్దెభవనాల్లో కొనసాగుతుండటం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,022 గురుకులాలు ఉంటే... వాటిలో సగానికి పైగా అంటే 660 అద్దె భవనాల్లోనే ఉన్నాయి. వీటిలో వంటశాలలు, బియ్యం, కూర గాయలు, ఇతర సామగ్రి భద్రపరుచుకు నేందుకు ప్రత్యేకంగా స్టోర్ రూమ్‌లంటూ ఏమీ లేవు. దీంతో అవన్నీ పాడైపోతున్నాయం టున్నారు అక్కడి సిబ్బంది. దీనికితోడు వంటల పర్యవేక్షణకు ప్రత్యేకంగా కేర్ టేకర్లుగానీ, వార్డెన్లు గానీ లేకపోవటం విద్యార్థులకు శాపంగా మారింది. ఫలితంగా పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులే ఇటు వంటలను, అటు బోధనను చూసు కోవాల్సిన పరిస్థితి. ఈ క్రమంలో రెండింటిలో ఏఒక్క దానిమీద కూడా పూర్తి శ్రద్ధను పెట్టలేకపోతున్నా మని వాపోతున్నారు టీచర్లు. అంతిమంగా ఇది విద్యా ప్రమాణాల మీద తీవ్రమైన ప్రభావాన్ని చూపుతోందని తేలింది.

ఇలాంటి పరిణామాల నేపథ్యంలో రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోవటం పలు విమర్శలకు తావిస్తోంది. ఆ శాఖను స్వయంగా ముఖ్యమంత్రి రేవంతే పర్యవేక్షిస్తోన్న నేపథ్యంలో ఆయన భుజాలపై ఇప్పుడు బృహత్తర బాధ్యత ఉంది. ఫుడ్ పాయిజన్ ఘటనలపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కూడా ఆగ్రహం వ్యక్తం చేసిన దరిమిలా... సీఎం నేరుగా రంగంలోకి దిగి, సమస్యలకు గల మూల కారణాలను వెతకాలి. వాటి మూలాల్లోకి వెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలి. గురకులాలు, ప్రభుత్వ బడుల్లో చదువుకునే పిల్లలందరూ పేదలు, బలహీనవర్గాలకు చెందిన వారు కాబట్టి, వారికి సమయానికి మధ్యాహ్న భోజనాన్ని అందించటమేగాదు, అది నాణ్యంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత కూడా సర్కారుదే.

నేటి బాలలే రేపటి పౌరులు... వారు చదువులు, ఆటపాటల్లో రాణించాలంటే పౌష్టికాహారం అవసరం. అది లేకే వందలాది మంది పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని సర్కారు గుర్తెరగాలి. ప్రభుత్వ బడులపై పకడ్బందీ పర్యవేక్షణ ఉండేలా చేయటం ద్వారా ఈ సమస్యల నుంచి విద్యార్థులను బయటపడేయొచ్చు. అందుకోసం విద్యా రంగానికి చాలినన్ని నిధులు కేటాయించాలి. సొంత భవనాలు నిర్మించాలి, సరిపడా సిబ్బందిని నియమించాలి. ఆ దిశగా సర్కారు ప్రయత్నాలు ప్రారంభించాలి. లేదంటే మాగనూరు లాంటి ఘటనలు మరిన్ని పునరావృతమయ్యే అవకాశం లేకపోలేదు.

ఆకలి కేకల ప్రపంచం

దేశం అభివృద్ధిపథంలో దూసుకుపోతోందని చెప్పే పాలకులకు పేదల ఆకలికేకలు కనిపించవు. ఆర్తనాదాలు వినిపించవు. ఎవరికి వారు తమది పేద దేశం కాదని, ప్రపంచంలోనే ధనిక దేశాలతో పోటీపడుతున్నామని చెబుతున్నవారి డొల్లతనాన్ని తాజాగా ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన నివేదిక బయటపెట్టింది. ప్రపంచవ్యాప్తంగా 731 నుంచి 757 మిలియన్ల ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని, ప్రతి 11 మందిలో ఒక్కరు ఆకలి వలయంలో చిక్కి ఇక్కపడుతున్నారని పేర్కొంది. ఐరాస ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ విడుదల చేసిన "స్టేట్ ఆఫ్ ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ ఇన్ ది వరల్డ్ 2024 (ఎస్ఓఎఫ్ఐ-2024)" నివేదిక స్పష్టం చేసింది. ఈ నివేదిక ప్రకారం చూస్తే ఆహార అభద్రత, పోషకాహార లోపాలు ప్రపంచ మానవాళిని వెంటాడుతున్నాయి. ఆసియా



ఖండంలోనే అత్యధిక పోషకాహార లోపంతో బాధపడుతున్న ప్రజలున్నారు. 2023లో దాదాపు 2.33 బిలియన్ల ప్రపంచ ప్రజలు సాధారణ లేదా తీవ్రమైన ఆహార అభద్రతలో బతుకులు ఈడుస్తున్నారు. తీవ్రమైన ఆహార అభద్రతలో 864 మిలియన్ల ప్రపంచ ప్రజలున్నారు. ప్రతి ఒక్కరికి రోజుకు సగటున దాదాపు 3.96 డాలర్లు ఆరోగ్యకర భోజన ఖర్చులవుతున్నాయి. దీంతో 55.6 శాతం భారతీయులు ఆరోగ్యకర భోజనాలకు దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది. ఐదేండ్లలోపు పిల్లల్లో స్టంటింగ్, వేస్టింగ్ సమస్యలు తగ్గినా, ప్రపంచవ్యాప్తం స్థూలకాయ సమస్యలు పెరుగుతున్నాయి. 15నుంచి 40 ఏండ్ల లోపు మహిళల్లో రక్తహీనత పెరుగుతూ ప్రజారోగ్యం పెద్దసమస్యగా ముందుకొస్తున్నది.

ప్రపంచంలోనే అత్యధికంగా భారత్‌లో 194.6 మిలియన్ల ప్రజలు పోషకాహార లోపాలతో జీవిస్తున్నారు. దీర్ఘ కాలం పాటు ఆహార అభద్రత సమస్యలతో సతమతమవుతూ 13 శాతం ప్రజలు తీవ్రమైన పోషకాహార లోప సమస్యలతో బాధపడుతున్నారు. "2023 ప్రపంచ ఆకలి సూచీ" జాబితాలో భారత్ 111వ స్థానానికి దిగజారడం మన దుస్థితులను వివరిస్తున్నది. దక్షిణాసియా దేశాల్లో ఇండియాలోనే అత్యధికంగా 18.7 శాతం వేస్టింగ్, అధికంగా 31.7 శాతం స్టంటింగ్ సమస్యలు పిల్లలకు ఎదురవుతున్నట్లు నివేదిక ద్వారా తెలిసింది. పోషకాహారలోపం కలిగిన తల్లుల వల్ల 27.4 శాతం శిశువులు తక్కువ బరువుతో పుడుతున్నారని, ఇది ప్రపంచంలోనే అత్యధికమని వెల్లడైంది. భారతీయ మహిళల్లో 53 శాతం రక్తహీనత, 2.8 శాతం పిల్లల్లో/7.3 శాతం పెద్దల్లో స్థూలకాయం నమోదుకావడం ఆందోళనకరమైన అంశం. కోవిడ్-19 సమయంలో ఆదాయం పడిపోవడం, జీవనోపాధులు తగ్గడం, ఆహార సరఫరా శృంఖలం గాడి తప్పడంతో ఆహార అభద్రత, పోషకాహారలోపం పెరిగిన మాట వాస్తవం. ఎస్ఓఎఫ్ఐ-2024 థీమ్‌గా "ఆకలి, ఆహార అభద్రత, పోషకాహారలోపాలను అంతం చేయడానికి ఆర్థిక పెట్టుబడులు కావాలి" అనబడే అంశాన్ని తీసుకుంది. ఈ లక్ష్యంతో వ్యవసాయ ఆధార పరిశ్రమల ఏర్పాటు లేదా బలోపేతం చేయడం, అసమానతల తొలగింపు, ఆహార భద్రతను గాడిలో పెట్టడం, పోషకాహార లభ్యతకు వనరుల కల్పన లాంటివి ఫలిస్తాయనే ఆశిస్తున్నది. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను 2030 నాటికి చేరడానికి కావలసిన ఆర్థిక వనరులను ఆయా ప్రభుత్వాలు ప్రాధాన్యతాక్రమంలో కేటాయించాలని, 2030 నాటికి ఆకలి కేకలు వినిపించరాదని ఐరాస కోరుకుంటున్నది.

- బీఎంఆర్, 9949700037

రైతు కోసం గళమెత్తిన సంస్కర్త పూలే




ఎస్. వినయ కుమార్
9989718311

పంద్యొమ్మిదో శతాబ్దపు సంఘ సంస్కర్తల్లో రైతుల గురించి పోరాడిన ఏకైక సంస్కర్త జ్యోతిరావు పూలే. జ్యోతిరావు తండ్రి గోవింద్‌రావు పూల వ్యాపారి. ఆయనకు కొంత భూమి ఉండేది. ఆ భూమిలో పూలు పండించి పూణేలోని తన అంగట్లో అమ్మేవాడు. చిన్నతనంలో జ్యోతిరావు కూడా పొలంలో, అంగడిలో పనిచేశాడు. అలా రైతు నేపథ్యం నుంచి వచ్చిన పూలే ఆనాటి శూద్రులు, అతి శూద్రులు ఎదుర్కొంటున్న వివిధ సామాజిక సమస్యలతో పాటు రైతు, కార్మిక సమస్యలపై కూడా పోరాడారు. ఖండే అనే నాయకుడితో కలిసి బొంబాయిలో కార్మిక సంఘం నెలకొల్పారు. సామాజిక ఆర్థిక పోరాటాలు రెండింటినీ ఆయన నిర్వహించారు. చాలావరకు సామాజిక దోపిడీ, ఆర్థిక దోపిడీ కలిసే ఉంటాయి. మనదేశంలో మరీనూ. ప్రతిఘటన లేని ఆర్థిక దోపిడీకి సామాజిక పెత్తనం ఒక అదనపు సాధనం. గనుక పూలే రెండు రంగాల్లోనూ పోరాడారు. పూణే ప్రజలచేత 'మహాత్మా'అన్న బిరుదు పొందిన పూలే 11 ఏప్రిల్ 1827 పూణేలో పుట్టారు. 28 నవంబర్ 1890న మరణించారు.

ఆనాటి రైతు సమస్యలను బ్రిటిష్ పాలకుల దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి పూలే పలు చర్యలు సూచించారు. దాదాపు 150 ఏండ్ల క్రితం 1883లో సేత్కార్యాచ అసూడ్ (సేద్యగాని చర్నాకోల) పేరుతో మరాఠీలో రైతు సమస్యలపై ఒక పుస్తకం రాశారు. అందులో రైతు శ్రమ ఫలితాన్ని మతాచారాల పేర పురోహితులు, భూవివాదాల్లో రైతులను మోసగించి కులకర్ణీలు, బ్రాహ్మణ ఉద్యోగులు అలాగే ప్రభుత్వం వారిని ఎలా దోచుకొంటుందో వివరంగా చెప్పారు. ఆ సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన సూచనలు నేటికీ ప్రాసంగికమైనవే.

సనాతన ధర్మం ఎంతో గొప్పదని ఎవరు ఎంత భుజం చరిచినా అది శూద్రులను, అతిశూద్రులను ఎలాంటి హక్కుల్లేని దాసులుగా మార్చింది. దాచి పెట్టలేని నిజం వర్ణాశ్రమ ధర్మాన్ని, పురాణాలను, వేదాలను సవాలు చేసిన పూలే రైతుల కోసం కూడా గళం విప్పారు. పూలేకు ముందు ఆ తర్వాత వచ్చిన అనేక మంది సంస్కర్తలు ఆంగ్లేయ విద్యతో, యూరప్ ఉద్యమాలతో స్ఫూర్తి పొంది హిందూమతంలో సంస్కరణల కోసం కృషి చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ చెప్పినట్టు ఆ సంస్కరణ సమాజంలోని అట్టడుగు తరగతులకు చేరలేదు. పూలే దానికి ఒక మినహాయింపు.

హిందూ మతంలో సముద్రయానంపై విధించిన నిషేధం కూడా దోపిడీలో భాగమేనని పూలే చెప్పారు. పశ్చిమ దేశాల విజ్ఞానాన్ని, అక్కడి మానవ హక్కులను మన దేశవాసులు గమనిస్తే తమ ఆధిపత్యానికి దోపిడీకి శిఘ్రఉషకు ప్రమాదం ఏర్పడుతుందని భావించిన ఆధిపత్య వర్గాలు భయపడ్డాయన్నారు. శూద్ర రైతుల దయనీయ స్థితికి మతపరమైన, సమాజపరమైన కారణాలు అనేకం ఉన్నాయి. వాటిలో కొన్నింటినైనా చర్చకు పెట్టాలన్న ముఖ్య ఉద్దేశంతో తాను ఆ గ్రంథం రాశానని చెప్పారు. మతం మానవ కల్పితమే కాదు, అది క్రూరమైందని కూడా ఆయన అన్నారు.



> అన్ని ఉద్యోగాలను బ్రాహ్మణులే కాజేయకుండా వారి జనాభా ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలు కేటాయించి మిగిలిన ఉద్యోగాలను శూద్ర, అతిశూద్రులకు ఇవ్వాలన్నారు. రైతుల పిల్లలకు నాణ్యమైన విద్య అందాలంటే రైతు కుటుంబాల నుండే టీచర్లు ఉండాలి. విద్యార్థులకు ఒక నిర్ణీత కాలం సాధారణ విద్యనందించి ఆ తర్వాత వ్యవసాయ సంబంధ శిక్షణనివ్వాలి. వారిలో సత్ప్రవర్తన గల విద్యార్థులను ఆరో తరగతి పాసయ్యాక గ్రామ పాటిళ్లుగా నియమించాలి. అలాచేస్తే బ్రాహ్మణ కులకర్ణీ (కరణాల)లు పెట్టే బాధల నుండి రైతులను తప్పించవచ్చు. కొంతకాలం పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమించడం ఆపేసి ఆ ఉద్యోగాల్లోకి రైతు కుటుంబాల యువకులను తీసుకోవాలని కూడా ఆయన సూచించారు. బ్రిటిష్ పాలకులు ఆ పని చేయకపోయినా పూలే అభిమాని సాహు మహరాజు తన రాజ్యంలో

బ్రాహ్మణోమమ దైవతం (బ్రాహ్మణుడే నా దైవం) అన్న భావన శూద్రరైతుల్లో ఉన్నంత కాలం వారు పీడన నుండి బయటపడరని చెప్పారు.

రైతును పురోహితులు దోచుకోవడం అతను పుట్టకముందు నుండే మొదలు పెడతారు. అతను చనిపోయాక ఉత్తర క్రియలు, శ్రాద్ధకర్మల పేర కూడా ఎలా దోచుకుంటారో పూలే తన పుస్తకంలో వివరంగా చెప్పారు. రైతు తల్లి గర్భం ధరించగానే బ్రాహ్మణులు ఏవేవో తంతులు జరిపించి కాసులు రాల్చుకొంటారు. ప్రతియేటా తద్దినాల పేర విందు భోజనాలు ఆరగించి సంభావనలు లాగుతారు. హిందువుల పండుగలన్నీ బ్రాహ్మణుల దోపిడీకి అక్కరకొచ్చేవే అంటూ పండుగల వారిగా రైతులను ఎలాదోచుకొంటారో విశదీకరించారు. క్రీ.పూ. చార్వాకులు కూడా ఇదే ప్రశ్నించారు. అతిథికి మిద్దె మీద పీట వేసి కింది అంతస్తులో విస్తరి వేసి వడ్డిస్తే మిద్దెమీదికి వాడికి చేరవు కదా? అని వారు ప్రశ్నించారు.

బ్రిటిష్ పాలనలో రైతులపై విధిస్తున్న భూమిశిస్తును కట్టలేని స్థితిని వివరిస్తూ పూలే ఒక విషయం చెప్పారు. గతంలో రాజుల దగ్గర సైనికులుగా, గుర్రాలు, పశువులు, ఒంటెలు, ఏనుగులకు సంరక్షకులుగా శూద్ర,అతిశూద్రుల కుటుంబాల నుండి ఎవరో ఒకరు ప్రభుత్వ ఉద్యోగంలో ఉండేవారు. దానివల్ల ఆ కుటుంబాలకు భూమిశిస్తు చెల్లించడం ఒక సమస్యగా ఉండేది కాదు. ఇప్పుడు ఆ ఉద్యోగాలు లేవు, రైతులు భూమి శిస్తు చెల్లించలేక పోతున్నారని చెప్పారు. కేవలం కొద్దిపాటి భూమిపై ఆధారపడి జీవించే వారి స్థితి నేటికీ అలాగే ఉంది. భూమి శిస్తు లేకపోయినా రైతులు రకరకాల దోపిడీకి గురవుతున్నారు.

తక్కువ భూమి గల రైతులు గొర్రెలు, మేకలు, పశువులు పెంచుకొని కొంత ఆదాయం పొందేవారు. ఇప్పుడు బ్రిటిష్ పాలకులు పచ్చిక బయళ్లను కూడా అడవులుగా గుర్తించడం వల్ల జీవాలకు మేత లేదు. కనుక అడవుల్లో కొంత భాగాన్ని పశ్చికబయళ్ల కోసం గ్రామాలకు అప్పగించాలని కోరారు. బ్రిటిష్ వారి పారిశ్రామిక ఉత్పత్తులతో పోటీ పడలేక దేశంలోని వృత్తిదార్లు బతుకుదెరువు కోల్పోయారు. తిండి దొరకని స్థితికి చేరారు. అర్ధాకలితో చస్తున్నారని పూలే చెప్పారు. రైతులు ఆత్మహత్యల గురించి ఆయన ప్రస్తావించలేదు. కాని ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచన మాత్రం వారికి కలుగుతోందని చెప్పారు.

బ్రిటిష్ ప్రభుత్వ వైఫల్యాలను కూడా ఆయన వదల్లేదు. చదువు పేర స్థానిక పన్నుల రూపంలో లక్షల రూపాయలను వసూళ్లు చేస్తున్నారు. అందులో మూడోవంతు మాత్రమే అక్కడో ఇక్కడో స్థాపించిన బడులపై ఖర్చు చేస్తున్నారు. పిల్లలను బడికి పంపిస్తున్న రైతుల సంఖ్య చాలా తక్కువ. రైతులందరూ తమ పిల్లలను తప్పక బడికి పంపాలన్న ఉత్తర్వును ప్రభుత్వం జారీ చేయాలని పూలే కోరారు. అలా నిర్బంధోచిత విద్య ఆవశ్యతను ఆయన నూట యాభై ఏండ్ల క్రితమే చెప్పారు. పాఠాలు చెప్పాల్సిన పంతుళ్లు పవిత్రం, అపవిత్రం అంటూ విద్యార్థులపై ఆంక్షలు పెడతారు. పైగా క్రతువుల నిర్వహణల్లో మునిగి చదువు చెప్పరు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందదు. కనుక రైతుల పిల్లలు ఎంతమంది చదువుకున్నారు. వారిలో ఎంత మంది ప్రభుత్వ ఉద్యోగంలో చేరగల విద్యను పొందారు అన్న విషయాలను ప్రభుత్వం రాజ పత్రం (గెజిట్)లో ప్రచురించాలని పూలే డిమాండ్ చేశారు.

అన్ని ఉద్యోగాలను బ్రాహ్మణులే కాజేయకుండా వారి జనాభా ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలు కేటాయించి మిగిలిన ఉద్యోగాలను శూద్ర, అతిశూద్రులకు ఇవ్వాలన్నారు. రైతుల పిల్లలకు నాణ్యమైన విద్య అందాలంటే రైతు కుటుంబాల నుండే టీచర్లు ఉండాలి. విద్యార్థులకు ఒక నిర్ణీత కాలం సాధారణ విద్యనందించి ఆ తర్వాత వ్యవసాయ సంబంధ శిక్షణనివ్వాలి. వారిలో సత్ప్రవర్తన గల విద్యార్థులను ఆరో తరగతి పాసయ్యాక గ్రామ పాటిళ్లుగా నియమించాలి. అలాచేస్తే బ్రాహ్మణ కులకర్ణీ (కరణాల)లు పెట్టే బాధల నుండి రైతులను తప్పించవచ్చు. కొంతకాలం పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమించడం ఆపేసి ఆ ఉద్యోగాల్లోకి రైతు కుటుంబాల యువకులను తీసుకోవాలని కూడా ఆయన సూచించారు. బ్రిటిష్ పాలకులు ఆ పని చేయకపోయినా పూలే అభిమాని సాహు మహరాజు తన రాజ్యంలో బ్రాహ్మణేతరులకు రిజర్వేషన్లను అమలు చేశారు.

ముప్పయేళ్లకు ఒకసారి ప్రభుత్వం భూమి శిస్తును సవరించేది. ఆ సమయంలో ఎంతోకొంత శిస్తును పెంచకుండా బ్రిటిష్ అధికార్లు ఒప్పుకోరు. పైగా భూమిని సర్వే చేస్తున్నప్పుడు అక్కడ ఉండాల్సిన బ్రిటిష్ అధికార్లు ఆ పనిని బ్రాహ్మణ ఉద్యోగులకు వదిలి వేటకు వెళ్తారు. ఒక క్రమపద్ధతి లేకుండా బ్రాహ్మణ ఉద్యోగులు శిస్తును పెంచుతారు. భూ వివాదాల కేసుల్లో బ్రాహ్మణ గుమస్తాలు రైతుల స్టేట్‌మెంట్లను మార్చి రాస్తారు.వాటి ఆధారంగా మెజిస్ట్రేట్లు తప్పుడు తీర్పులిచ్చి రైతులకు అన్యాయం చేశారు. ఎక్కువ భూమిగల రైతులు తమ భూమిని సాగు చేయక పడావు పెట్టారు. ఫలితంగా తిండి గింజల ఉత్పత్తి తగ్గుతుంది. పెరుగుతున్న జనాభాకు తగినట్లు పంటల ఉత్పత్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టదు. తమ గోడును

> భూ వివాదాల కేసుల్లో బ్రాహ్మణ గుమస్తాలు రైతుల స్టేట్‌మెంట్లను మార్చి రాస్తారు.వాటి ఆధారంగా మెజిస్ట్రేట్లు తప్పుడు తీర్పులిచ్చి రైతులకు అన్యాయం చేశారు. ఎక్కువ భూమిగల రైతులు తమ భూమిని సాగు చేయక పడావు పెట్టారు. ఫలితంగా తిండి గింజల ఉత్పత్తి తగ్గుతుంది. పెరుగుతున్న జనాభాకు తగినట్లు పంటల ఉత్పత్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టదు. తమ గోడును కలెక్టర్‌కు చెప్పుకోవడానికి వచ్చిన రైతును బ్రాహ్మణ ఉద్యోగులు గోస పెడతారు. తప్పుడు సాకులతో రైతులను అరెస్టు చేయిస్తారు. కేసులు ఎత్తేయడానికి గుమాస్తాలు, పోలీసులు లంచాలు గుంజుతారు. వారు వడ్డీ వ్యాపారుల నుండి కూడా లంచాలు తీసుకొని రైతులను కష్టాల పాల్జేస్తారు. మద్యం, వేట ఈ రెండింటి మైకంలో పడిన ఆంగ్లేయ అధికారులు రైతుల గోస పట్టించుకోరని పూలే విమర్శించారు.

కలెక్టర్‌కు చెప్పుకోవడానికి వచ్చిన రైతును బ్రాహ్మణ ఉద్యోగులు గోస పెడతారు. తప్పుడు సాకులతో రైతులను అరెస్టు చేయిస్తారు. కేసులు ఎత్తేయడానికి గుమాస్తాలు, పోలీసులు లంచాలు గుంజుతారు. వారు వడ్డీ వ్యాపారుల నుండి కూడా లంచాలు తీసుకొని రైతులను కష్టాల పాల్జేస్తారు. మద్యం, వేట ఈ రెండింటి మైకంలో పడిన ఆంగ్లేయ అధికారులు రైతుల గోస పట్టించుకోరని పూలే విమర్శించారు.

వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి కూడా పూలే పలు సూచనలు చేశారు. వ్యవసాయంలో యూరప్ దేశాల తరహాలో ఆధునిక పనిముట్లను ప్రవేశపెట్టాలని, వాటి ఉపయోగంపై శిక్షనివ్వాలన్నారు. గోమాంస భక్షణను ఆయన వ్యతిరేకించలేదు. అయితే వ్యవసాయానికి అవసరమైన పశువుల సంఖ్య తగ్గకుండా ముస్లింలు, ఆంగ్లేయులు విదేశాల నుండి దిగుమతి చేసుకొని వాటి మాంసం తినాలన్నారు. వాగులపై ప్రభుత్వం చిన్న చిన్న ఆనకట్టలు కట్టి వర్షపునీటితో పాటు నదుల్లోకి పశువులను వెళ్లే భూసారాన్నీ కాపాడాలని కోరారు. కొండలు, గుట్టల్లో వీలైనన్ని చెరువులు కట్టించాలి. వాటి వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయి. పంటల దిగు బడులూ పెరుగుతాయి. సేద్యపు బావులు తవ్వుకొనే రైతులకు ప్రోత్సాహాలు అందించాలి. విదేశాలనుండి మేలు జాతి గొర్రెలను ప్రభుత్వమే దిగుమతి చేసుకొని ఆ జాతిని అభివృద్ధి చేయాలి. అడవి జంతువుల నుండి పంటలు కాపాడుకోవడానికి రైతులకు తుపాకీ ఉంచుకోవడానికి అనుమతినివ్వాలి. లేదంటే పంట నష్టాన్ని ఉన్నతాధికారుల జీతాల్లో కోసి రైతులకివ్వాలి.

కమ్మరి, వడ్రంగి పని నేర్చుకున్న రైతు కుటుంబాల పిల్లల్ని విదేశాలకు తీసుకెళ్లి అక్కడి వ్యవసాయ పాఠశాలలను, పంటపొలాలలను చూపెట్టాలి. దాని వల్ల వారు మెరుగైన వ్యవసాయ పరికరాలను తయారు చేయగలరు. లక్షలాది రైతులు సరైన తిండికీ, బట్టకు నోచుకోలేని దశలో పోలీసు, న్యాయశాఖ, మిలటరీ, రెవెన్యూ తదితర ఉద్యోగులకు ప్రభుత్వం భారీగా వేతనాలు, పింఛన్లు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు? అలా అని తక్కువ జీతం పొందే సైనికులు, కమ్మర్లు, వడ్రంగుల వంటి వారి జీతాలు తగ్గించరాదు. ఉన్నతాధికారుల జీతాలు తగ్గించాలని కోరారు. చిన్ననాటి ముస్లిం స్నేహితుల వల్ల తనకు హిందూ మతంలోని స్వార్థం ఏమిటో అర్థమయిందన్నారు. తనకు జ్ఞానభిక్ష పెట్టిన స్కాటిష్ మిషన్‌కు, ప్రభుత్వ పాఠశాలకు కృతజ్ఞతలు తెలిపారు. తన అభిప్రాయాలను పుస్తక రూపంలో తెలియచేయడానికి స్వేచ్ఛనిచ్చిన బ్రిటిష్ ప్రభుత్వ రాజకీయ వ్యవస్థకు, పుస్తకం ప్రచురణకు ఆర్థిక సహాయం చేసిన బరోడా మహారాజుకు కూడా పూలే కృతజ్ఞతలు చెప్పారు.

(నేడు జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి)

సమస్యల మణిపురం - సంభావ్య పరిష్కారం

మణిపూర్ మరలా మండుతోంది. మోడీ మణిపూర్ పోలేదని విపక్షాల విమర్శ. మణిపూర్ సమస్యను తీర్చమని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే రాష్ట్రపతికి లేఖ రాశారు. రాజ్యాంగాధికరణలు 370, 35ఎ కశ్మీరీలకు భూమి హక్కునిచ్చాయి. వీటి రద్దుతో కశ్మీర్ భూములను కార్పొరేట్ల కిచ్చారు. లక్షద్వీప్ కేంద్ర పాలనాధికారి రాజ్యాంగ పరిమితి దాటి చట్టాలు చేశారు. ప్రకృతి సంపద, సముద్ర తీరాలు, నిర్జన ద్వీపాలను కార్పొరేట్లకు పంచారు. నేటి పాలకవర్గాల ఇలాంటి చర్యలే మణిపూర్ అల్లర్లకు కారణం.



సంగిరెడ్డి హనుమంత రెడ్డి
9490204545

2017లో 60 సీట్ల (40 మైతీలకు, 20 కుకీ, నాగా, జోమి గిరిజనులకు) మణిపూర్‌లో 21 సీట్ల బీజేపీ పభుత్వాన్ని ఏర్పర్చింది.వైదికవాద మెజార్టీ మైతీలను, సనమహిలను రెచ్చగొట్టి సంఘ్ సంస్థలు క్రైస్తవ కుకీలపై దాడిచేశాయి. వారితో ఆస్తులు, ఇండ్లు, పొరుగు పంచుకోవద్దని 2022 ఎన్నికల్లో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ మైతీలకు చెప్పారు. వారు ఈ గుజరాత్ నమూనాను పాటించారు. కుకీలు, నాగాలు మణిపూర్ లోయలో పిల్లలను చదివిస్తారు. చిన్న పనులతో అద్దె ఇండ్లలో బతుకుతారు. సంఘ్ దాడులతో పిల్లల చదువు, పెద్దల జీవనం ఆగాయి. డబులింజిన్ ప్రభుత్వంతో శాంతిభద్రతలు, జీవన ప్రమాణాలు పెంచుతా మని, మైతీలకు షెడ్యూల్డ్ ట్రైబ్ (ఎస్టీ) హోదా ఇస్తామని మోడీ ప్రచారం చేశారు.(సామాజిక, ఆర్థిక వెనుక బాటుతో రాజకీయ ప్రాతినిధ్యం పొందలేని మూలప్రాంతాల గిరిజనులకు రాజ్యాంగం ఎస్టీ హోదానిచ్చింది. మైతీలు దీనికి అనర్హులు) రాజ్యాంగ విరుద్ధ వాగ్దానాలతో దోచుకున్న 32 సీట్లతో 2022లో ప్రభుత్వాన్ని ఏర్పర్చారు.అభివృద్ధి నిధుల్లో 80శాతం మైతీలకు, 20శాతం గిరిజనులకిచ్చారు. పాలకవర్గ మైతీలకు 36 వేర్పాటువాద తీవ్రవాద సంస్థలపై ఆంక్షలను ఎత్తేశారు. అవి విజృంభించాయి. ఎస్టీ హోదా కోసం మైతీలు ఉద్యమించారు. వారి తీవ్రవాద సంస్థలు, సంఘ్ వత్తాసు పలికాయి. దీనికి గిరిజనులు నిరసన తెలిపారు. వీరిని అడ్డుకునేందుకు మైతీలు హింసకు పాల్పడ్డారు.

మణిపూర్‌లో మయన్మార్లు చొరబడ్డారని సంఘ్ ప్రచారం. నియంత్రిత ప్రాంత అనుమతితో విదేశీయులకు పదిరోజుల మణిపూర్ ప్రవేశం ఇస్తారు. అధికార అశ్రద్ధతో బర్మా చిన్ తెగవారు మణిపూర్‌లో చొరబడ్డారు. రోహింగ్య ముస్లింలను అడ్డుకున్న కేంద్రం వీరిని ఆపలేదు. బీజేపీ పాలిత గుజరాత్, రాజస్థాన్, హరియాణాలకు వైదిక విదేశీయులను రానిచ్చారు. వారికి పౌరసత్వం, ఓటు హక్కు ఇచ్చి 2014లో వారితో 19 ఎంపీ సీట్లు పొందారు. ఇదే ప్రయోజనాన్ని ఆశించి కేంద్ర రాష్ట్ర పాలకులే మణిపూర్‌లోకి బర్మీయులను రానిచ్చారు. కుకీల పర్వత ప్రాంతాల్లో బొగ్గు నిలువలున్నాయి. ఇటీవల చమురు,వజ్రాల నిక్షేపాలు కనిపెట్టారు. వాటిని కార్పొరేట్లకు ఇవ్వాలని బీజేపీ పాలకుల పన్నాగం. రక్షిత, వన్యప్రాణ అభయారణ్య అడవుల సాకుతో కుకీల భూములను ఆక్రమించారు. వారిని తరిమేశారు. కుకీలు నల్లమందు పండిస్తున్నారని వారి తోటలను ధ్వంసం చేశారు. పాలక మైతీల వాణిజ్యవేత్తలే నల్లమందు వ్యాపారం చేస్తారు. వారి డ్రగ్ సిండికేట్లు కుకీల నుండి నల్లమందును తక్కువ ధరకు కొంటారు. నల్లమందు పంటను, వ్యాపారాన్ని సొంతం చేసుకోవాలని వీరి పథకం. పోలీసులు అరెస్టుచేసిన నల్లమందు ముఠాలలో ముఖ్యమంత్రి బంధువులున్నారు. ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, పేదరికం, జాతి ద్వేషాలు కుకీలను నల్లమందు వైపునకు నెట్టాయి. పాలకులు సమస్యలను పరిష్కరిస్తే కుకీలు నల్లమందు జోలికిపోరు.



> ప్రజాసేవకు, శ్రేయస్సుకు అంకితమవుతానని రాజ్యాంగాధికరణ 60 ప్రకారం రాష్ట్రపతి ప్రమాణం చేశారు. గిరిజన ముర్ముకు మణిపూర్ సొంత సమస్య. వందల స్త్రీల మానప్రాణాలు పోయాయి. గిరిజనులు హత్యలు, దోపిడీలకు గురయ్యారు. మణిపూర్ గిరిజన సంక్షేమానికి కొండప్రాంతాలను కాపాడే రాజ్యాంగాధికరణ 371సి ఇచ్చిన ప్రత్యేక హోదాను మోడీయం దుర్లక్ష్యం చేసింది.స్త్రీలు, తన జాతి ప్రజలకు ఇన్ని అన్యాయాలు జరిగినా, మణిపూర్ ప్రజాహింసకు సైనిక ప్రత్యేకాధికారాల చట్టం తిరిగి అమలయినా సర్వసైన్యాధిపతి ముర్ము మౌనంగా ఉన్నారు.దేశ ప్రతిష్ఠ, లౌకికత్వం, మానవత్వాల రక్షణకు ప్రభుత్వాధిపతికి సూచనలివ్వడం దేశాధిపతి బాధ్యత.

మణిపూర్ క్రైస్తవ జనాభా పెరిగిందని, వారు మైతీలను మించుతారని సంఘ్ ప్రచారం. 1961-2011 మధ్య యాభైఏండ్లలో క్రైస్తవులు ఐదు లక్షలు పెరిగారు. వైదికులూ పెరిగారు. క్రమేపి పెరిగిన జనాభా, ఓట్ల కోసం పాలక ఆమోదిత వలసలు, వైదిక వివక్షను భరించలేక క్రైస్తవానికి మార్పిళ్లు పెరుగుదలకు కారణం. క్రైస్తవ పెరుగుదలను ఆపడానికి జాతీయ పౌరసత్వ, జనాభా జాబితాలను తయారుచేయమని, 1951 జనాభా ప్రకారం పౌరసత్వాన్ని సవరించమని సంఘ్ గొడవచేసింది. దీనితో 95శాతం కుకీలు, నాగాలు పౌరసత్వం కోల్పోయి రాష్ట్రాన్ని వదలాలి. అల్లర్లలో ఆరు వేల ఆయుధాలు చోరీఅయ్యాయి. పోయింది వెయ్యేనని, 200 రికవరీ చేశామని ముఖ్యమంత్రి అన్నారు. అల్లర్లు జరిగిన చురాచందపూర్‌లోనే కాక రాష్ట్రమంతా (కేంద్ర, సైనిక, ప్రత్యేక దళాల భాండాగారాలను వదిలి) రాష్ట్ర రక్షణదళాల భాండాగారాల నుంచే చోరీలు జరిగాయి. ఒక్కటీ పట్టుబడలేదు. అన్ని స్టేషన్లలో పోలీసు నిర్లిప్తత అనూహ్యం. పాలకుల, అధికారుల మద్దతుతో ఈ ఆయుధాలు సంఘ్, మైతీ సంస్థలకు చేరాయి. చనిపోయిన 250 మందిలో 98శాతం, పారిపోయిన 6,500 మందిలో 70శాతం, గాయపడ్డ 500 మంది కుకీలు. కుకీల 20వేల ఇండ్లు, 200 చర్చిలు, 17 గుళ్లు, 124 గ్రామాలు, వారి ఆస్తులు, వాహనాలే బూడిదయ్యాయి. కుకీలను తీవ్రవాదులుగా చిత్రించి పాలకులే చంపారు. 3 జూన్ 2023న కేంద్రం నియమించిన దర్యాప్తు సంస్థ గడువుతీరినా నివేదిక నివ్వలేదు. గిరిజనులు ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరుతున్నారు. ఈ సందులో మయన్మార్ సైనిక ఝుంతా మణిపూర్‌లో చొరబడగలదు.

స్త్రీలు, క్రీడాకళాకారులు, మేధావులు దేశవ్యాపితంగా నిరసనలు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, ఐరాస మానవహక్కుల సంస్థ, 550 మంది పౌరసమాజ ప్రతినిధులు, కేంద్ర పాలకులు జోక్యం చేసుకోవాలని, హత్యలు, హింసను, దమనకాండను ఆపాలని ఉత్తరాలు రాశారు. ప్రధాని, రాష్ట్రపతి పట్టించుకోలేదు. మోడీ మణిపూర్‌కు పోతే 'నీవిస్తానన్న ఎస్టీ హోదా ఎక్కడా?' అని నిలదీస్తారు. డబులింజిన్ డొల్లని విమర్శిస్తారు. మోడీ అక్కడికెళ్లినా నష్టమే. మణిపూర్ సమస్యకు విపక్షాలే కారణమంటారు. తాను సమస్యను పరిష్కరిస్తుంటే క్రైస్తవులు, కమ్యూనిస్టులు అడ్డుకున్నారంటారు. తన "ఘనత"ను ఘోషిస్తారు. నాలుగు వందల ఏండ్ల నాటి ముస్లిం పాలన, హిందు ఇస్లామీకరణ, క్రైస్తవీకరణలు మణిపూర్ మంటలకు మూలాలంటారు. ధృతరాష్ట్ర (వాట్సాప్) విశ్వవిద్యాలయ వత్తాసుదారులతో నమ్మిస్తారు.ప్రజా సేవకు, శ్రేయస్సుకు అంకితమవుతానని రాజ్యాంగాధికరణ 60 ప్రకారం రాష్ట్రపతి ప్రమాణం చేశారు.

గిరిజన ముర్ముకు మణిపూర్ సొంత సమస్య. వందల స్త్రీల మానప్రాణాలు పోయాయి. గిరిజనులు హత్యలు, దోపిడీలకు గురయ్యారు. మణిపూర్ గిరిజన సంక్షేమానికి కొండ ప్రాంతాలను కాపాడే రాజ్యాంగాధికరణ 371సి ఇచ్చిన ప్రత్యేక హోదాను మోడీయం దుర్లక్ష్యం చేసింది.స్త్రీలు, తన జాతి ప్రజలకు ఇన్ని అన్యాయాలు జరిగినా, మణిపూర్ ప్రజాహింసకు సైనిక ప్రత్యేకాధికారాల చట్టం తిరిగి అమలయినా సర్వసైన్యాధిపతి ముర్ము మౌనంగా ఉన్నారు.దేశ ప్రతిష్ఠ, లౌకికత్వం, మానవత్వాల రక్షణకు ప్రభుత్వాధిపతికి సూచనలివ్వడం దేశాధిపతి బాధ్యత.

మోడీ కార్పొరేట్ ఫాసిజానికి, ఆశ్రిత కార్పొరేట్ల దోపిడీ, మోసాలకు వ్యతిరేకంగా సమాజాన్ని చైతన్యపర్చాలి.లౌకిక సమాజ అవసరాన్ని వివరించాలి.మనముందే రాజ్యవ్యవస్థ కూలింది. మన క్షేమాన్ని మనమే పట్టించుకోవాలి. సామాన్యుల సమస్యల పరిష్కారానికి పోరాడిన చారిత్రక విప్లవవీరులెందరో మనకు ఆదర్శం. వారి పోరాటాలు సమస్యల నిరోధకాలు, పరిష్కారాలు. స్వేచ్ఛాసాధికార న్యాయబద్ధ జీవితాల సాధనాలు. ఆశ్రిత పక్షపాత పెట్టుబడిదారి పద్ధతి సామాన్యుల సమస్యలు పరిష్కరించదు. మనం ఒంటరులం కాదు. సామూహికంగా సమస్యలను పరిష్కరించుకోగల ఆలోచనాపరుల సంఘ సభ్యులం. శాంతిసౌఖ్యాల ప్రపంచ నిర్మాణానికి విప్లవమార్గం పడదాం.

'బాల్య వివాహాలు నిర్మూలించాలి'



నవతెలంగాణ-గండిపేట

బాల్య వివాహాలను నిర్మూలించాలని బండ్లగూడ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం అశ్రీత ఎన్‌జీఓ, కస్తూర్బా గాంధీ నేషనల్ మెమోరియల్ ట్రస్ట్ సంయుక్తంగా కలిసి బాల్య వివాహాల నిర్మూళనపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల ఫ్రీ భారత్ ప్రోగ్రాంలో జిల్లా పరిషత్ గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులు, ట్రస్టు పిల్లలతో కలిసి అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్ రెడ్డి, ట్రస్ట్ మేనేజర్ మూర్తి, ఎస్‌జీఓ నుంచి ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మిగళ్ళ మహిపాల్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-నవాబుపేట

వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట మండలం పులుమామిడి గ్రామానికి చెందిన లక్ష్మీగళ్ళ జంగయ్య- అనంతమ్మల కుమారుడు లక్ష్మీగళ్ళ మహిపాల్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి తెలుగు విభాగంలో డాక్టరేట్ పొందారు. 'వడ్డేపల్లి కృష్ణ గేయాలు-సమగ్ర అధ్యయనం' అనే అంశం మీద ఆచార్య వెలుదండ నిత్యానందరావు పర్యవేక్షణలో పరిశోధన చేశారు. ప్రస్తుతం మహిపాల్ నాగార్జునసాగర్‌లో డిగ్రీ లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా మహిపాల్‌ను పలువురు అభినందించారు.

నీటి బిల్లులు తగ్గించాలి



- కౌన్సిలర్ ఉషారాణి

నవతెలంగాణ-గండిపేట

నీటి బిల్లులు తగ్గించాలని కౌన్సిలర్ ఉషారాణి కోరారు. బుధవారం జలమండలి అధికారి జీఎం మహేందర్‌నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నార్సింగి మున్సిపాలిటీ నార్సింగి గ్రామంలో గతంలో నీటి సమస్య అధికంగా ఉండేదని అన్నారు. ఇప్పుడు మిషన్ భగీరథ ద్వారా నీటి సప్లై నాలుగు రోజులకు ఒకసారి జరుగుతుందన్నారు. కానీ 2021 సంవత్సరం నుంచి నీటి బిల్లులు రూ. 40వేలు, 50వేలు వేయడం సరికాదన్నారు. నీళ్లురాకపోయినా బిల్లులు వేయడం బాధాకరం అన్నారు. అధిక బిల్లులతో పేదలపై భారం పడుతోందన్నారు. వెంటనే బిల్లులు తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

వంశీచంద్ రెడ్డిని కలిసిన వస్పుల శ్రీకాంత్

నవతెలంగాణ-ఆమనగల్లు



ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్ల్యూసీ సభ్యులు డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డిని బుధవారం ఆమనగల్లు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్ మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో వంశీచంద్‌రెడ్డిని కలిసి శాలువాలతో సన్మానించినట్టు శ్రీకాంత్ తెలిపారు.

నేడు రైతు పండుగ

- జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్



మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్ గ్రామంలో గురువారం నిర్వహించే రైతు పండుగకు వికారాబాద్ జిల్లాలోని అన్నీ మండలాల నుంచి మొత్తం 1200 మంది హాజరవుతున్నారని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ కింద మూడు విడతలలో ఇప్పటివరకు మొత్తం 90,618 మంది రైతులకు రూ.751.74 కోట్లు మాఫీ చేశామన్నారు. 112 దొడ్డు రకం, 19 సన్న రకం వరి ధాన్య సేకరణ కేంద్రాల్లో ఇప్పటివరకు ఈ జిల్లాలో 43189.60 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి 24బస్సుల్లో రైతులను తీసుకెళ్తున్నట్టు తెలిపారు.

బాల్య వివాహాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలి



- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి డిబి సీతల్

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

బాల్య వివాహాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి డిబి సీతల్ సూచించారు. బాల వివాహ ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. బాల్యవివాహాలు జరిగడం వలనే నష్టాలను వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల నిర్మూలనకు పాటుపడతామని విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎడ్ న్యాయవాదులు టి.వెంకటేష్, రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వం విద్య, వైద్యాన్ని ఉచితంగా అందించాలి

- డీఎస్పీ మండల కన్వీనర్ చెన్నయ్య
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-షాద్‌నగర్

పేద, మధ్య తరగతి ప్రజలకు విద్య, వైద్యంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ చెన్నయ్య అన్నారు. బుధవారం ఫరూఖ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగాటాయన మాట్లాడుతూ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని, భూమి, ఇల్లు లేని నిరుపేద ప్రజలకు భూమితో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ప్రతీ గ్రామంలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఆస్పత్రులను నిర్మించాలన్నారు. వ్యవసాయానికి సాగు నీరు ఇవ్వాలన్నారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రఘుముదిరాజ్, జిల్లా కన్వీనర్ రాకేష్, జిల్లా కన్వీనర్ నర్సింలు, రఘుపతి, మాధవ్, నర్సింలు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



భోజనంలో నాణ్యత పాటించాలి

- వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్
- తుంకిమెట్ల పాఠశాల తనిఖీ
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్



నవతెలంగాణ-బొంరాస్‌పేట్

మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ నిర్వహకులకు సూచించారు. బుధవారం బొంరాస్‌పేట్ మండలంలోని తుంకిమెట్ల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగదిని, భోజనానికి ఉపయోగించే బియ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి వండిన వంటలను పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. భోజనం మంచిగా ఉందని, రోజు ఇదే విధంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. భోజనం ఎలా ఉందని, విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న ఆహారం విషయంలో రుచి, శుభ్రత పాటించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతకుముందు బొంరాస్‌పేట్ మండల కేంద్రంతో పాటు, మెట్లకుంట, బురాన్‌పూర్ గ్రామలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాలలో అందుబాటులో ఉంచి ఉన్నాయా? అని ఆరాతీశారు. రైతుల సౌకర్యార్థం అందుబాటులో కేంద్రాల్లో అన్ని సదుపాయాలను ఉంచాలని, ఎలాంటి తలెత్తకుండా చూడాలన్నారు. కొనుగోలు పూర్తి అయిన తక్షణమే డేటా ఎంట్రీ పూర్తి చేసి, రైతుల ఖాతాల్లోకి బోనస్‌తో కలిపి డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి మోహన్ బాబు, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీవో వెంకన్నగౌడ్, ఎంఈవో ఎన్.హరిలాల్, ఏంపీవో మహేష్‌కుమార్, వ్యవసాయ అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- బండ్లగూడ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-గండిపేట

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని బండ్లగూడ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి నిర్వహకులకు సూచించారు. బుధవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని హైదర్‌షాకోట్ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనంను ఆయన పరిశీలించారు. భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందించే భోజనం విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు ఇన్‌చార్జి టింకు రెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ఒయాసిస్ స్కూల్‌లో 29, 30 తేదీలలో..

జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన



- పాఠశాల విద్యాశాఖ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహణ
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు
- ఏర్పాట్లను పరిశీలించిన డీఈఓ పి.సుశీందర్‌రావు

నవతెలంగాణ-శంషాబాద్

రంగారెడ్డి జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 29, 30వ తేదీలలో శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ (అమ్మపల్లి)లోని ఒయాసిస్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్‌లో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి పి.సుశీందర్‌రావు తెలిపారు. బుధవారం కార్యక్రమ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతం చేయడం కోసం కావాల్సిన అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పెద్ద ఎత్తున విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి ఐటీశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరై ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారని తెలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) ప్రతిమాసింగ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ముగింపు కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి హాజరౌతారని తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికి తీయాలన్న ప్రభుత్వ సంకల్పంతో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. రెండ్రోజులపాటు నిర్వహించే ఈ ప్రదర్శనలో జిల్లాలోని 400 నుంచి 500 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. వీరికి కావాల్సిన వసతి భోజన, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ప్రదర్శనలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ముగింపు కార్యక్రమంలో అత్యుత్తమ వైజ్ఞానిక ప్రదర్శన చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, ఇతర బహుమతులు ప్రదానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్‌నాయక్, సరూర్‌నగర్ ఎంఈఓ కృష్ణ, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, మాజీ ఎంఈఓ డీ.రాంరెడ్డి, పీఆర్టీయూ మండల అధ్యక్షులు టి.బాల్‌రెడ్డి, ఒయాసిస్ స్కూల్ ప్రిన్సిపల్ ఎం.ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఒయాసిస్ విద్యార్థులకు మూడు రోజులు ఆన్‌లైన్ తరగతులు : పాఠశాల ప్రిన్సిపాల్

రంగారెడ్డి జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఒయాసిస్ పాఠశాలలో నిర్వహిస్తున్న కారణంగా పాఠశాలకు 28-30 తేదీలలో మూడు రోజుల పాటు సెలవు ప్రకటించామని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి తెలిపారు. అయితే పాఠశాల విద్యార్థులు చదువులో వెనుకబడకుండా ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులకు తప్పకుండా హాజరు కావాలన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి



- గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం నర్సింలు

నవతెలంగాణ-మోమిన్‌పేట

బాల్య వివాహాలను అరికట్టాలని గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం నర్సింలు సూచించారు. బాల్య వివాహాల ముక్త్ భారత్ సెంట్రల్ గవర్నమెంట్ ఆదేశాల మేరకు మోమిన్‌పేటలో శివాజీ చౌరస్తా నుంచి విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూళన కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విమల, అంగన్‌వాడీ టీచర్స్ ప్రమీల, వసంత, రేణుక, భాగ్య, మమత, ఆశా వర్కర్స్, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్యూమరేటర్స్ సమక్షంలోనే డాటా ఎంట్రీ నిర్వహించాలి

- జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్
- కొత్తూరులో కుల గణన పనుల పరిశీలన



నవతెలంగాణ-కొత్తూరు

కుల గణన సర్వే వివరాలను ఎన్యూమరేటర్స్ సమక్షంలోనే డాటా ఎంట్రీ చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌మోహన్ ఆదేశించారు. కొత్తూరు మున్సిపాలిటీ కార్యాలయంలో ఎంపీడీవో అరుంధతి ఆధ్వర్యంలో జరుగుతున్న కుల గణన సర్వే నమోదు ప్రక్రియను పరిశీలించి, తగిన సూచనలు చేశారు. నమోదు ప్రక్రియ జాగ్రత్తగా చేపట్టాలని, సర్వే సరిగ్గా చేశారా లేదా అని నిర్ధారించుకున్న తర్వాతనే ఎన్యూమరేటర్స్ సమక్షంలో డాటా ఎంట్రీ చేపట్టాలని తెలిపారు. అనంతరం ఆయన గూడూరు గ్రామ పంచాయతీని సందర్శించి అక్కడ జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడి మధ్యాహ్న భోజన శుభ్రతను పరిశీలించారు. మండల పంచాయతీ అధికారికి పంచాయతీ కార్యదర్శికి పరిపాలన విధమైన సూచనలు చేశారు.

ప్రమాదవశాత్తు కిందపడి భవన నిర్మాణ కార్మికుడు మృతి



- బాధిత కుటుంబానికి రూ. 6 లక్షల 50వేల పరిహారం
- ఇప్పించిన భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామ్మోహన్‌రావు

నవతెలంగాణ-రాజేంద్రనగర్

భవన నిర్మాణంలో గోడ కట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడి ఓ కార్మికుడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామానికి చెందిన మేతరి నరసింహులు భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నాడు. రోజు మాదిరిగానే భవాని కాలనీలో ఒక భవన నిర్మాణంలో కట్టెలతో గోడ వేస్తున్నాడు. అయితే ప్రమాదవశాత్తు కాలుజారి నరసింహ పైనుంచి కింద పడిపోయాడు. అతని తలకి బలమైన గాయాలు కావడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న భవన నిర్మాణ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామ్మోహన్ రావు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం చనిపోయిన కార్మికుడికి నష్టపరిహారం ఇవ్వాలని ఇంటి యజమానితో చర్చలు జరిపారు. సుదీర్ఘ చర్చల అనంతరం కార్మికుని కుటుంబానికి ఆరు లక్షల 50 వేల రూపాయలు నష్టం పరిహారం ఇవ్వడానికి ఇంటి యజమాని ఒప్పుకున్నారని రామ్మోహన్ రావు తెలిపారు. మొదటగా అంత్యక్రియల కోసం కొంత నగదును ఇచ్చారు. మిగతా డబ్బులు రెండు రోజుల్లో ఇస్తామని ఇంటి యజమాని ఒప్పుకున్నారని ఆయన చెప్పారు. ఈ చర్చల్లో సీఐటీయూ రాజేంద్రనగర్ మండల కన్వీనర్ రుద్రకుమార్, భవన నిర్మాణ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కురుమయ్య, స్వామి, జూట్యార్ మన్యం, రంగస్వామి, కప్పేట రాజు, మల్లేష్, చంద్రశేఖర్, దేవేందర్, రవి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మోహద్ కుటుంబానికి రూ.30లక్షల పరిహారం ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మహిపాల్



నవతెలంగాణ-పరిగి

పవన్ ప్లైవుడ్ కంపెనీలో చనిపోయిన మోహద్ కుటుంబానికి రూ.30లక్షల పరిహారం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.మహిపాల్ డిమాండ్ చేశారు. బుధవారం పరిగి మండల పరిధిలోని మదారం గ్రామం దగ్గర ఉన్న పవన్ ప్లైవుడ్ కంపెనీనిలో సీఐటీయూ నాయకులు పర్యటించారు. అనుమానాస్పదంగా చనిపోయిన మోహద్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహిపాల్, పి.రామకృష్ణ మాట్లాడుతూ పరిగి మండల పరిధిలోని మదారం గ్రామ శివారులో ఉన్న పవన్ ప్లైవుడ్ కంపెనీలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన 80మంది వలస కార్మికులు 1999 నుంచి పనిచేస్తున్నారన్నారు. కంపెనీలో లేబర్ యాక్ట్ చట్టాలు అమలు చేయడం లేదన్నారు. కార్మికులు 12గంటల నుంచి 36 గంటల వరకు డ్యూటీలు చేస్తున్నారన్నారు. కార్మికులకు కనీస వసతులు లేవన్నారు. పరిసరాలన్నీ చెత్తాచెదరంతో అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. పని ప్రదేశంలో కనీస ప్రమాణాలు పాటించడం లేదన్నారు. కార్మికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదనీ, కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం లేదన్నారు. జిల్లా లేబర్ అధికారులు వెంటనే స్పందించి కంపెనీలో పర్యటించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




సిబ్బంది జాగ్రత్తలు పాటించాలి

- రాజేంద్రనగర్ డీఎస్పీ శ్రీనివాస్
- శంకర్‌పల్లి పీఎస్ తనిఖీ



నవతెలంగాణ-శంకర్‌పల్లి

పోలీసుస్టేషన్‌లో సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని రాజేంద్రనగర్ డీఎస్పీ శ్రీనివాస్ సూచించారు. బుధవారం శంకర్‌పల్లి పీఎస్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. పీఎస్ మెయింటినెన్స్ ఎలా ఉందని సీఐని అడిగి తెలుసుకున్నారు. వాహనాల రికార్డులను కూడా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఆయన వెంట నార్సింగ్ ఏసీపీ రమణగౌడ్, శంకర్‌పల్లి సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ సత్య నారాయణ, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-కందుకూరు

మండలంలో రాచులూరు, లేమూరు ఫీడర్లలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వేణుగోపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లేమూరు, రాచులూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో చెట్ల తొలగింపు పనులు కొనసాగుతున్నందున గూడూరు, కటికపల్లి, అన్నోజిగూడ, సరస్వతి గూడ, బైరాగి గూడ, నిషిత ఇంజనీరింగ్ కళాశాల, ప్రాంతాలలో గురువారం ఉదయం 9:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు. ప్రజలు సహకరించాలని వారు కోరారు.

వివాహ వేడుకల్లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ

నవతెలంగాణ-మహేశ్వరం



శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలో జీఎంఆర్ ఎరినాలో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సోదరుడు జగదీశ్వర్ రెడ్డి, కూతురు వివాహ మహోత్సవంలో మందకృష్ణ మాదిగ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు సోమశేఖర్ మాదిగ, ఎమ్మెస్ పి నాయకులు మద్దిలేటి మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులురావు గళ్ళబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహా మాదిగ, శంకర్‌రావు మాదిగ, బక్కని రవి మాదిగ, రమేష్ మాదిగ ఎర్ర కృష్ణ మాదిగ నవీన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

మనుషులపై, పశువులపై కొండముచ్చుల దాడి

- కొండముచ్చులను తరలించాలని ఫారెస్ట్ రేంజ్ అధికారికి మెమోరాండం

నవతెలంగాణ-కొడంగల్

మండలం రుద్రారం గ్రామంలో కొండముచ్చులు వారం రోజులుగా గ్రామంలో మనుషులపై, పశువుల పై దాడి చేస్తున్నాయని వాటిని ఇతర ప్రాంతాలకు తరలించాలని రుద్రారం గ్రామానికి చెందిన రైతులు ఫారెస్ట్ రేంజ్ అధికారికి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామంలో కొండముచ్చులతో భయం భయంగా బతకవలసిన పరిస్థితి ఏర్పడిందని పిల్లలపై దాడి చేస్తే పరిస్థితి ఏమిటని భయపడుతున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు కొండముచ్చులను గ్రామం నుండి తరలించే విధంగా చూడాలని కోరారు.

అపోలో ఫార్మసీలో ఉద్యోగాలకు దరఖాస్తులు

- జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం, ఐటీఐ క్యాంపస్ వికారాబాద్ నవంబర్ '29 శుక్రవారం' ఉదయం 10:30 గంటలకు 'జాబ్ మేళా'ను నిర్వహిస్తున్నట్లు షేక్అబ్దుస్ సుభాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీలో సుమారు 50 పోస్టులు ఉన్నాయని వీటికి 10వ తరగతి, ఇంటర్ డిగ్రీ, బి-ఫార్మా డి-ఫార్మ్ ఎం-ఫార్మసీ విద్యా అర్హత ఉండాలని తెలిపారు ఉద్యోగాలు వికారాబాద్, మోమిన్‌పేట్‌లోని ప్రఖ్యాత ప్రయివేటు పరిశ్రమల యజమాన్యం తమ పరిశ్రమలకు అవసరమగు సిబ్బందిని ఈ జాబ్ మేళా ద్వారా ఎంపిక చేసుకుంటారని తెలిపారు. అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు జాబ్‌మేళా నిర్వాహకుడు మియాసాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.

దేశంలోనే రికార్డ్ స్థాయిలో వరి ధాన్యం దిగుబడి

- అనిల్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

దేశంలోనే రికార్డు స్థాయిలో తెలంగాణలో ధాన్యం దిగుబడి అయిందని శేరిలిం గంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ యువ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 66 లక్షల ఎకరాలలో వరి సాగు అవుతుందని, 1.53 కోట్ల టన్నులు ధాన్యం దిగుబడి. 21.70 లక్షల టన్నులకు పైగా ప్రభుత్వం కొనుగోలు చేసిందని తెలిపారు. ప్రభుత్వం 16 లక్షల టన్నుల దొడ్డు రకం. 5.67 లక్షల టన్నుల సన్నరకం ధాన్యం కొనుగోలు ఇప్పటి వరకు రూ. 5000 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు రూ. 2,700 కోట్లు రైతులకు నగదు చెల్లింపు చేసిందని తెలిపారు. గత వానాకాలం కంటే 2.447 ఎక్కువ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, జనవరి 10 వరకు కొనసా గానున్న ధాన్యం కొనుగోళ్లు పేదలకు త్వరలో తెల్లరేషన్ కార్డులు, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు.

డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జనను జయప్రదం చేయండి

- మాలల ఐక్యవేదిక నియోజకవర్గ కన్వీనర్ లకుమల్ల మారయ్య



నవతెలంగాణ-యాచారం

డిసెంబరు 1వ తేదీన హైదరాబాద్‌లో జరిగే మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ మాలల ఐక్యవేదిక కన్వీనర్ లకుమల్ల మారయ్య కోరారు. బుధవారం మండల పరిధిలోని చౌదర్‌పల్లిలో కాశమల్ల యాదయ్య అధ్యక్షతన మాలల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో మాలల ఆత్మ గౌరవ సభ ఉంటుందని ఈ సభను దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మాలలు హాజరుకావాలని చెప్పారు. మాలలకు రావలసిన రిజర్వేషన్ల వాటాను ఈ సభ ద్వారా తేల్చుకుంటామన్నారు. మాలలంతా పాల్గొని సభను జయప్రదం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు చిక్కుడు గుండాలు, కో కన్వీనర్ హనుమాన్ల కృష్ణయ్య, నాయకులు రాములు, బాలచందర్, ధనరాజ్, సహకార సంఘం డైరెక్టర్లు స్వరూప, శశికళ, వివిధ గ్రామాలకు చెందిన మాలలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

- ఎంపీడీవో శైలజ రెడ్డి



నవతెలంగాణ-మహేశ్వరం

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీవో శైలజా రెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్న తీరును పరిశీలించారు. హాస్టల్లో వంటగది, కూరగాయలను, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మెనూ ప్రకారం విద్యార్థులకు సక్రమంగా భోజనాన్ని అందించాలన్నారు. భోజనం విషయంలో ఎలాంటి అలసత్వం వహించిన కఠిన చర్యలు ఉంటాయన్నారు. విద్యార్థులను శీలించి 73 మంది విద్యార్థులు ఎందుకు గైర్హాజర్ అయ్యారని ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. కార్యక్రమంలో ఏపీఎం సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.



అర్హులకు డబుల్ బెడ్రూంలు ఇవ్వాలి

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు
- సీపీఐ శేర్లింగంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కి వినతి పత్రం



నవతెలంగాణ-మియాపూర్

శేర్లింగంపల్లి మండల పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు అన్నారు. సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్రూం ఇస్తామని ఇప్పటివరకూ ఎవరికీ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరుతో డబుల్ బెడ్రూ రూం ఇస్తామని ఎలక్షన్లో హామీ ఇచ్చిందని ప్రభు త్వం ఏర్పడి 10 నెలలు గడుస్తున్నా ఎవరికీ ఇండ్లు ఇవ్వలే దన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గంలో ఇల్లు లేని నిరు పేదల 1200 మంది పేర్ల జాబితాతో కూడిన లిస్టును కలెక్టర్, నియోజకవర్గ ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటిదాకా ప్రయోజనం లేదని తెలిపారు. రంగారెడ్డి జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు శేర్లింగంపల్లి మండల కార్యదర్శి టి.రామకృష్ణ మాట్లాడుతూ..తక్షణమే వీరికి ఇల్లు మంజూరు చేయకపోతే శేర్లింగంపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట వంటావార్పు కార్యక్రమాన్ని చేపడతామని ఇండ్లు ఇచ్చేవరకూ పోరాడుతూనే ఉంటామన్నారు. డబుల్ బెడ్రూం ఇవ్వని పరిస్థితి ఉంటే ప్రభుత్వ భూమిలో భూ పోరాటానికి సిద్ధం అవ్వాలని కార్యకర్తలను కోరారు. కార్యక్రమంల సీపీఐ జిల్లా సమితి సభ్యులు కే చందు యాదవ్, దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా కార్యదర్శి కె.వెంకటస్వామి. కే.సుధాకర్ ప్రజానాట్యమం డలి, జెట్టి శ్రీనివాస్, ఎస్ కొండలయ్య, ఎం వెంకటేష్, కె శివకుమార్, బి.నారాయణ, కృష్ణ, చంద్రమ్మ, కే.లక్ష్మి పాల్గొన్నారు.

హామీలను అమలు చేయని ప్రభుత్వం



- మహేశ్వరం మార్కెటింగ్ మాజీ చైర్మెన్ సురసాని సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-కందుకూరు

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మాటల గారడీ తప్ప, అభివృద్ధి చేసింది ఏదీ లేదని మహేశ్వరం మార్కెటింగ్ మాజీ చైర్మెన్ సురసాని సురేందర్ రెడ్డి ఆరోపించారు. బుధవారం కందుకూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి అమలు కాని హామీలను ఇచ్చి అమలు చేయకపోవడంతో ప్రజలలో అసంతృప్తి వచ్చిందన్నారు. కల్యాణ లక్ష్మి, తుల బంగారం, రైతు బంధు, పింఛన్లు, మహిళలకు రూ. 2,500 ఇస్తామన్నారు. విద్యార్థులకు స్కూటీ అందజేస్తామని చెప్పారు. ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. సన్న వరి ధాన్యం రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలంటే భయపడుతున్నారని, ప్రయివేటు వారికి అనుకుంటున్నారని గుర్తు చేశారు. 11 నెలల్లోనే ఇంత వ్యతిరేకత వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మాత్రమే అన్నారు. రోజురోజుకూ ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం లేకుండా పోతుందన్నారు. ఇప్పటికైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సామ ప్రకాష్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, లక్ష్మణ్ చారి, పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి



- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి

నవతెలంగాణ-మొయినాబాద్

భవన నిర్మాణ రంగ కార్మికుల అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి అన్నారు. అజీజ్‌నగర్ గేటు లేబర్‌అడ్డ దగ్గర భవన నిర్మాణ రంగ కార్మికుల సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే.రామస్వామి హాజరై మాట్లాడుతూ.. భవన నిర్మాణ రంగ కార్మికుల అడ్డాల దగ్గర ప్రభుత్వం చొరవ చూపి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. తాగునీటి సౌకర్యం మొబైల్ టాయిలెట్స్ షెల్టర్స్ రూ.5లకే భోజనం వంటి సదుపాయాలను ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా 100 మంది బీఓసీ కార్మికులకు సభ్యత్వ నమోదు రసీదులను అందజేశారన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల ఇన్‌చార్జి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ బీఓసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ సీపీఐ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ ఏఐటీ యూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు దప్పు శివయ్య బీఓసీ జిల్లా ఉపాధ్యక్షుడు బోనాల శంకర్ దర్శన్ రాజు మల్లేష్ కేశవులు నర్సింలు యాదమ్మ జ్యోతి కళ కార్మికులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- మాజీ ఉపసర్పంచ్ దారెడ్డి అంజన్ రెడ్డి



నవతెలంగాణ-ఆమనగల్లు

అనారోగ్యంతో బాధపడుతున్న వారు సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని పోలేపల్లి మాజీ ఉపసర్పంచ్‌దారెడ్డి అంజన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన వరికుప్పల సత్యానారాయణ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్‌లోని ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందాడు. ఈ మేరకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.14 వేల చెక్కును బుధవారం అంజన్‌రెడ్డి స్థానిక నాయకులు శేఖర్‌గౌడ్‌తో కలిసి లబ్దిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ వర్తించని అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పౌల్ట్రీ ఇండియా 2024లో ఇండియన్ పౌల్ట్రీ అలయన్స్‌ను ప్రారంభించిన అల్లానా గ్రూప్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

150 సంవత్సరాలకు పైగా వారసత్వముతో వ్యవసాయ-ఉత్పత్తులలో ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన అల్లానా గ్రూప్ బుధవారం పౌల్ట్రీ ఇండియా 2024 లో ఇండియన్ పౌల్ట్రీ అలయన్స్‌ను ప్రారంభించింది. ఈ వ్యూహాత్మక ప్రయత్నము భారతదేశపు అభివృద్ధి చెందుతున్న పౌల్ట్రీ రంగంలోకి గ్రూప్‌విస్తరణను సూచిస్తుంది. పూర్తిగా ఏకీకృతం చేయబడిన కార్యకలాపాలు ఆధునిక ప్రాసెసింగ్ సాంకేతికతల ద్వారా పౌల్ట్రీ ఉత్పత్తి వినియోగములో విప్లవాన్ని తీసుకొనిరావడం దీని లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఇండియన్ పౌల్ట్రీ అలయన్స్ లో బ్రీడర్ ఫార్మ్స్, హ్యాచరీస్, ఫీడ్ ప్లాంట్స్, బ్రా యిలర్ కాంట్రాక్ట్ ఫార్మింగ్, విలువ-ఆధారిత ఉత్పత్తులు రెండరింగ్ మొక్కలతో సహా ఎండ్-టు-ఎండ్ కార్యకలా పాలు ఉంటాయి. కాశ్మీర్, పంజాబ్, అలీఘడ్, ఉన్నావ్, కృష్ణగంజ్, ఔరంగాబాద్, బెల్గాం, జహీరాబాద్, కోయం బత్తూర్ వంటి ప్రాంతాలలో వ్యూహాత్మకంగా ఉన్న ఈ అలయన్స్ చెయిన్స్, ఆహార సేవలు, ప్రభుత్వ ఏజెన్సీలు మరియు ఈ కామర్స్ ప్లాట్ఫార్మ్ యొక్క విభిన్న అవసరాలను నెరవేర్చుటకు సిద్ధం అయింది.ప్రీమియం చిక్ ఫీడ్, క్వాలిటి అనిమల్ ఫీడ్స్ కస్తూరి పౌల్ట్రి ఛాత ఫుడ్స్ వంటి పరిశ్రమ నేతలతో ఈ అలయన్స్ బలోపేతం చేయబడింది. ఉత్పత్తిదారులు వినియోగదారు ఇద్దరికి ప్రయోజనం అందిస్తుంది. ఇండియన్ పౌల్ట్రి అలయన్స్ ప్రారంభము ఆవిష్కరణ నాణ్యత అల్లన గ్రూప్ ప్రయాణములో ఒక సాహసోపేతమైన చర్యను సూచిస్తూ, ఏకీకృత, స్థిరమైన వినియోగదారు-కేంద్రక వైఖరితో భారతదేశపు పౌల్ట్రి పరిశ్రమలో పరివర్తన తెచ్చే వాగ్దానం చేస్తుందని తెలిపారు.

విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా చూడాలి





- కలెక్టర్ ప్రతీక్ జైన్
- బాలసదనం నూతన భవన నిర్మాణ పనులను పరిశీలన

నవతెలంగాణ-పరిగి

బాలసదనంలో ఉండే విద్యార్థులకు ఏ ఇబ్బందీ కలుగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. పరిగి పట్టణ కేంద్రంలోని బాల సదనంలో శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను బుధవారం కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు.అక్కడున్న సమస్యలపై సిబంధిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బాలసదనంలో ఉండే విద్యార్థులకు ఏ ఇబ్బందీ కలుగకుండా చూడాలన్నారు. త్వరితగతిన పనులు పూర్తి అయ్యేటట్లు చూడాలని శిశుసంక్షేమ అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ సారైనా మార్కెట్ కుర్చీ యాచారంకు దక్కేనా..?

- కుర్చీ కోసం ఆశావహుల ఎదురుచూపులు
- చైర్మెన్ పదవి కోసం పోటీ పడుతున్న రాచర్ల వెంకటేశ్వర్లు
- ఒక్కసారి సర్పంచ్, రెండుసార్లు ఎంపీపీగా గెలిచిన నాయకుడు
- కాంగ్రెస్‌లో నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన ప్రజా నాయకుడు
- ఎన్ని అవకాశాలు వచ్చినా పార్టీని వదలని విక్రమార్కుడు
- మండలంలోనే బలమైన బీసీ నేత
- ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి రాచర్లకు ఇవ్వాలని స్థానికుల డిమాండ్



నవతెలంగాణ-యాచారం

ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి ఎవరిని వరించనుందోనని యాచారం మండల ప్రజల్లో జోరుగా చర్చ జరుగుతుంది. అయితే రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడడంతో అప్పటి నుంచి మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి కుర్చీ కొన్ని నెలలుగా ఖాళీగా ఉంది. ఈ సారైనా మండలానికి చైర్మెన్ పదవి దక్కుతుందా.. లేదా.. అన్న సందేహం ప్రజల్లో ఉంది. ఇంతకుముందు 3 పర్యాయాలుగా ఎమ్మెల్యేగా ఉన్న మంచి రెడ్డి కిషన్ రెడ్డి హయాంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి మాత్రం ఇబ్రహీం పట్నం, మంచాల మండ లాలకు చెందిన వారికే వచ్చింది. అంతకు ముందు కాలంలో కూడా ఇబ్రహీంపట్నం ప్రాంతానికి చెందిన వ్యక్తులకే మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి వచ్చి నట్లు స్థానికులు తెలిపారు. ఈసారి మాత్రం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాచర్ల వెంకటేశ్వర్లు చైర్మెన్ పదవి కోసం పోటీ పడుతున్నట్లు స్థానికంగా తెలుస్తుంది. రా చర్ల వెంకటేశ్వర్లు 1994-2001 సంవత్సరంలో నందివ నపర్తి సర్పంచిగా, 2001-2011 వరకు యాచారం మండల రెండుసార్లు ఎంపీపీగా పనిచేసిన అపార రాజ కీయ అనుభవం ఉంది. అంతేకాకుండా కాంగ్రెస్ మండ ల అధ్యక్షునిగా, జిల్లా పార్టీ జనరల్ సెక్రెటరీగా, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా, రాష్ట్ర కాంగ్రెస్ కార్య దర్శిగా గతంలో రాచర్ల కాంగ్రెస్‌లో సేవలందించారు. అప్పట్నుంచి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవలం దిస్తూ వచ్చారు. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు అహర్నిశలు కృషి చేశారని పార్టీకి చెందిన పలువురు తెలిపారు. ఎంతో రాజకీయ అనుభవం ఉన్న యాచారం మండలంలోనే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, బలమైన బీసీ నేత రాచర్ల వెంకటేశ్వర్లుకు ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ ఇవ్వాలని స్థానిక ప్రజలు, కార్యకర్తలు, నాయకులు కోరుతున్నారు. ఈ సారైనా మండలానికి ఇబ్రహీం పట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి దక్కేలా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కృషి చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఆరోగ్య వారధులు ఆశా కార్యకర్తలు



- ఎంపీడీవో శ్రీకాంత్, తహసీల్దార్ నాగార్జున
- ఆయుష్‌పై శిక్షణా కార్యక్రమం
- గర్భిణులు, బాలింతలకు అవగాహన
- పుట్టిన బిడ్డల శ్రేయస్సుకు సూచనలు

నవతెలంగాణ-తలకొండపల్లి

ఆశా కార్యకర్తలు ఆరోగ్య వారధులు అని ఎంపీడీవో శ్రీకాంత్, తహసీల్దార్ నాగార్జున అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని వైద్యాధికారులు, ఎంపీడీఓ, తహసీల్దార్ ఆధ్వర్యంలో ఏఎన్ఎంఎస్, ఆశలు, అంగన్‌వాడీ వైద్య సిబ్బంది ఆరోగ్య కార్యక్రమాలు సమీక్ష, పిల్లల టీకాల సర్వే, టీబి సర్వే, మాత శిశు సేవల అంశాలు రివ్యూ జరిపి శిక్షణా సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. అజెండాను ఆశాకార్య కర్తల కు, వైద్య సిబ్బందికి, అంగన్‌వాడీ కార్యకర్తలకు తెలిపా రు. ఈ సందర్భంగా ఎంపీడీవో, తహసీల్దార్ మాట్లా డుతూ..మండల కేంద్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య వివరాలు తెలుసుకొని, ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సమాచారం అందించాలన్నారు. శిశువుల పెరుగుదల, ఆరోగ్య అభివృద్ధి, వారికి సంక్రమించే న్యూమోనియా నియంత్రణ, ఆరోగ్యం పట్ల పలు విషయాలు తెలిపారు. ఎర్లీ డయాగ్నోసిస్‌లో భాగంగా నీచ్యాయ్ కిట్స్ ఉపయోగించి నాణ్యమైన రిపోర్ట్ సకాలంలో పీహెచ్‌సీ అందజేయాలనియు, ఈ-ఆశా ఆప్‌ను వినియోగించి అ ర్హులైన దంపతులను గణనచేయాలని, గర్భవతులకు ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రల పంపిణీ గూర్చి, విటమిన్ ఎ అడ్మినిస్ట్రేషన్ గూర్చి తెలిపారు. గర్భిణులకు మందులు అందించడం, ప్రభుత్వ వైద్యశాలల్లో డెలివరీలు అయ్యేలా చూడడం, పిల్లలకు టీకాలు వేయించడం. తద్వారా మాతా శిశు మరణాలు తగ్గించడం ఆశా కార్యక ర్తల ప్రధాన విధులన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు సైదమ్మ, కల్పన, సీహెచ్ఓ చిట్టి బాబు, హెచ్ఈఓ అంజనేయులు, హెచ్ఏ మల్లయ్య, రాంచంద్రయ్య, ఏఎన్ఎంఎస్, ఆశలు, అంగన్‌వాడీ వైద్య సిబ్బంది, అధికారులు తదితరులున్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టిన జినుకుంట్ల భాస్కర్



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలోని బండల గడ్డ ఆంజనేయస్వామి దేవాలయానికి వెళ్లడానికి దారి సరిగ్గా లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జినుకుంట్ల భాస్కర్ గట్టుఇప్పలపల్లి రోడ్డుకు బుధవారం 16 ట్రిప్పుల మొరంతో రోడ్డు మార్గాన్ని బాగు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయం ఎప్పుడు పూజలతో అలంకరణతో ఉండాలని ఉద్దేశంతో రోడ్డుపై నుంచి గుడి వరకు సుమారు రూ.30 వేలతో లైట్లు వేయించారని తెలి పారు. అలాగే గుడికి పేయింట్ వేయించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మనకు ఉన్న దాంట్లో ఎంతో కొంత సమాజానికి మేలు చేస్తే భగవంతుడు మనకు నుంచి చేస్తాడని తెలిపారు. సమాజానికి ఏదో కొంత చేసేలా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తెలిపారు.

అయిళ్ళను ఆత్మీయంగా పలకరించిన సీఎం



నవతెలంగాణ-ఆమనగల్

టీపీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆత్మీయంగా పలకరించారు. బుధవారం జరిగిన సీఎం సోదరుడు జగదీశ్వర్‌రెడ్డి కూతురి వివాహ వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్‌ను దగ్గరకు పిలిచి ఆత్మీయంగా పలకరించి క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నట్టు శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు.

దోమలో మెడికల్ షాప్ ప్రారంభం

- 24/7 అందుబాటులో ఉండాలి
- దోమ మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి



నవతెలంగాణ-దోమ

రోగులకు వైద్యులు అందుబాటులోనే మెడికల్ దుకాణాలు ఉంటే చికిత్సకు వచ్చే వారికి అనుకూలంగా ఉంటుందని దోమ మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం దోమ మండల కేంద్రంలోని ఆటో స్టాండ్ దగ్గర దుకాణాల సముదాయంలో ఉన్న ఆర్‌ఎంపీ వైద్యులు భాగ్యలక్ష్మి ప్రథమ చికిత్స కేంద్రంలో సంతోష్ మెడికల్ షాప్‌ను నూతనంగా ప్రారంభించారు. పూజ కార్యక్రమంలో స్థానికులతో కలిసి వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, నరేందర్‌రెడ్డి, వేణు, విష్ణు, అర్చకులు శేషాద్రి పంతులు తదితరులు పాల్గొన్నారు.



దీప దాస్ మున్షిని సన్మానించిన యాట

నవతెలంగాణ-ఆమనగల్

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీప దాస్ మున్షిని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న దీప దాస్ మున్షిని కలిసి పూల బోకేలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించినట్టు యాట తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆమె సూచించినట్టు యాట నర్సింహ పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వంశీకృష్ణను కలిసిన ఏఎంసీ చైర్‌పర్సన్ యాట గీత నర్సింహ ముదిరాజ్

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీత నర్సింహ ముదిరాజ్ బుధవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వంశీకృష్ణకు పూలబోకేలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకపోవాలని ఎమ్మెల్యే సూచించినట్టు చైర్‌పర్సన్ యాట గీత నర్సింహ ముదిరాజ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఈక్రమంలో ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధిగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపు ఇచ్చినట్టు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కడ్తాల్ మండలంలోని మక్తమాధారం గ్రామంలో జరిగిన అయ్యప్ప స్వాముల మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక అయ్యప్ప స్వాములు అందరు పాల్గొన్నారు.

దుప్పట్లు, బెడ్ షీట్లు అమ్ముతున్న ముఠాతో జాగ్రత్త

- కొత్తూరు సీఐ నరసింహారావు

నవతెలంగాణ-కొత్తూరు



తక్కువ ధరకే దుప్పట్లు, బెడ్ షీట్లు, మహిళల సూట్లు అమ్ముతున్న ముఠా వీధుల్లో తిరిగితే వారితో జాగ్రత్తగా ఉండాలని కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరసింహారావు సూచించారు. ప్రజలను చైతన్య పరిచేందుకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బీదర్, గుల్బర్గాకు చెందిన గ్యాంగ్ స్టార్లు మధ్యాహ్న సమయంలో దుప్పట్లు ఇతర దుస్తులు చౌకైన ధరలకు విక్రయిస్తామనే నెపంతో వీధుల్లో తిరుగుతున్నారని పేర్కొన్నారు. వారంతా వీధుల్లో తిరుగుతూ రెక్కీ నిర్వహించి, దొంగతనం చేయడానికి అనువైన ఇండ్లను గుర్తించి లోపలికి ప్రవేశించి దోచుకుంటారని వివరించారు. వీధుల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న అటువంటి వారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఏమాత్రం అనుమానం కలిగిన పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.



భోజనం తయారీలో నాణ్యత పాటించాలి

- ఎంపీడీఓ ఉషశ్రీ

నవతెలంగాణ-కొడంగల్

మధ్యాహ్న భోజనం తయారీలో నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంపీడీఓ ఉషశ్రీ అన్నారు. కొడంగల్ మండలం హస్నాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భోజనం తయారు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు నిర్వాహకులు తీసుకోవాలని సూచించారు. మెనూ ప్రకారం రుచికరంగా భోజనం తయారు చేయాలని చెప్పారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. నాణ్యత ప్రమాణాలను తప్ప కుండా పాటిస్తూ పప్పు, కూరగాయలు, ఆకుకూరలను పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కలకొండ వెంచర్‌లో కుంట ఆక్రమణ





- కుంటను ధ్వంసం చేసి ప్లాట్లు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మాడ్గుల

పాలక ప్రభుత్వాలు భూగర్భ జలాల పెంపు కోసం కోట్ల రూపాయలు ధనం వెచ్చించి సాగునీటి వనరులు నిర్మిస్తుంటే కొంతమంది సంబంధిత అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా కుంటలు, చెక్ డ్యాములు రియాల్టర్ల ఆక్రమణతో అన్యాక్రాంతమవుతున్న పట్టించుకోకపోవడంతో తీవ్ర విమర్శలకు తావిస్తోంది. వివరాల్లోనికి వెళ్లితే మాడ్గుల మండలంలోని కలకొండ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్లు 210, 211, 212, 219, 220, 221, 222లలో సుమారు 30 ఎకరాలలో ఆమనగల్-చారగొండ ప్రధాన రహదారి పక్కన రియాల్టర్లు మౌంట్ క్రాఫ్ పేరిట వెంచర్ ఏర్పాటు చేశారు. ఈ వెంచర్ అనుకుని ఉన్న ఎర్రకుంట చెరువు కట్టను వెంచర్ నిర్వాహకులు పూర్తిగా ధ్వంసం చేసి వెంచర్ డెవలప్‌మెంట్ పనులు చేస్తున్నారు. ఎర్రకుంట చెరువు అలుగుకు ఇరువైపులా వెంచర్ యాజమాన్యం ఫెన్సింగ్ చేసి వెంచర్‌లో కలుపుకున్నారు. చెరువు అలుగుకు అతి సమీపంలో ప్లాట్లు చేసి హద్దురాళ్ళు పాతినప్పటికీ మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు తమకేమి సంబంధం లేదు అన్నట్టు వ్యవహరిస్తున్నారు. వెంచర్ ఏర్పాటులో ఎర్రకుంట కట్ట ధ్వంసం చేసిన విషయం స్థానికులు మైనర్ ఇరిగేషన్ అధికారులకు తెలిపినప్పటికీ వారు అటువైపు తొంగి చూసిన పాపాన పోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా ఆమనగల్-చారగొండ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఈ మౌంట్ క్రాపు వెంచర్ ముఖద్వారం సర్వేనెంబర్ 230లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్రహరీ గోడలు నిర్మించినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎర్రకుంట చెరువు కట్టను పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని అదేవిధంగా ప్రభుత్వ భూమి ఆక్రమణపై రెవిన్యూ అధికారులు స్పందించవలసిన అవసరం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎర్రకుంట సందర్శించి పరిశీలిస్తాం

మండలంలో ఇటీవలే అధికార బాధ్యతలు తీసుకున్నాను. ఎర్రకుంట కట్ట ధ్వంసం విషయం మా దృష్టికి రాలేదు. ఉన్నతాధికారులను అడిగి ఎర్రకుంటను సందర్శించి పరిశీలిస్తాం.

మహేష్, మైనర్ ఇరిగేషన్ ఏఈ, మాడుగుల





మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలుపరచాలి

- తహసీల్దార్ విజయ్ కుమార్

నవతెలంగాణ-కొడంగల్

పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకంను పకడ్బందీగా అమలు చేయాలని తహసీల్దార్ విజయ్ కుమార్ అన్నారు. బుధవారం కొడంగల్ మండలం అప్పాయిపల్లి గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్, ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజన పథకంలో వండిన వంటను పరిశీలించారు. మంచిగా ఉన్నాయని, రోజు ఇదే విధంగా ఉండాలని సంబంధిత అధికారులకు తెలిపారు. విద్యార్థులతో కలిసి మండల తహసీల్దార్ విజయ్‌కుమార్ కలిసి మధ్యాహ్నం చేశారు. భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహారం విషయంలో శుభ్రత పాటించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పర్యవేక్షణ చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలను తప్పకుండా పాటిస్తూ పప్పు, కూరగాయలు, ఆకుకూరలను పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ హైజాక్, ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలి

- సీఐటీయూ మండల కన్వీనర్ చందు నాయక్
- నేటి నుంచి 29 వరకూ మండల సెంటర్‌లో ధర్నాలు
- ఎంఈఓ ఆఫీసులో వినతి పత్రం అందజేసిన కార్మికులు

నవతెలంగాణ-యాచారం



రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ చందు నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం యాచారం మండల కేంద్రంలో ఉన్న ఎంఈఓ కార్యాలయంలో నేటి నుంచి 29 తేదీ వరకూ జరిగే ధర్నా గురించి మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నాకు అధికారులు సహకరించాలని కోరారు. బిల్లులు రాక కార్మికులంతా అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వారికి ఇచ్చే బిల్లులు, వేతనాలు సమయానికి రాకపోవడంతో కార్మికుల కుటుంబ పరిస్థితి భారంగా మారిందని చెప్పారు. ప్రభుత్వం ఆ బిల్లులను విడుదల చేసే వరకు కార్మికులతో కలిసి ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం పథకం యూనియన్ మండల అధ్యక్షుడు నరేందర్, కార్యదర్శి పద్మ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి మెరుగైన బోధన అందివ్వాలి

- మండల విద్యాధికారి వెంకట్


నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని కొత్తపల్లి, గుండాల తండా దాదాపూర్ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాధికారి వెంకట్ సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో శుభ్రంగా వడ్డించాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో పాటుగా కలిసి భోజనం చేశారు. విద్యార్థుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి మెరుగైన బోధన అందివాలని సూచించారు. అంకిత స్వచ్ఛంద సంస్థ సహకారంతో విద్యార్థులకు బ్యాగులు టైలు బెల్టులు ఐడీ కార్డులు అంకిత స్వచ్ఛంద సంస్థడిస్టిక్ కోఆర్డినేటర్ మంగలి ప్రకాష్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో దాదాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, పంచాయతీ సెక్రెటరీ మొగులయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ సిఆర్పీ రఘు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయంగా అభివృద్ధి చెందాలి

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నవతెలంగాణ-షాద్‌నగర్



యువత స్వయంగా అభివృద్ధి చెందాలని, వ్యాపారం చేస్తూ తోటివారికి ఉపాధి కల్పించాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడ సమీపంలో దక్కన్ చాయ్ టీ టైంను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. దక్కన్ చాయ్ టీ టైం నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత వ్యాపారం వలన అభివృద్ధి చెందవచ్చుని, స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యం లభిస్తుందని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలపైన యువత ఆధార పడకుండా స్వశక్తితో ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కొందుటి నరేందర్, దేవేందర్ యాదవ్, ఎమ్మె సత్యనారాయణ ఈట గణేష్ తదితరులు పాల్గొన్నారు.



మహాపడి పూజ కార్యక్రమానికి ఆహ్వానం

నవతెలంగాణ-కందుకూరు

డిసెంబర్ 1న కందుకూరు మండల పరిధిలోని రాచులూరు గ్రామంలో బేతు రాఘవేందర్ రెడ్డి గురుస్వామి 18వ మెట్టు అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొనాలని బుధవారం బీఆర్ఎస్ మండల్ యూత్ అధ్యక్షులు తాళ్ల కార్తిక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, తదితరులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి , ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిలను వారి వారి నివాసాలల్లో కలిసి ఆహ్వానించారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో స్వాములు బేతు రాంరెడ్డి, రవి కిరణ్, అఖిల్‌రెడ్డి, విశ్వత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీఓ, తహసీల్దార్

నవతెలంగాణ-దోమ

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని ఎంపీడీవో మహేష్ బాబు, తహసీల్దార్ పోరుషోత్తం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం దోమ మండలంలోని ప్రతి పాఠశాలలను మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం పిల్లలకు అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలన నిమిత్తం మండల ఫుడ్ కమిటీలో తహసీల్దార్ ఎంపీడీఓ, ఎంఈఓ త్రిసభ్య కమిటీగా వ్యవహరించాలని సూచించారు. అందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సరఫరా అయిన బియ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నరసింహులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీవిద్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

దీక్షా దివాస్‌ను విజయవంతం చేద్దాం

- 29న శంషాబాద్‌లో దీక్ష దివాస్
- హాజరు కానున్న ముఖ్య నాయకులు
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ

నవతెలంగాణ-కొత్తూరు



తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో 2009 నవంబర్ 29న కేసీఆర్ ప్రారంభించిన దీక్ష దివాస్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఈ నెల 29న శంషాబాద్‌లో జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ జిల్లా దీక్ష దివాస్ కార్యక్రమం శంషాబాద్‌లో ఈ నెల 29న జరుగుతుందని అన్నారు. ఈ సమావేశానికి పలువురు రాష్ట్ర నాయకులు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు తదితరులు హాజరవుతారని అన్నారు. తెలంగాణ సాధనకై తన ప్రాణాలను ఫణంగా పెట్టి కేసీఆర్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ చేసిన పోరాటాలను దీక్ష దివాస్ కార్యక్రమంలో నెమరు వేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ప్రజా ప్రతినిధులు, పీఏసీఎస్ చైర్మెన్లు, డైరెక్టర్లు, బీఆర్ఎస్ మండల కమిటీ నాయకులు, అనుబంధ సంఘాల కమిటీల నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.



విద్యార్థులకు బహుమతుల ప్రదానం

- ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు
- ఎంపీడీఓ మహేష్‌బాబు

నవతెలంగాణ-దోమ

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు కేజీబీవీ విద్యార్థినిలకు రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన ఉపన్యాస పోటీలో మొదటి, రెండవ, మూడవ బహుమతులు గెలుపొందిన వారికి నెహ్రూ యువ కేంద్ర వికారాబాద్ వారిచే బహుమతులు అందజేసినట్టు ఎంపీడీఓ మహేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా మొదటి బహుమతిగా అనిల్ కుమార్, రెండవ బహుమతి శిరీష, మూడవ బహుమతి వైష్ణవికి వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రూపదేవి, కళాశాల సిబ్బంది రాములు, గంగం, విద్యారెడ్డి, లక్ష్మయ్య, సువర్ణ, ఈజీఎఫ్ సిబ్బంది నర్సింలు, రాములు, యాదయ్య పాల్గొన్నారు.



వివాహ వేడుకలో మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి



నవతెలంగాణ-మహేశ్వరం
తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుని కుమార్తె వివాహానికి బుధవారం మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి హాజరయ్యారు. వారితో పాటు తుమ్మలూర్ మాజీ సర్పంచ్ రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మెన్ మద్ది కరుణాకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

'పేదలకు వరం సీఎం సహాయ నిధి



'నవతెలంగాణ-నవాబుపేట్
పేదలకు వరం సీఎం సహాయనిధి అని చేవెళ్ల నియోజక వర్గ ఇన్‌చార్జి భీం భరత్ అన్నారు. మండలంలోని సీఎం సహాయక నిధికి మంజూరైన చెక్కులను లబ్దిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... బడులకు బలహీనలకు పూర్తి భరోసాను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తోందన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

మోషన్ ఎమర్జెన్సీ టీంకి సన్మానం

- బీఆర్ఎస్ నాయకుడు మారబోయిన రవి యాదవ్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి
శేరిలింగంపల్లి నియోజకవర్గం, పాపిరెడ్డి కాలనీ రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ పరిశుభ్రం చేసిన (ఎంఈటీ) మోషన్ ఎమర్జెన్సీ టీం వాళ్లను శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీదుబండ బీఆర్ఎస్ కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ మాజీ అధ్యక్షులు మారబోయిన రవి యాదవ్ సన్మానించారు. చుట్టుపక్కల పరిసరాలను చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎటువంటి ఆరోగ్య సమస్యలు రాకుండా దూరంగా ఉండాలంటే చెత్త వేయకుండా ప్రతీ ఒక్క పౌరుడూ అడుగు ముందుకే వేయాలని అప్పుడే భారతదేశం ముందుకు సాగుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత నివ్వాలని కోరారు. కార్యక్రమంలో పాపిరెడ్డి కాలనీ బీఆర్ఎస్ నాయకులు, ఎంఈటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు వివిధ ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం

నవతెలంగాణ-శేరిలింగంపల్లి
నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహణ పనుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నదని విద్యుత్ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 11:00 నుండి 16:00 వరకు 33/11కేవీ వేమన కాలనీ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11 కేవీ భవానీపురం ఫీడర్ పరిధిలోని భవానీపురం, రెడ్డి కాలనీ, బలహీన వర్గాల కాలనీ, శంకర్ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు. నిర్మాణ విభాగానికి సంబంధించి 11:00 నుండి 16:00 వరకు 33/11కేవీ వేమన కాలనీ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11 కేవీ ఫ్రెండ్స్ కాలనీ ఫీడర్ పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీ, శిల్పా ఎన్‌క్లేవ్, అర్జున్ రెడ్డి కాలనీ, వెస్ట్ మెట్రో అపార్ట్‌మెంట్లు, 11:00 నుండి 16:00 వరకు 33/11కేవీ వేమనకాలనీ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కేవీ సురక్ష ఫీడర్‌లోని విద్యానగర్, సురక్ష ఎన్‌క్లేవ్, రాజేందర్ రెడ్డీనగర్, సత్య ఎన్‌క్లేవ్, శుభోదయ కాలనీ, అపర్ణ హెచ్‌టి సర్వీస్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు.

హుడా కాలనీ పరిధిలో......
సబ్ స్టేషన్ నిర్వహణ పనుల కారణంగా గురువారం ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 1.00 వరకు 11కేవీ రాజీవ్ గృహ కల్ప ఫీడర్ రాజీవ్ గృహకల్ప, పాపిరెడ్డి కాలనీ ప్రాంతాల్లో, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 11కేవీ సుదర్శన్ నగర్ ఫీడర్ ప్రాంతంలోని అలిండ్ కాలనీ, సుదర్శన్ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు.

పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆమనగల్లు
కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు జగదీశ్వర్ రెడ్డి కూతురు వివాహంతో పాటు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా గద్వాల మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరితాయాదవ్ మేనకోడలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

- జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప
- బాల్యవివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి



నవతెలంగాణ-పరిగి
బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అని జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప అన్నారు. బుధవారం పరిగి పట్టణ కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ జూనియర్ కళాశాలలో బాల్య వివాహాల ముక్త్ భారత్ ప్రోగ్రాంలో భాగంగా న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. సందర్భంగా బాల్య వివాహాలపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏండ్ల లోపు వారికి వివాహం చేయకూడదని అన్నారు. బాల్యవివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల న్నారు. అదేవిధంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. 18 ఏండ్ల లోపు పిల్లలను పనిలో పెట్టుకోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నరేందర్ యాదవ్, గౌస్ పాషా, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మహేశ్వరి ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఈవీఎంలపై పూర్తి నమ్మకం ఉండాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్
- ఈవీఎంలకు ఎలాంటి నెట్ వర్కింగ్ ఉండదు
- విద్య, వైద్యం పట్ల ప్రత్యేక దృష్టి
- జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్
ఈవీఎంలపై పూర్తిగా నమ్మకం ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అన్నారు. వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈవీఎంలపై ప్రతి ఒక్కరూ పూర్తి నమ్మకంతో ఉండాలని ఈవీఎంలు ఎలాంటి హ్యాకింగ్‌కు కావన్నారు. వాటికి ఎలాంటి సిగ్నల్స్ రావనీ భారతదేశంలో ఎక్కువ జనాభా ఉన్న దృష్ట్యా ఈవీఎంల ద్వారానే ఎన్నికలు సజావుగా జరగడానికి అవకాశముందని ఓటు తప్పుగా వేసే పరిస్థితి ఈవీఎం ద్వారా ఉండదని తెలిపారు. 5 దఫాలుగా ఎన్నికల నిర్వహణపై ఏజెంట్లకు అభ్యర్థులకు మీడియా ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. ఎన్నికల ముందు మాక్ ఓటింగ్ నిర్వహిస్తామని ఎలాంటి అనుమానాలున్నా మాక్ ఓటింగ్‌లో ఏజెంట్లు అభ్యర్థులు అభ్యంతరాలు చెప్పవచ్చునని చెప్పారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలు ఈవీఎంలు పటిష్టమైన పాత్ర పోషిస్తాయన్నారు. పాఠశాలలలో మధ్యాహ్న భోజనంపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి ఆఫీసర్‌ను కేటాయించి వారు భోజనం చేసి పరిశీలన చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. వసతి గృహాలలో గురుకులాలలో తాగునీటిపై తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు తాగునీటి పరీక్ష చేసి సురక్షితమైన నీరు విద్యార్థులకు అందించాలని ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. విద్య వైద్యంపై మరింత ప్రత్యేక దృష్టి పెట్టి ఫలితాలు వచ్చేందుకు కృషి చేస్తున్నామని హైదరాబాద్కు దగ్గరగా ఉన్న వికారాబాద్ జిల్లా చదువులో మరింత ముందుకు వెళ్ళినందుకు కృషి చేస్తున్నామని దీనికోసం ముఖ్యమంత్రి స్పీకర్ సహకారం తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రతిపాదనలు తయారుచేసి ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అభివృద్ధికి తోడుపడుతున్నామని పాఠశాలలో ఫలితాలు మెరుగ్గా వచ్చేందుకు ఎన్జీవోలతో మాట్లాడమని తప్పకుండా మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నామని వారు తెలిపారు. పాతబడిన ప్రభుత్వ భవనాలు కొత్తగా మంజూరు చేసేందుకు ప్రభుత్వానికి నివేదికలు తయారుచేసి ప్రతిపాదనలు పంపామని తహసీల్దార్ కార్యాలయాలు, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు అవసరం ఉన్న మండలాలను గుర్తించి ప్రతిపాదన తయారు చేశామని ఆయన తెలిపారు.

ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి





- కలెక్టర్ ప్రతీక్ జైన్

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్
జిల్లాలోని ప్రభుత్వ హాస్టల్స్, స్కూల్స్‌లో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు ఆరోగ్య టెస్టులు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం వైద్య అధికారులతో ఆయన మాట్లాడుతూ శీతకాలంలో వచ్చే వ్యాధులపై హాస్టల్ సిబ్బందికి విద్యార్థులకు తగిన అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ హాస్టల్స్ పాఠశాలలో విద్యార్థులు ఆరోగ్య స్థితి గతులను పరిశీలించి అవసరమైన వారికి చికిత్స నిస్తూ అవగాహనా కలిపించాలన్నారు. మందులు అందుబాటులో ఉంచాలని, జిల్లాలో ఉండే అన్ని స్కూల్స్‌లో ఉండే విద్యార్థులకు శీతాకాలం దగ్గు జలుబు, జ్వరం వచ్చే అవకాశ మున్నందున విద్యార్థులకు ఆరోగ్య టెస్టులు చేయాలనీ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య వైద్యాధికారి వెంకట రవణ, డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌ఓ జీవ రాజు తదితరులు ఉన్నారు.

పకడ్బందీగా 'మధ్యాహ్నం భోజనం' అమలు చేయాలి





- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్
- మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఆకస్మిక తనిఖీ
- నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-దోమ
మధ్యాహ్నం భోజనాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు ఆదేశించారు. బుధవారం దోమ మండలం ఊటుపల్లి గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రాథమిక పాఠశాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి మధ్యాహ్నం భోజనంలో వండిన వంటను పరిశీలించారు. మంచిగా వున్నాయని, రోజు ఇదే విధంగా ఉండాలని సంబంధిత అధికారులకు తెలిపారు. విద్యార్థులతో భోజనం ఎలా ఉందని విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార విషయంలో శుచి, శుభ్రత పాటించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పర్యవేక్షణ చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలను తప్పకుండా పాటిస్తూ పప్పు,కూరగాయలు, ఆకుకూరలను వండాలన్నారు. ఈ సందర్భంగా భోజనానికి ఉపయోగించే బియ్యాన్ని పరిశీలించి విద్యార్థులకు పెట్టె భోజనంలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా చూసు కోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వాసు చంద్ర, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు పండుగను జయప్రదం చేద్దాం

- మహబూబ్‌నగర్‌కు తరలిరండి
- మార్కెట్ కమిటీ చైర్మెన్ వేణు గౌడ్



నవతెలంగాణ-గండిపేట్
రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఈనెల 28, 29, 30వ తేదీలలో నిర్వహించే రైతు పండుగను జయప్రదం చేయాలని నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కే వేణుగౌడ్ అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నార్సింగ్ మార్కెట్ వ్యవసాయ పరిధిలోని రైతులందరూ ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించాలని కోరారు. ఈ నెల 30న మహబూబ్‌నగర్ అమిస్తాపూర్‌లో నిర్వ హించే వ్యవసాయ రైతు పండగ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమానికి రైతుఅనుబంధ సంఘాలు, కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని ఆయన పిలుపుచ్చారు.

కొలువుదీరిన షాద్‌నగర్ ఏఎంసీ పాలకవర్గం

- హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



నవతెలంగాణ-షాద్‌నగర్
షాద్‌నగర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం బుధవారం కొలువుదీరింది. మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ అధికారి నూతన పాలకవర్గం చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మెన్ బాబర్ల అలీ ఖాన్‌తో పాటు డైరెక్టర్ల తో ప్రమాణ స్వీకారం చేయించారు. రైతుల సంక్షేమానికి పాటుపడతామని, రైతాంగ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి, ఎమ్మెల్యేలు అన్నారు. కనీవిని ఎరుగని రీతిలో రైతు రుణ మాఫీ చేసిన ఏకైక వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండాలి

- మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్



నవతెలంగాణ-శంకర్‌పల్లి
మున్సిపల్ పరిధిలోని రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుధ్య కార్మికులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ అన్నారు. బుధవారం పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని రోడ్లు కాలనీలన్నీ కూడా చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుధ్య కార్మికులు చూడాలన్నారు. రోడ్డుపైన ఎక్కడా చెత్త కుప్పలు కనిపించకుండా చేయాలన్నారు.

స్టేట్ మీట్‌కు ఆదిత్య మౌర్య సెలెక్ట్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి
శేరిలింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ శ్రీవశిష్ట కళాశాలలో ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం చదువుతున్న మహంకాళి ఆదిత్య మౌర్య 22వ లాలాగూడ రైల్వే మిక్స్‌డ్ స్కూల్‌లో23, 24న జరిగిన డిస్ట్రిక్ట్ మీట్‌లో గోల్డ్ మెడల్ సాధించి స్టేట్‌మీట్‌కి సెలెక్ట్ అయ్యాడు. వచ్చే నెల 8 నుండి 15 తేదీన నోయిడాలో జరగబోయే జార్జ్ స్కూల్ అఫ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకి ఎంపికయ్యాడు. అందుకు ఆదిత్య మౌర్య తల్లిదండ్రులు, కోచ్ హరీష్, కార్తీక్లు, కాలేజీ యాజమాన్యం, తోటి విద్యార్థులు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- మండల విద్యాధికారి ఎం చంద్రశేఖర్
- వ్యాసరచన పోటీలకు ఎంపికైన విద్యార్థులు
- విద్యార్థులకు హుమతులు అందజేత



నవతెలంగాణ-కేశంపేట
ట్యాలెంట్ అనేది ఏ ఒక్కరి సొంతమూ కాదని, అందుకే విద్యార్థులంతా చదువుతోపాటు ఆటపాటల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండల విద్యాధికారి ఎం చంద్రశేఖర్ అన్నారు. ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా బుధవారం కేశంపేట మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశం మీద వ్యాస రచన పోటీ నిర్వహించారు. ఆంగ్ల మాధ్యమంలో ప్రథమ స్థానం కే అర్చన జెడ్పీహెచ్ఎస్ పాపిరెడ్డి గూడ, ద్వితీయ స్థానం ఏ హారిక జడ్పీహెచ్ఎస్ కేశంపేట్, తృతీయ స్థానం ఎం క్రాంతి కిరణ్ జడ్పీహెచ్ఎస్ పాపిరెడ్డి గూడ. తెలుగు మాధ్యమంలో ప్రథమ స్థానం కే ధనుష్ జడ్పీహెచ్ఎస్ కొత్తపేట, ద్వితీయ స్థానం జి సింధు జెడ్పీహెచ్ఎస్ ఎక్లాస్ ఖాన్ పేట, తృతీయ స్థానం తులసి జడ్పీహెచ్ఎస్ కొత్తపేట విద్యార్థులు మండల స్థాయిలో విజేతలగా నిలిచారు. వీరు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనందున మండల విద్యాధికారి ఎం చంద్రశేఖర్ బహుమతులు అందజేసి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి విద్యావతి, జగదీశ్వర్ రెడ్డి, శ్రీశైలం, రాజేందర్, ఉపాధ్యాయులు సిఆర్పి రామకృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE 1st ADDL JUNIOR CIVIL JUDGE-CUM-VII ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: RANGA REDDY DISTRICT: AT:HAYATHNAGAR
O.S.No.731 of 2024
Between:
Smt.Buyya Vijaya Laxmi & Others ....Plaintiffs
And
The Tahsildar, Hayathnagar Mandal, R.R.District & All Concerned ...Defendants.

NOTICE
Please take notice that the above suit has failed by the plaintiffs for Suit for declaration declaring the plaintiffs as the legal heirs of Deceased 1.SRI BODIGE CHAND RAIAH S/O.BODIGE MALLAIAH, 2.SMT NEELAMMA W/O.BODIGE CHANDRAIAH, before the above Hon'ble court against the Respondent/Defendant No.2 all Concerned. If any person or persons have any interest or objection they may appear before the above Hon'ble court and the above suit is posted on Dated: 20-12-2024, at 10:30 A.M for your Appearance. If fail to appear on the above said date and time the matter will be decided as per law.
(BY ORDER OF THE COURT)
Sd/-
MY LAW FIRM & ASSOCIATES
Advocates
Office at Flat No.201, JD Residency, Shamshabad Municipal, Ranga Reddy Dist, Telangana State-501 218
CELL: 9182541234,

IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
I.A.NO.16 OF 2019
IN
O.S.NO.1278 of 2018
Between:
PENDA SHANKARAIAH (Died per L.Rs) And others . ...PETITIONERS/PLAINTIFFS
AND
SMT AZIZUNNISA (Died perL.Rs) And others ...RESPONDENTS/ DEFENDANTS/PROPOSED PLAINTIFF NOS.3 TO 8
R-2 SABEER ALI, S/o Late Afzal Ali, Aged about 55 years, Occ: Business, R/o H.No.19-2-143, Tadbund, Near Zoo Park, Hyd.
R-5 BALAMANI, W/o Krishna Murthy @ Krishnaiah, Aged about 50yrs, Occ: Housewife, R/o H.No. 14-11-342, Jhnsi Chowrastha, Ghode-ki-Kaber, Hyd.
R-6 PENDA SHANKARAMMA, W/o Late P.Venkaiah, Aged about 58 years, Occ: Agriculture, R/o Kavvaguda Village, Shamshabad Mandal, R.R.Dist.
R-7 P.MAISAMMA, W/o P.Vishnu, Aged about40yrs, Occ:Agriculture R/o Yenkapally Village, Moinabad Mandal, R.R.Dist.
R-8 THE V.R.O.Narkhoda Village, Shamshabad Mandal, R.R.Dist.
R-9 THE TAHSILDAR, Shamshabad Mandal, R.R.Dist.
R-10 THE REVENUE DIVISIONAL OFFICER, Rajendranagar Mandal, R.R.Dist. ...Respondents/Deffendents
R-12 PENDA BALAMMA, W/o Late Penda Shankaraiah, Aged about 65yrs, Occ: Agriculture, R/o Kavvaguda Village, Shamshabad Mandal, R.R.Dist.
R-13 PENDA BALRAJ, S/o Late Penda Shankaraiah, Aged about 40yrs, Occ: Agriculture, R/o Kavvaguda Village, Shamshabad Mandal, Ranga Reddy District.
R-14 CHENNAMMA, W/o Agamaiah, D/o Late Penda Shankaraiah, Aged about 42 yrs, Occ: Agriculture, R/o Kacharam Village, Shamshabad Mandal, R.R.Dist.
R-15 LAXMAMMA, W/o Ramesh, D/o Late Penda Shankaraiah, Aged about38yrs, Occ: Agriculture R/o Kavvaguda Village, Shamshabad Mandal, R.R.Dist.
R-16 SUNITHA, W/o Bikshapathi, D/o Late Penda Shankaraiah, Aged about36yrs, Occ: Agriculture R/o Elvarthy Village, Chevella Mandal, Ranga Reddy District.
R-17 SUMALATHA, W/o Raju, D/o Late Penda Shankaraiah, Aged about 32yrs,Occ:Agriculture R/o Chilkur Village, Moinabad Mandal, Ranga Reddy District. ...Redpondents no.12 to 17/Proposed plaintiffs no. 3 to 8

NOTICE
The Plaintiffs herein had filed the above suit for Declaration to declare them as owners and possessors of Suit Schedule Property. In the above suit, the Plaintiffs had filed the above I.A.seeking to setaside the abatement Order passed in O.S.No.1278 of 2018. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above I.A.and the matter is posted to 29.11.2024 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.
[BY ORDER OF THE COURT]
Sd/-
A.KESHAVA REDDY,
Advocate,
H.No.3-4-129/A, Street No.6, Barkatpura, Hyderabad.

టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

- టీడీపీ నాయకులు పగడాల ఆనంద్ యాదవ్

నవతెలంగాణ-మంచాల



మండల పరిధిలోని చెన్నారెడ్డిగూడ గ్రామంలో బుధవారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్టు టీడీపీ నాయకులు పగడాల ఆనంద్ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో చీమల వేణు యాదవ్, వంగాల కృష్ణ,కొంగర వెంకట్ రెడ్డి,అజీమ్, మల్లేష్, హనుమంతుల శ్రీరామ్, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల చైర్మెన్ వీర్లపల్లి శంకర్ కు సన్మానం

నవతెలంగాణ-షాబాద్



షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వరంగ సంస్థల చైర్మెన్‌గా ఎన్నికైనా సందర్భంగా ముద్దెంగూడా మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య బుధవారం షాద్‌నగర్‌లో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బలహీన వర్గాల నుంచి రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ రంగ సంస్థల చైర్మెన్‌గా వీరపల్లి శంకర్ ఎన్నిక కావడం సంతోషించదగ్గ విషయమని చెన్నయ్య అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయనను కోరారు. కార్యక్రమంలో చీమల వెంకటయ్య, నవీన్ కుమార్, ప్రభు, వాజిద్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

భద్రత కరువు

పవన్ ప్లైవుడ్ కంపెనీలో అధ్వానంగా కార్మికుల పరిస్థితి





- పవన్ ప్లైవుడ్ కంపెనీలో అధ్వానంగా కార్మికుల పరిస్థితి
- సేఫ్టీ మేజర్స్ లేకుండానే పనులు
- దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్న కార్మికులు
- కార్మికులను పట్టించుకునే వారే లేరు
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-పరిగి

పరిగి మండల పరిధిలోని మాదారం గ్రామంలో ఉన్న పవన్ ప్లైవుడ్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి అధ్వానంగా మారింది. యూపీ, ఒడిస్సా,బీహార్, జార్ఖండ్, రాజస్థాన్ ప్రాంతాల నుంచి పొట్ట చేత పట్టుకుని జీవనోపాధి కోసం వచ్చిన కార్మికులు ప్లైవుడ్ కంపెనీలో పని చేస్తున్నారు. కంపెనీ యజమాన్యం కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుని వారి సౌకర్యాలను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కార్మికులు దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారు. టాయిలెట్లు, వసతి సౌకర్యం, తాగునీటి సౌకర్యం తదితర మౌలిక వసతులు యాజమాన్యం కల్పించకపోవడంతో కార్మికులు పడరాని ఇబ్బందులు పడుతున్నారు. ప్లైవుడ్ ఫ్యాక్టరీ పక్కన కార్మికుల కోసం ఏర్పాటు చేసిన నివాస గృహాలు పశువుల పాక కంటే అధ్వానంగా ఉన్నాయి. రాత్రి వేళలో ఆ రూముల్లో నివసించాలంటే కార్మికులు భయాందోళనకు గురవుతున్నారు. ఎలుకలు, పాములు సంచరిస్తున్నాయని కార్మికులు వాపోతున్నారు. కార్మికులు ఇతర రాష్ట్రాల వారు కావడంతో వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యారు. కార్మికులు యజమాన్యాన్ని ఎదిరిస్తే ఎక్కడ తమల్ని ఉద్యోగాల నుంచి తీసివేస్తారో అనే భయంతో జీవనాన్ని వెళ్లదీస్తున్నారు. ప్రజాసంఘాల నాయకులు, పాత్రికేయులు ఎవరైనా వచ్చి తమ సమస్యలను అడిగితే చెప్పుకోవడానికి కార్మికులు భయపడుతున్నారు. దీనితో అక్కడ ఎటువంటి పరిస్థితులు నెలకొన్నాయో అర్థమవుతున్నాయి. అధికారులు సైతం అటువైపు చూడకపోవడంతో కార్మికులు యజమాన్యం చేతిలో ఇబ్బందులు పడుతున్నారు.

కనీస సౌకర్యాలు కరువు

ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులకు కనీస సౌకర్యాలు లేవు. ముఖ్యంగా బాత్రూములు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం, సాయంత్రం బహిర్భూమికి బయటకు వెళ్తున్నారు. స్నానల గదులు లేకపోవడంతో ఆరు బయటనే చలికి వణుకుతూ స్నానాలు చేస్తున్నారు. అదే నీటిని తాగడానికి, వండుకోవడానికి, ఇతర సౌకర్యాలకు వినియోగిస్తున్నారు. ఫ్యాక్టరీలో కార్మికులు గాయలపాలైన, ఇతర రోగాల బారిన పడిన పరిగి వచ్చి చికిత్స చేసుకోవాలి తప్ప యజమాన్యం కార్మికుల కోసం ప్రాథమిక వైద్యం కోసం సెంటర్‌ను ఏర్పాటు చేయలేదు.

పశువుల పాకను తల్పిస్తున్న నివాస గృహాలు

కార్మికులు నివాసం ఉంటున్న గృహాలు అధ్వానంగా ఉన్నాయి. ఫ్యాక్టరీ పక్కనే రేకుల షెడ్లతో కార్మికులు ఉండటానికి నివాసాలను ఫ్యాక్టరీ యజమాన్యం ఏర్పాటు చేశాయి. ఒకే రూములో ఇద్దరినీ ముగ్గురిని ఉంచడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాళ్లపై ఏర్పాటు చేసిన డెకోలం సీట్లపై పడుకుంటూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఒకే రూమ్‌లో వండుకొని, అక్కడే తిని, అక్కడే పడుకుంటున్నారంటే వారి పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో అర్థమవుతుంది. గదుల్లో కింద ఫ్లోరింగ్ లేకపోవడంతో రాత్రి వేళల్లో ఎలుకలు, విషసర్పాలు సంచరిస్తున్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మికులు ఉంటున్న గదుల ముందు



చెట్లపొదలు వేపుగా పెరిగాయి. దీనితో రాత్రి వేళల్లో కార్మికులూరు గదులకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. అయినా కూడా కార్మికులు తమ జీవనోపాధి దెబ్బతింటుందని అలాగే నివసిస్తున్నారు.

కార్మికుల భద్రతను గాలికొదిలిన యజమాన్యం

ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికుల భద్రతను గురించి ప్లైవుడ్ కంపెనీ యజమాన్యం పట్టించుకున్న పాపాననే పోలేదు. ఫ్యాక్టరీలో పని చేసే కార్మికులకు హెల్మెట్, చేతి గ్లౌజులు, బూట్లు, యూనిఫామ్, మాస్కులు తదితర వస్తువులను అందించాలి కానీ యజమాన్యం అవేమి ఇవ్వకుండానే కార్మికులతో పని చేయించుకుంటుంది. ఫ్యాక్టరీలో వెలువడే రసాయనయాలతో కార్మికుల ఆరోగ్యం దెబ్బతింటుంది. ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులకు ఏ ఒక్కరికీ మాస్కులు లేవు. కార్మికులు బయటివారు కావడంతో తాము ఏం చేసినా చెల్లుతుందని, తమని అడిగే వారు ఎవరున్నారని, కార్మికులను పురుగుల కంటే హీనంగా యజమాన్యం చూస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కానరాని అధికార యంత్రం

కార్మికుల గురించి ఎన్ని చట్టాలు వచ్చినా యాజమాన్యాలు వాటిని తుంగలో తొక్కి కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు తప్ప కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదు. పరిగి కూతవేటు దూరంలో ఉన్న పవన్ ప్లైవుడ్ కంపెనీలో కార్మికులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఏ అధికారి పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేస్తేనే తప్ప అధికారులు రావడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఫ్యాక్టరీ యజమాన్యం తాము ఆడిందే ఆట, పాడిందే పాటగా కొనసాగుతుందని ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి కార్మికులకు న్యాయం చేసి యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



అధికారులు వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి



పవన్ ప్లైవుడ్ కంపెనీలో దాదాపు 70 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఒక్కొక్క రూమ్‌లో ఇద్దరు, ముగ్గురు కార్మికులు ఉంటున్నారు. పరిసరాలన్నీ అధ్వానంగా ఉన్నాయి. రాత్రి వేళల్లో విష సర్పాలు సంచరిస్తున్నాయి. ఫ్యాక్టరీ నుంచి వెలువడే పొల్యూషన్‌తో కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. కార్మికులకు దెబ్బలు తగిలిన ప్రాథమిక చికిత్స చేసుకోవడానికి పరికరాలు లేవు. కనుక జిల్లా స్థాయి అధికారులు వెంటనే దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలి.

ఆర్.మహిపాల్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు

కార్మికులను పట్టించుకునే వారే లేరు



ఫ్యాక్టరీలో కనీస వరుసతులు లేవు. గోదాం లాంటి రూములలో, ఇరుకురుకు గదులలో కార్మికులు ఉంటున్నారు. తాగడానికి కనీసం మంచినీరు లేదు. కార్మికులకు రోగాలు వస్తే పట్టించుకునే వారే లేరు. యూపీ, ఒడిస్సా, బీహార్, జార్ఖండ్ ఇలాంటి ప్రాంతాల నుంచి వచ్చి వలస కార్మికులు ఉద్యోగాలు చేస్తున్నారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు లేవు. లేబర్ అధికారులు వెంటనే విచారణ చేసిన చర్యలు తీసుకోవాలి.

పి.రామకృష్ణ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి



నక్కర్త హనుమాన్ ఆలయ కమిటీ ఎన్నిక

- చైర్మెన్‌గా కలకొండ బీరప్ప
- వైస్ చైర్మెన్‌గా జమ్మ గుండాలు

నవతెలంగాణ-యాచారం

యాచారం మండల పరిధిలోని నక్కర్త హనుమాన్ ఆలయ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. హనుమాన్ ఆలయ చైర్మెన్‌గా కలకొండ బీరప్ప, వైస్ చైర్మెన్‌గా జమ్మ గుండాలు, ప్రధాన సలహాదారుడిగా సింధం రవి, జనరల్ సెక్రెటరీగా జాల నాగరాజు, ఫైనాన్స్ సెక్రెటరీగా దెంది మధుకర్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీగా సింధం అంజయ్య, మార్కెటింగ్ సభ్యుడిగా బండరాజు, సోషల్ మీడియా బాధ్యులుగా కాస జంగయ్య, బన్నె గణేష్, సెక్రటరీగా జమ్మ మహేందర్, ఆర్గనైజర్‌గా కలకొండ అంజయ్య సలహాదారులుగా వంగూరి జంగయ్య, సింధం కృష్ణ, కన్వీనర్‌గా బన్నె శివ, కార్యనిర్వహణ సభ్యులుగా కొంగళ్ళ యాదగిరి, జమ్మ శివ, ఆలంపల్లి శ్రీకాంత్, బూర సురేందర్, గోదాసు శివ, బన్నె శ్రీశైలంలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మెన్ బీరప్ప మాట్లాడుతూ హనుమాన్ ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించి ముందుకు నడిపించాలని కోరారు. దాతలు విరాళాలు ఇచ్చి సహకరించాలని తెలిపారు. ఆలయ కార్య సాధనలో తాను ముందుంటానని పేర్కొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళాలు

నక్కర్త హనుమాన్ ఆలయ అభివృద్ధికి పలువురు విరాళాలు చెక్కు రూపంలో అందించారు. కలకొండ బీరప్ప రూ.10 లక్షలు, జాల నాగరాజు రూ.5 లక్షలు, సింధం అంజయ్య రూ.1 లక్ష, సింధం రవి రూ. 50వేలు, వంగూరి జంగయ్య రూ 10వేలను చెక్కు రూపంలో విరాళాలు అందజేశారు.



పారిశుధ్యంపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-శంకర్‌పల్లి

పారిశుధ్యంపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలోని విద్యార్థినులకు బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని గదులలో, అదేవిధంగా విద్యార్థులు ఉండే రూమ్‌లలో ఎలాంటి చెత్తాచెదారం కాగితాలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కస్తూర్బా పాఠశాల ఆవరణంలో పరిశుభ్రంగా ఉండే విధంగా ఉపాధ్యాయులు చూడాలన్నారు. విద్యార్థినులు తమ ఇండ్లలో సైతం పరిశుభ్రంగా ఉండే విధంగా తమ తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. కస్తూర్బా పాఠశాల ఆవరణలో ప్లాస్టిక్ ఉండకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మధుర వేణి, ఉపాధ్యాయురాలు, విద్యార్థినులు తదితరులు ఉన్నారు.

వంశీచంద్‌రెడ్డిని కలిసిన వస్పుల శ్రీశైలం

నవతెలంగాణ-ఆమనగల్



ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్ల్యూసీ సభ్యులు డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డిని బుధవారం ఏఎంసీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం మర్యాద పూర్వ కంగా కలిశారు. తనను ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమి ంచడంలో సహకరించిన సందర్భంగా వంశీచంద్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపినట్టు శ్రీశైలం తెలిపారు. ఈ సందర్భంగా వంశీచంద్‌రెడ్డి తనను శాలువాతో సన్మానించి ఆశీర్వదించినట్టు ఆయన పేర్కొన్నారు.



ముఖ్యమంత్రిని కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-ఆమనగల్



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని బుధవారం డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, తలకొండపల్లి మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, ఖానాపూర్ మాజీ సర్పంచ్ బొజ్జ వెంకట్ రామ్ రెడ్డి తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. శంషాబాద్‌లోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన తన సోదరుడు జగదీశ్వర్‌రెడ్డి కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి పూలమాలలు శాలువాలతో సన్మానించినట్టు వారు పేర్కొన్నారు.

ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డిని కలిసిన నాయకులు

ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్ల్యూసీ సభ్యులు డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డిని బుధవారం డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న వంశీచంద్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి శాలువాలతో సన్మానించి సత్కరించినట్టు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్ పేర్కొన్నారు.

డయిల్ 100 కాల్స్‌పై నిర్లక్ష్యం చేయొద్దు

- వికారాబాద్ ఎస్పీ కె.నారాయణరెడ్డి

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్





డయిల్ 100 కాల్స్‌పై నిర్లక్ష్యం చేయొద్దని వికారాబాద్ ఎస్పీ కె.నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు పెండింగ్ కేసులను వెంటనే పూర్తి చేయాలని కేసులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని తెలిపారు. సీసీటీవీలపై ప్రజలకు అవగాహన పెంచి, సీసీటీవీలు ఏర్పాటు చేసుకునేలా చూడాలని తెలిపారు. డయిల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయొద్దని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ కేసులకు సంబంధించిన ఫైల్స్ పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు. రవీందర్ రెడ్డి , పరిగి, వికారాబాద్, తాండూర్, ఏఆర్ డీఎస్పీలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.





పేదల శ్రేయస్సే ధ్యేయంగా ఐక్యత సేవలు

- ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- విజయవంతంగా ముగిసిన ఉచిత కంటి వైద్య శిబిరం
- శిబిరంలో 4000 మందికి కంటి వైద్య పరీక్షలు

నవతెలంగాణ-ఆమనగల్



కల్వకుర్తి నియోజకవర్గంలో ఉన్న పేద ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా ఐక్యత ఫౌండేషన్ సేవలు కొనసాగుతాయని ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అనే పదానికి నిలువెత్తు నిదర్శనంగా గత తొమ్మిది రోజులుగా ఆమనగల్ పట్టణంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్ హాజరై మాట్లాడారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ఉన్న నిరుపేద కుటుంబాల కోసం ఐక్యత ఫౌండేషన్ అనేక సేవాకార్యక్రమాలతో ముందుకు వెళ్తుందని అన్నారు. అవసరమైన చోట ఉచిత వైద్య శిబిరాలతో పాటు నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు కంటి ఆపరేషన్లు చేయించుకున్న వృద్ధులు పలువురు మాట్లాడుతూ మాకూ ఉచిత కంటి ఆపరేషన్లు చేయించి ఇంటి పెద్ద దిక్కుగా మారిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేమని వారు పేర్కొన్నారు. గత 9 రోజుల పాటు జరిగిన కంటి వైద్య శిబిరాన్ని దాదాపు 5000 మంది సందర్శించగా వారిలో 4 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్టు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. వారిలో దృష్టి లోపం ఉన్న 2800 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. అదేవిధంగా కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపికైన 150 మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్లు పూర్తయినట్టు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో శంకర నేత్రాలయ వైద్యులు డాక్టర్ శంకర్, డాక్టర్ ఆస్థా, రాజు, శంకర నేత్రాలయ వైద్య బృందం సభ్యులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, మల్లేష్ నాయక్, అభినయ్ రెడ్డి, యూసఫ్ బాబా, మల్లయ్య, రమేష్ నాయక్, కొండల్ యాదవ్, కొండల్ రెడ్డి, రమేష్ గౌడ్, రఘు, లింగం, మల్లేష్, శేఖర్, శ్రీపతి, శ్రీను, మహేష్, కళ్యాణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పౌల్ట్రీ రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- చటాన్‌పల్లి బీవి రావునగర్ పౌల్ట్రీనీ సందర్శించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే వీర్లపల్లి

నవతెలంగాణ-షాద్‌నగర్ రూరల్

షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పౌల్ట్రీ పరిశ్రమలకు సంబంధించిన పన్నుల బకాయిలను ఎత్తివేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు హామీ ఇచ్చారు. బుధవారం షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని బివి రావు నగర్ పౌల్ట్రీ ప్రాంతాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, భీష్మ కిష్టయ్య, సీనియర్ నేత తాంద్ర కాశీనాథ్‌రెడ్డి, బండ్ల శివ బాబు తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పౌల్ట్రీ రైతులతో కలిసి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పౌల్ట్రీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, రైతులు గతంలో పౌల్ట్రీ పరిశ్రమ పన్నుల సమస్యను తనకు చెప్పారని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో సమస్యలు పరిష్కారం కాలేదని, రైతుల బకాయిలు ఎత్తివేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రైతుల సమస్యను పరిష్కరించేందుకు ఎంతో కృషి చేస్తున్నారని తప్పకుండా ముఖ్యమంత్రికి ఈ విషయాన్ని స్వయంగా వివరించి రైతు పన్ను బకాయిలు ఎత్తివేసే విధంగా చర్యలు చేపడుతామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న పౌల్ట్రీ పరిశ్రమకు, రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యే, తదితరులను రైతులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పౌల్ట్రీ రైతులు బండ్ల శివ బాబు, రవి, శ్రీను, సందీప్, రామారావు, ఆనంద్ రావు, అర్జున్ రెడ్డి, మల్లేశ్వరరావు, మన్నవ సాంబశివరావు నువ్వుల శ్రీనివాస రావు, వసంతరావు బొల్లినేని కోటేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు ,హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.





జీడిమెట్ల అగ్నిప్రమాదంలో కుప్పకూలిన పరిశ్రమ భవనం

- రూ.100 కోట్లకుపైగా నష్టం వాటిల్లినట్టు ప్రాథమిక అంచనా

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

జీడిమెట్ల ఎస్ఎస్‌వీ ఫ్యాబ్ ఇండస్ట్రీస్ పాలిథిన్ సంచుల తయారీ కంపెనీలో మంగళవారం భారీ ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. పరిశ్రమలో చెలరేగిన మంటలను అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి అర్ధరాత్రి వరకు అదుపులోకి తీసుకొచ్చారు. వివారల్లోకెళ్తే.. జీడిమెట్ల ఫేజ్ 5 దూలపల్లి రోడ్డులో ఎస్ఎస్‌వీ ఫ్యాబ్స్ పేరిట ప్లాస్టిక్ బ్యాగులు తయారు చేసే పరిశ్రమ ఉంది. పరిశ్రమ మొత్తం 3 ఫ్లోర్లలో నడుస్తోంది. ఆ పైన రేకుల షెడ్డు నిర్మించారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో భవనంలోని మూడో అంతస్తులో మంటలు ఏర్ప డగా, క్రమంగా ఒకటో అంతస్తు వరకు వ్యాపించాయి. ఆ తర్వాత భవనం మొత్తం మంటలు చెలరేగాయి. ఆ సమయంలో ఫ్యాక్టరీలోని కెమికల్ డ్రమ్ములు పెద్ద ఎత్తున పేలడంతో మంటలు మరింత చెలరేగాయి. సమా చారం అందుకున్న అగ్నిమాపక అధికారి శేఖర్‌రెడ్డి ప్రమాద తీవ్రతను గమ నించి, ఉన్నతాధికారులకు వివరించి, నగరంలోని పలుచోట్ల నుంచి ఏడు ఫైరింజన్లను తరలించారు. అలాగే, వాటర్ బోర్డుతో పాటు ప్రయివేటు ట్యాంకర్లతో నీటిని తరలించారు. ఒక దశలో మంటలు వంద మీటర్ల ఎత్తు వరకు ఎగిసి పడ్డాయి. రసాయన డ్రమ్ముల పేలుడుతో మంటలు భారీగా ఎగిసిపడగా.. మంటలను అదుపులోకి తేవడం అగ్నిమాపక సిబ్బందికి ఇబ్బందికరంగా మారింది. మంటల ధాటికి భవనం గోడలు బీటలు వారి కుప్పకూలి పోయింది. దాదాపు రూ.100కోట్లకుపైగా నష్టం జరిగినట్టు ప్రాథమికంగా అంచనా. షార్ట్ సర్క్యూట్ ద్వారా ప్రమాదం జరిగినట్టు భావిస్తున్నారు. పరిశ్రమలో మొత్తం 500 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో కంపెనీలో జనరల్ షిఫ్ట్‌లో 200 మందికిపైగా కార్మికులు ఉన్నట్టు సమాచారం. మంటలు రాగానే కార్మికులంతా బయటకు వెళ్లిపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

మై హోమ్ భుజ 9వ అంతస్తుపై నుంచి పడి వివాహిత మృతి

- సరోగసి కోసం ఒడిశా నుంచి వచ్చిన మహిళ
- లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తి నుంచి తప్పించుకునే క్రమంలో ఘటన

నవతెలంగాణ-మియాపూర్

మై హోమ్ భుజ 9వ అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు కింద పడి వివాహిత మృతిచెందిన ఘటన రంగారెడ్డి జిల్లా రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. సీఐ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన అశ్వితసింగ్(25) సరోగసి ద్వారా పిల్లలను కనడానికి ఓ వ్యక్తి ద్వారా హైదరాబాద్‌కు వచ్చింది. మై హోమ్ భుజ 9వ అంతస్తులో ఉంటున్న రాజేష్‌బాబు అనే వ్యక్తి ఆమెకు పిల్లలను కనివ్వడానికి రూ.10 లక్షల డీల్ కుదుర్చుకున్నాడు. అయితే నెలరోజులుగా మృతురాలిని బయటకు వెళ్లనివ్వకుండా రాజేష్ తన ఫ్లాట్‌లోనే బంధించాడు. కనీసం ఆమె భర్తను కూడా కలవనివ్వలేదు. దాంతో పాటు ఆమెను లైంగికంగా వేధించాడు. దాంతో రాజేష్‌బాబు ప్రవర్తన నచ్చక ఆమె పారిపోవడానికి ప్రయత్నించింది. ఈ క్రమంలో 9వ అంతస్తు నుంచి కిందపడి చనిపోయింది. మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

వీహెచ్ కారును ధ్వంసం చేసిన దుండగులు

- ఇంటి ముందు పార్క్ చేసిన వాహనం
- మరో వాహనంతో ఢీకొట్టిన నిందితులు

నవతెలంగాణ-అంబర్‌పేట



కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంత రావు (వీహెచ్) కారును గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. హైదరాబాద్ అంబర్ పేట లో వీహెచ్ ఇంటి ముందు పార్క్ చేసిన కారును బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ఓ వాహనంతో ఢీకొట్టి ధ్వంసం చేసి వెళ్లిపోయారు. ఈ ఘటనపై పోలీసులకు వీహెచ్ ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సీసీ కెమెరాలను పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. కారు నెంబర్ ప్లేట్ ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనపై వీహెచ్ మాట్లాడుతూ.. తన వాహనంపై ఇలా దాడి జరగడం ఇది రెండోసారి అని చెప్పారు. దాడికి గల కారణాలు తెలుసుకోవాలని, నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.

ప్రాణాలు పోతేనే స్పందిస్తారా?

(మొదటిపేజీ తరువాయి)

చేసింది. విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురౌతుంటే పాలకులు, అధికారుల్లో కదలిక లేదని మండిపడింది. వాంతులు, విరోచనాలు చేసుకుని అనారోగ్యానికి గురౌతుంటే అధికారులు నిద్రపోతున్నారా అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. విద్యార్థుల ప్రాణాలు పోతేగానీ స్పందించరా అంటూ ప్రభుత్వాన్ని నిలదీసింది. నారాయణపేట జిల్లా మాగనూరు జెడ్పీ స్కూల్‌లో వరుసగా మూడుసార్లు విద్యార్థులు ఆస్పత్రిపాలైన ఘటనపై వివరాలు ఇచ్చేందుకు వారం రోజులు గడువు కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరడంతో కోర్టు అసహనం వ్యక్తం చేసింది. వాయిదా వేసే ప్రసక్తే లేదనీ, నారాయణపేట డీఈవో ఇతర ఆఫీసర్ల దగ్గర సెల్‌ఫోన్లు లేవా అని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి మేమైతే వెంటనే డీఈవోను సస్పెండ్ చేస్తామంటూ తీవ్ర స్థాయిలో స్పందించింది. ప్రభుత్వం తరఫున వాదించేందుకు అదనపు అడ్వొకేట్ జనరల్ విచారణకు రావాలని తేల్చి చెప్పింది. దీంతో పది నిమిషాల తర్వాత అదనపు ఏజీ మహ్మద్ ఇమ్రాన్‌ఖాన్ విచారణకు హాజరై పూర్తి వివరాలు భోజన విరామం తర్వాత ఇస్తామని చెప్పడంతో హైకోర్టు సమ్మతించింది. ఎయిడెడ్, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరు సరిగ్గా లేదంటూ హైదరాబాద్‌కు చెందిన కె.అఖిల్ శ్రీగురుతేజ దాఖలు చేసిన పిల్‌ను చీఫ్ జస్టిస్ ఆలోక్ అరాదే, జస్టిస్ జె శ్రీనివాసరావులతో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం విచారించింది. మాగనూరులో ఈనెల 20, 24, 26 తేదీల్లో వరసగా విద్యార్థులు మిడ్డే మీల్స్ తిని ఆస్పత్రి పాలయ్యారని పిటిషనర్ లాయర్ చిక్కుడు ప్రభాకర్ వాదించారు. దీనిపై కౌంటర్ వేసేందుకు వారం రోజులు కావాలని ప్రభుత్వ ప్లీడర్ కోరడంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మాగనూరు 70 కిలోమీటర్ల దూరంలోనే ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది ప్రభాకర్ చెప్పారు. అక్కడ నుంచి ఆన్‌లైన్‌లో సమాచారాన్ని తెప్పించుకునే సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. దీంతో, ఫోన్‌లో డీఈవో నుంచి సమాచారాన్ని తెప్పించుకునేందుకు వారం రోజులు సమయం ఎందుకుని హైకోర్టు ప్రశ్నించింది. గడువు కోరడానికి సిగ్గుపడాలని వ్యాఖ్యానించింది. అధికారులకు కూడా పిల్లలు ఉన్నారనీ, మన పిల్లలకు అలా జరిగితే ఎలా వ్యవహరిస్తామో ఒకసారి ఆలోచన చేయాలని సూచించింది. విద్యార్థులు చచ్చిపోతేనే మీలో కదలిక వస్తుందా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే ఈరోజే రెక్కలు కట్టుకుని సమాచారంతో వచ్చి వాలుతారని పేర్కొంది. లంచ్ తర్వాత అదనపు ఏజీ వాదనలు వినిపిస్తూ, లోకల్‌గా తయారు చేసిన కుర్‌కురేను విద్యార్థులు తినడంతోనే అస్వస్థతకు గురయ్యారనీ, రెండు సార్లు మాత్రమే స్కూల్‌లో మిడ్డే మీల్స్ వల్ల ఇబ్బందులు పడ్డారని కోర్టుకు తెలిపారు. మిడ్డే మీల్ తిన్నడం వల్ల జరిగిన ఘటనలకు బాధ్యులైన అధికారులు సస్పెండ్ అయ్యారని చెప్పారు. మధ్యాహ్న భోజనం తయారీదారు లను కూడా మార్చు చేశారని వివరించారు. కరీంనగర్ జిల్లా బూరుగపల్లి మండలం గంగాధరలో కూడా ఈ నెల 24న 20 మంది విద్యార్థులు ఆస్పత్రిపాలయ్యారని కోర్టుకు తెలిపారు. వాదనల అనంతరం ప్రభుత్వం తీసుకున్న చర్యలపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించిన హైకోర్టు డివిజన్ బెంచ్ తదుపరి విచారణను డిసెంబర్ 2కు వాయిదా వేసింది.

క్వింటాకు ఐదు కిలోల కోత

ధాన్యం తూకంలో దోపిడీ

- రైతాంగం నిస్సహాయత

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



ధాన్యం కొనుగోలులో నిర్వాహకులు, మిల్లర్లు.. రైతులను ఎడాపెడా దోచుకుంటున్నారు. క్వింటాల్‌కు 5 కిలోల మేరకు కోత పెడుతుండటంతో రైతాంగం భారీగా నష్టపోతోంది. ఎకరాకు 40 క్వింటాళ్ల ధాన్యం పండించిన రైతు సగటున క్వింటాల్‌కు 5 కిలోల చొప్పున 2 క్వింటాళ్ల ధాన్యాన్ని కోల్పోతున్న పరిస్థితి ఉంది. సన్నాలైనా, దొడ్డు రకాలైన తూకంలో కోతలు విధించడం సర్వసాధారణం అయిపోయింది. రైతులను దబాయించి మరీ ధాన్యం తూకంలో కోతలు విధిస్తుండటం, ప్రశ్నించినా దోపిడీ ఆగకపోవడం పట్ల రైతులు తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురవు తున్నారు. అలాగే, కొనుగోలు కేంద్రాల్లో టార్పలిన్లు కరువ య్యాయి. రైతుల సమస్యలపై ఎన్నిసార్లు విన్నవించినా నిర్వాహకులుగాని, అధికారులు గాని స్పందించకపోవడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా ఈ పరిస్థితులు చాలాచోట్ల ఉన్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరిగే తూకంలో మోసాలు కొనసాగు తూనే ఉన్నాయి. హన్మకొండ జిల్లాలో శనివారం నాటికి 31,701 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే ఇందులో క్వింటాల్‌కు 5 కిలోల చొప్పున కోత పెట్టగా జిల్లాలో సుమారు 1,268 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు నష్టపోయారు. హన్మకొండ జిల్లాలో 157 కొను గోలు కేంద్రాలు కేటాయించగా 148 మాత్రమే ప్రారంభిం చారు. వాటిలో ఐకేపీకి సంబంధించి 37, పీఏసీఎస్‌కు చెందిన 83 కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. మిగిలిన 28 కేంద్రాల్లో కొనుగోళ్లు జరగడం లేదు. 9 కొనుగోలు కేంద్రాలు నేటికీ ప్రారంభం కాకపోవడం గమనార్హం. ప్రారంభించిన ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకంలో మోసాలు కొనసాగు తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. కొనుగోలు కేంద్రం వద్ద నిర్వాహకులు 2 కిలోలు కోత పెడితే, కొనుగోలు కేంద్రం నుంచి మిల్లర్ల వద్దకు వెళ్లిన ధాన్యంలోనూ మిల్లర్లు 3 కిలోలను కోతపెడుతున్నారు. మొత్తంగా రైతులు 5 కిలోల మేరకు ధాన్యాన్ని ప్రతి క్వింటాల్‌కు నష్టపోతున్నారు. వివిధ నాణ్యతా ప్రమాణాల నెపంతో నిర్వాహకులు రైతులను మోసం చేస్తూనే ఉన్నారు. ఈ విషయమై ఎంత మంది అధికారులకు చెప్పినా ప్రయోజనం లేకుండాపోతుందని రైతులు వాపోతున్నారు. ఈ మోసాలపై అధికార యంత్రాంగం ప్రేక్షకపాత్ర పోషించడం గమనార్హం. సివిల్ సప్లయ్ అధికారులు ఈ వ్యవహారాన్ని చూసీచూడనట్టు ఉండటంతో ఈ దందా కొనసాగుతోంది. అలాగే, కొనుగోలు కేంద్రాల్లో టార్పలిన్లు కరువ య్యాయి. జిల్లా కలెక్టర్లు ధాన్యం కొనుగోలుకు సంబంధించి సన్నాహక సమీక్షా సమావేశాలు నిర్వహించిన సందర్భంలో కొనుగోలు కేంద్రాల్లో టార్పలిన్లు రైతులకు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినా క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదు. రైతులే స్వయంగా టార్పలిన్లు సమ కూర్చుకొని ధాన్యాన్ని ఎండకు ఆరపెట్టుకుంటున్న పరిస్థితి కనిపిస్తుంది.

పట్టించుకోరేం..

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న దోపిడిపై రైతులు, రైతు సంఘాలు ఎన్ని విమర్శలు చేసినా అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తుంది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం, మటి పెల్లలు, చెత్తాచెదారం, గన్నీ బ్యాగుల పేరిట తరుగు తీయడంలో భాగంగా భారీగా కోత పెడుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఓ పద్ధతిలో కోత పెడితే మిలర్లు అంతకు రెట్టించి కోత పెడుతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపో తున్నారు. ఆరుగాలం కష్టించి క్వింటాల్ ధాన్యానికి 5 కిలోలు నష్టపోవడం పట్ల రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అడుగడుగునా మమ్మల్ని మోసం చేస్తున్నారని, ఎంత మొత్తుకున్నా తమ మొర ఆలకించేటోళ్లు లేరని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోసం చేసేందుకు ఎవ్వరికైనా రైతులే దొరుకుతున్నారని వాపోతున్నారు.

నేటి నుంచి పాలమూరులో రైతుల పండుగ

- ఏర్పాటును పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్
- మూడ్రోజులపాటు నిర్వహణ
- 30న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాక

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా మూడ్రోజులపాటు రైతుల పండుగ సంబురాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 28 నుంచి 30వరకు మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం అమిస్తాన్‌పూర్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని గురువారం వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించనున్నారు. చివరి రోజు 30న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జి.మధు సూదన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. ఏడాదిలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే లక్ష్యంగా ఇప్పటికే వరంగల్ జిల్లాలో ఇందిరా మహిళాశక్తి సంబురాలు నిర్వహించామని తెలిపారు. గురువారం రైతు పండుగ సంబరాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభిస్తారని చెప్పారు. వ్యవసాయ రంగంలో చేపడుతున్న విధానాలపై 150 స్టాల్స్ ఏర్పాటు చేశామ న్నారు. వచ్చిన రైతులందరికీ భోజన ఏర్పాట్లు ఉంటాయన్నారు. ఈ రైతు సంబరాలలో రైతు భరోసా, మిగిలి ఉన్న రైతు రుణమాఫీపై ముఖ్యమంత్రి ప్రకటన చేస్తారని తెలిపారు.



కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రారంభమై సంవత్సరం పూర్తి కావస్తున్న దృష్ట్యా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో "రైతు పండుగ"ను మూడ్రోజులపాటు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రత్యేకించి వ్యవసాయ రంగంలో వస్తున్న ఆవిష్కరణలు, యాంత్రీకరణ, విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు తదితరాంశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు సదస్సు నిర్వహిస్తామని, వ్యవసాయ విశ్వవిద్యాలయంతో పాటు, వివిధ కంపెనీలు, రైతు సంస్థలు, రైత మేధావులు, ప్రొఫెసర్లు, ఆదర్శ రైతులు హాజరై రైతులకు అవగాహన కల్పించనున్నట్టు చెప్పారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్పీ జానకి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, స్థానిక ఆర్డీఓ నవీన్, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ అమిస్తాపూర్, నూతన కలెక్టర్ కార్యాలయం వద్ద "రైతుపండుగ" కోసం ఏర్పాటు చేస్తున్న స్టాల్స్‌ను, భూత్పూర్ వద్ద పార్కింగ్, ఇతర సౌకర్యాలను పర్యవేక్షించారు.

ఇథనాల్ పరిశ్రమకు బ్రేక్

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క హామీ మేరకు దీక్షలు విరమించినట్టు రైతులు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ఉన్నతాధికారులు రైతులతో చెప్పడంతో వారి ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలమంతా సంబురాల్లో మునిగిపోయింది. సుదీర్ఘంగా సాగించిన రైతుల పోరాటం విజయం సాధించింది. అయితే, ఈ ఫ్యాక్టరీ గత ప్రభుత్వంలోని మంజీ మంత్రి కుటుంబ సభ్యులకు సంబంధించినదని తెలిసింది.

ఏడాది కాలంగా పోరాటం..!

దిలావర్‌పూర్ మండల కేంద్రంతో పాటు గుండంపల్లి తదితర గ్రామాల మధ్య 42 ఎకరాల్లో ఇథనాల్ పరిశ్రమను నిర్మిస్తున్నారు. ఈ పరిశ్రమతో చుట్టుపక్కల పంట పొలాలు పనికిరాకుండా పోతాయని.. భవిష్యత్‌లో వాటిలోకి వెళ్లలేని పరిస్థితి ఉంటుందని రైతులు తొలి నుంచి ఆందోళన వ్యక్తం చేస్తు వస్తున్నారు. ఇది వరకే మహబూబ్‌నగర్ జిల్లా చిత్తనూరులోని ఇథనాల్ పరిశ్రమను, అక్కడి పంట పొలాలను పరిశీలించి వచ్చారు. పొలాలు కలుషితం కావడం గమనించిన రైతులు తమ వద్ద ఇథనాల్ పరిశ్రమ వద్దేవద్దని నినదించారు. ఏడాది కాలం నుంచి పోరాడుతున్నారు. తొలుత దిలావర్‌పూర్, గుండంపల్లి, సముందర్‌పల్లి, కాండ్లి గ్రామాల ప్రజలు ఆందోళన చేపట్టగా.. కొన్ని రోజులకు మండలంలోని అన్ని గ్రామాల వారు వీరికి తోడయ్యారు. పరిశ్రమను తరలించే వరకు ఊరుకునేదిలేదని స్పష్టం చేశారు. ఏడాది కాలంగా వివిధ రూపాల్లో పోరాటాలు సాగిస్తున్న రైతులు 129 రోజులపాటు రిలే నిరాహార దీక్షలకు దిగారు. కొన్ని రోజుల నుంచి పోరాటాన్ని మరింత ఉధృతం చేశారు. గ్రామాల నుంచి రైతులంతా రోడ్డుపైకి వచ్చి పెద్ద ఎత్తున నిరసన చేపట్టడంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఈ క్రమంలో కొందరు రైతులపై పోలీసులు కేసులు కూడా నమోదు చేశారు. వీటిని ఎత్తివేయాలని మళ్లీ రైతులు పోలీసు స్టేషన్ ఎదుట పురుగు మందు డబ్బాలు చేతపట్టుకొని నిరసన తెలపడం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. చివరకు ప్రభుత్వం దిగొచ్చి ఈ పరిశ్రమను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది.

కలెక్టర్ చర్చలు సఫలం

బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల రైతులతో చర్చలు జరిపారు. పరిశ్రమ పనులను నిలిపివేస్తున్నట్టు ప్రకటించారు. అనంతరం ఈ పరిశ్రమను రద్దు చేయాలని ప్రభుత్వానికి నివేదిక పంపించినట్టు రైతులతో చెప్పడంతో దీక్షలు విరమించేందుకు అంగీకరించారు. ఈ సందర్భంగా రైతులపై నమోదైన కేసులను కూడా ఎత్తేయాలని కోరగా.. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ హామీనిచ్చారు. అనంతరం ఉన్నతాధికారులు గ్రామానికి వెళ్లి విషయం చెప్పడంతో ఆయా గ్రామాల్లో సంబురాలు మిన్నంటాయి.

సోషలిజం కోసం యువత ఆలోచించాలి

- భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

షాహిద్ భగత్ సింగ్ కలలుగన్న సోషలిజం కోసం యువత, విద్యార్థి లోకం ఆలోచించాలని భగత్‌సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్ అన్నారు. హైదరాబాద్‌లో రెండ్రోజుల పర్యటనలో భాగంగా ఆయన బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి వచ్చారు. గాంధీనగర్, జగద్గిరిగుట్ట, మక్దుమ్ నగర్, భగత్ సింగ్ మార్గ్ ప్రాంతాల్లో ఉన్న భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం గాజుల రామారంలోని విన్ పాలస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 600 మంది విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ.. భగత్ సింగ్ చిన్నతనంలోనే సొంతంగా చదివి ఆలోచించే గుణం కలిగి ఉండేవరని, అందుకే సమాజంలో జరిగిన అన్ని అన్యాయాలనూ ప్రశ్నిస్తూ వాటికి శాస్త్రీయమైన సమాధానాలు రాబట్టేవారని తెలిపారు. మత, కుల, లింగం లాంటివి మనుషులను విభజిస్తున్నాయని, అలాంటి విభజన ఉండొద్దంటే ఈ దేశంలో అందరూ సమానులే అనే భావన తీసుకురావాలని 17 సంవత్సరాల వయసులోనే నౌజవాన్ సభ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ప్రజలు కులం, మతం అనే అభిప్రాయాల నుంచి దూరంగా ఉండాలని, శాస్త్రీయమైన విద్యను అభ్యసించాలని కోరుకున్నారని చెప్పారు. ఈ దేశ సంపద కొంత మంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా అందరికీ చెందాలని, దాన్ని కేవలం సోషలిస్టు వ్యవస్థతోనే సాధించొచ్చని అన్నారు. భగత్ సింగ్ విప్లవకారుడిగా మారడానికి కారణం చదువని, ఆ విజ్ఞానాన్ని ఆచరణలో చూపాడు కాబట్టే ఆయన ఇంతమందికి నేటికీ స్ఫూర్తిగా, చైతన్యం అందిస్తూనే ఉన్నారన్నారు. విద్యార్థులు భగత్ సింగ్ గురించి చదవాలని, మాట్లాడాలని సూచించారు. నేడు భగత్‌సింగ్ బతికుంటే మత రాజకీయాల ను వ్యతిరేకించేవారన్నారు. గాంధీనగర్‌లో ఠాగూర్ పాఠశాల విద్యార్థులు ఆయనకు ఘనస్వాగతం పలకగా.. జగద్గిరిగుట్ట, భగత్ సింగ్ మార్గ్‌లో సీపీఐ నాయకులు, విన్ పాలస్ ఫంక్షన్ హాల్లో నేతాజీ విద్యార్థులు వేదిక పైకి ఆహ్వానించారు.

సంఘమిత్ర, పటేల్, ఫ్రీడమ్, నాగార్జున, సాధన, బాపూజీ పాఠశాల విద్యార్థులు దేశభక్తి గేయాలపై నృత్యాలు చేశారు. వారికి బహుమతులు అందజేశారు. ప్రజానాట్య మం డలి అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఉప్పలయ్య, జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, భాస్కర్ బృందం, వెంకటా చారి బృందం దేశభక్తి పాటలు పాడి విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపారు. కార్యక్రమ నిర్వాహకులు అఖిల భారత యువజన సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్, వెంకటేష్ నాయకత్వం వహించి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి ఈ.ఉమామహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కిషన్, జనవిజ్ఞాన వేదిక నాయకులు రావుల వరప్రసాద్, సీపీఐ రాష్ట్ర నాయకులు కె.ఏసురత్నం, మహిళా సమాఖ్య నాయకురాలు హైమావతి తదితరులు పాల్గొన్నారు.

కోతుల బెడద

- దాడి చేసి తీవ్రంగా గాయపరుస్తున్న వైనం
- పంటల ధ్వంసం.. బెంబేలెత్తుతున్న జనం



నవతెలంగాణ-పెద్దవూర

నల్లగొండ జిల్లాలో కోతుల సంఖ్య రోజురోజుకూ విపరీతంగా పెరుగుతోంది. గుంపులుగా తిరుగుతూ జనంపై దాడి చేస్తున్నాయి.. ఏ పంటా చేతికొచ్చే పరిస్థితి లేదు. పెద్దవూర మండలంలోని అన్ని గ్రామాల్లోనూ కోతులు ప్రజలపై దాడి చేసి గాయపరుస్తూ హడలెత్తిస్తున్నాయి. నాయినవానికుంట, పర్వేదుల, చలకుర్తి, బోనూతల, కుంకుడు చెట్టుతండా, నీమా నాయక్‌తండా, బెట్టేలతండా, కోమటికుంటతండా, చలకుర్తి, ఉట్లపల్లి గ్రామాల్లో ప్రజలు కోతులు భయంతో వణికిపోతున్నారు. పిల్లలపై, వృద్ధులపై దాడి చేస్తూ గాయపరుస్తున్నాయి. కోతుల దాడిలో గాయపడిన వారు టీకాలు తీసుకోవడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. గ్రామాల్లో కిరాణ సామాన్లు ఉప్పు, పప్పు కొనుక్కోవడానికి వెళ్లాలన్నా భయపడుతూ వెళుతున్నారు. అంతేకాకుండా పంటలను ధ్వంసం చేస్తుండటం వల్ల వేరుశనగ, పెసలు, కందులు, మొక్కజొన్న, జొన్న, బొబ్బర్లు, కూరగాయల తోటలు వేయడం లేదు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వరి పైరు పొట్టదశకు రాగానే కోతులు పొట్టలను కొరికేస్తున్నాయి. పంటలను రక్షించుకునేందుకు ప్రయత్నం చేస్తున్న రైతులపైనా కోతులు దాడులు చేస్తున్నాయి. చివరికి ఇండ్లల్లో చొరబడి అన్నం, కూరలు తింటున్నాయని, వెళ్లగొట్టబోతే దాడి చేస్తున్నాయని పలువురు ఆందోళన చెందుతున్నారు. కోతుల నుంచి పంటలను, తమను కాపాడాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

నేరపూరిత కుట్ర లేదు

న్యూఢిల్లీ: ఎన్డీటీవీ మాజీ డైరెక్టర్లు ప్రణయ్ రాయ్, రాధిక రాయ్‌లకు ఊరట లభించింది. వారిపై ఉన్న అవినీతి, ఫ్రాడ్ కేసును సీబీఐ మూసేసింది. ముందుగా ఊహించినట్టుగానే 2017 నాటి కేసులో అన్ని అభియోగాల నుంచి వారికి క్లీన్‌చిట్ ఇచ్చింది. ఐసీఐసీఐ బ్యాంకు అందించిన రూ.375 కోట్ల రుణం విషయంలో అవినీతి, కుట్ర, అవకతవకలున్నాయంటూ వారిపై ఉన్న ఆరోపణలను సీబీఐ క్లోజ్ చేసింది. సీబీఐ నివేదికను ఒక వార్త సంస్థ సంపాదించింది.

సీబీఐ నివేదిక సమాచారం ప్రకారం.. ఐసీఐసీఐ బ్యాంకుకు ఉద్దేశపూర్వకంగా రూ.48 కోట్లకుపైగా నష్టానికి కారకులయ్యారని 2017లో ప్రణయ్‌రాయ్, రాధికారాయ్‌లపై కేసు నమోదైంది. అయితే, ఈ కేసులో ఎలాంటి నేరపూరిత కుట్ర కానీ,ఏ ప్రభుత్వాధికారి లేదా ఐసీసీఐ బ్యాంకు ఆఫీసర్లు అధికారాన్ని దుర్వినియోగపర్చినట్టు కానీ లేదని సీబీఐ తన ముగింపు నివేదికలో పేర్కొన్నది. ఈనెల 12న రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి శైలేంద్ర మాలిక్ తన ఉత్తర్వులో దీనిని వివరించారు.

ప్రణయ్‌రాయ్, రాధికలు ఆర్‌ఆర్‌పీఆర్ హోల్డింగ్ ప్రయివేటు లిమిటెడ్‌తో కలిసి కొందరు ఐసీఐసీఐ బ్యాంకు అధికారులతో నేరపూరిత కుట్రలో ప్రవేశించారనీ, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949లోని సెక్షన్ 19(2)ను ఉల్లంఘించారని 2008-09లో సీబీఐ ఆరోపించింది. ఏ కంపెనీలోనైనా బ్యాంకింగ్ కంపెనీ షేర్లను కలిగి ఉండకూడదని ఈ సెక్షన్ వివరిస్తుంది. అయితే, అడ్వాన్స్ లోన్ కింద ఐసీఐసీఐ బ్యాంకు రూ.375 కోట్లను అందించిందనీ, ఎన్డీటీవీలో అప్పటి ప్రమోటర్ల మొత్తం షేర్‌హోల్డింగ్‌ను తాకట్టుగా తీసుకున్నదని సీబీఐ ఆరోపించింది. రుణంపై వడ్డీ రేటును 19 శాతం నుంచి 9.5 శాతానికి తగ్గించిందనీ, దానితో బ్యాంకుకు రూ.48 కోట్ల నష్టమని పేర్కొన్నది.

అయితే, సీబీఐ తన ముగింపు నివేదికలో దీనిపై ఒక స్పష్టతకు వచ్చింది. ఇందులో ఎలాంటి అవకతవకలు, కుట్ర, అవినీతి, అధికార దుర్వినియోగం లేవనీ, అవన్నీ సాధారణ వ్యాపార లావాదేవీలేనని గుర్తించింది. వడ్డీ రేటు తగ్గింపు ఈ ఒక్క విషయంలో జరగలేదనీ, 2007 నుంచి 2010 మధ్య 83 లోన్లలోనూ జరిగిందని సీబీఐ పేర్కొన్నది. అలాగే, ఆర్‌ఆర్‌పీఆర్ ప్రయివేటు లిమిటెడ్‌కు రూ.375 కోట్ల రుణం మంజూరు అయిన విషయం పైనా సీబీఐ తన నివేదికలో స్పష్టతకు వచ్చింది.

బిబి రేటింగ్ కలిగి ఉన్న ఇతర కంపెనీలకు కూడా ఐసీఐసీఐ బ్యాంకు అలాంటి రుణాలను అందించిందని పేర్కొన్నది. 2008-09, 2009-10 ఆర్థిక సంవత్సరంలో బిబి, తక్కువ రేటింగ్ ఉన్న రుణ గ్రహీతలకు ఐసీఐసీఐ బ్యాంకు రూ.8400 కోట్ల లోన్లను అందించిందని సీబీఐ తన ముగింపు నివేదికలో పేర్కొన్నది. లోన్ విషయంలో బ్యాంకింగ్ నియంత్రణ చట్టంలోని సెక్షన్ 19(2) ఉల్లంఘన జరగలేదని వివరించింది.

బీఆర్ఎస్ గురుకుల బాట

- 30 నుంచి 7వ తేదీ వరకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ
- గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులపై అధ్యయనం: కేటీఆర్


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 30 నుంచి 7వ తేదీ వరకు గురుకుల బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీని ఏర్పాటు చేశామనీ, ఈ కమిటీ సహ సభ్యులుగా డాక్టర్ ఆంజనేయులు గౌడ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, రాజారామ్ యాదవ్, వాసుదేవ రెడ్డి ఉంటారని చెప్పారు. ఆ కమిటీ గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీల్లో పరిస్థితులను అధ్యయనం చేసి నివేదికను పార్టీకి సమర్పిస్తుందని తెలిపారు. అక్కడి స్థితిగతులు, సౌకర్యాలను, పరిస్థితులను తెలుసుకోనుంది. విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఎదుర్కొంటోన్న సమస్యలు, తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేస్తుందని తెలిపారు.

విద్యార్థుల మరణాలను నివారించటం విఫలమవటం, వారికి నాణ్యమైన ఆహారాన్ని అందించలేకపోతున్న దానిపై ప్రభుత్వమే ఆత్మవిమర్శ చేసుకోవాలని కేటీఆర్ సూచించారు. అదే విధంగా కమిటీ నివేదికలో ప్రస్తావించే అంశాలను తాము శాసనసభలో లేవనెత్తుతామని కేటీఆర్ తెలిపారు. 11 నెలల్లో 48 మంది విద్యార్థుల మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు చనిపోతున్నా సమీక్షించే తీరిక లేకుండా సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీకి తిరగడానికే సరిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకుల బాట కార్యక్రమానికి ఎంఎల్ఏ, ఎమ్మెల్సీ, ఎంపీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, విద్యార్థి విభాగం నాయకులకు సహకారం అందించాలని కేటీఆర్ సూచించారు. బాలికల విద్యాసంస్థల్లో పార్టీ తరఫున విద్యార్థి విభాగం మహిళా నాయకులు, పార్టీ మహిళా నాయకులు సందర్శిస్తారని కేటీఆర్ తెలిపారు. జడ్పీ చైర్మెన్లు ఎంపీపీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మహిళా సీనియర్ నాయకులు బాలికల సమస్యలను అధ్యయనం చేసి నివేదిక ఇస్తారని చెప్పారు. ఏడాదిలో 48 మంది విద్యార్థులు మరణిస్తే, విద్యా సంస్థల్లో ఉన్న దుర్భరమైన పరిస్థితులను తట్టుకోలేక 23 మంది ఆత్మహత్యలు చేసుకున్నారనీ, ఎనిమిది మంది అనుమానాస్పదంగా మరణించారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. నలుగురు విషాహారం తిని, మరో 13 మంది అనారోగ్యంతో చనిపోయారన తెలిపారు. 38 సార్లు ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగితే 886 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలు కాగా నలుగురు మరణించారని చెప్పారు. విద్యార్థినీ శైలజ మరణం మరవక ముందే మహబూబ్‌నగర్ జిల్లాలో వరుసగా ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరగడం ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో చెబుతున్నదని విమర్శించారు. పాలనానుభవం లేని సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్ద పెట్టుకుని నిర్లక్ష్యంగా వ్యవహరించడం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని విమర్శించారు. 28 సార్లు ఢిల్లీకి వెళ్లేందుకు సమయమున్న రేవంత్ రెడ్డికి ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు చనిపోతున్నా సమీక్షించేందుకు ఒక్కసారి సమయం దొరకలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల కు నాణ్యమైన ఆహారం, వారి బాగోగులు చూసుకోవడం చేతకాని దద్దమ్మ ప్రభుత్వమని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరితే బీఆర్ఎస్వీ నాయకుల ను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని చెప్పారు. రేవంత్ సర్కార్ గురుకుల, పాఠశాల విద్యను పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిందని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్రలో భాగంగా రేవంత్ రెడ్డి ఇంత నిర్దయగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మొదటి సంఘటన జరి గినప్పుడే ఈ సీఎం స్పందించి ఉంటే విద్యార్థుల మరణాలు జరిగి ఉండేవి కావని అభిప్రాయం వ్యక్తం చేశారు.

చల్లటి వాతావరణంలో వేడి వేడిగా ఏదైనా తాగాలనిపిస్తుంది. అందుకు సూప్‌లు బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. ఇవి శరీరంలో వెచ్చదానాన్ని పెంచుతాయి. చలి నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అలాగే పోషకాలు ఉండే వాటితో సూప్ చేసుకుంటే ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. రెస్టారెంట్ స్టయిల్‌లో చేసుకునే కొన్ని రకాల సూప్‌లు నేటి మానవిలో...

చల్లటి వాతావరణంలో వేడివేడిగా..



క్యారెట్, అల్లం సూప్

కావలసిన పదార్థాలు : క్యారెట్ - 400 గ్రాములు (కడిగి సన్నగా తరగాలి), ఓ ఇంచు అల్లం (చిన్న ముక్కలుగా తరగాలి), వెల్లుల్లి రెబ్బలు - ఆరు, బిర్యానీ ఆకు - ఒకటి, మిరియాలు - ఒక స్పూను. ఉల్లిపాయ - ఒకటి, నూనె - ఒక స్పూను, ఉప్పు - రుచికి సరిపడా. నీరు - ఒక లీటరు.

తయారీ విధానం : ముందుగా స్టవ్‌పై ఓ ప్యాన్ పెట్టుకొని నూనె పోయాలి. నూనె వేడెక్కాక బిర్యానీ ఆకు, వెల్లుల్లి, మిరియాలు, అల్లం ముక్కలు వేసి సుమారు రెండు నిమిషాల పాటు వేగనివ్వాలి. దాంట్లో తరిగిన క్యారెట్ ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు వేయాలి. కొద్దిగా వేగాక అర లీటర్ వరకు నీరు పోయాలి. క్యారెట్, ఉల్లిపాయ ముక్కలు మెత్తగా అయ్యే వరకు మీడియం మంటపై మూతపెట్టి ఉడికించుకోవాలి. మధ్యమధ్యలో కలుపుతుండాలి.

క్యారెట్ ముక్కలు పూర్తిగా ఉడికాక.. ఆ మిశ్రమాన్నంతా మిక్సీ జార్‌లో వేసుకోవాలి.



దీన్ని మెత్తగా ప్యూరీలా గ్రైండ్ చేసుకుని వడగట్టుకోవాలి. ఈ మిశ్రమాన్ని మళ్లీ ఓ ప్యాన్‌లో మరికొద్ది నీళ్లు పోసుకొని స్టవ్‌పై బాగా మరిగించాలి. రుచికి సరిపడా ఉప్పు వేసుకోవాలి. సూప్ బాగా మరిగాక స్టవ్ ఆఫ్ చేసుకోవటమే. అంతే క్యారెట్ అల్లం సూప్ రెడీ అవుతుంది. కాస్త తియ్యగా, ఘాటుగా ఈ సూప్ అదిరిపోతుంది. అయితే, ఘాటు తక్కువగా ఉండాలనుకునే వారు అల్లం, మిరియాలు కాస్త తక్కువ వేసుకోవచ్చు. వేడివేడిగా ఈ సూప్ తాగితే అద్భుతంగా ఉంటుంది.


శరీరంలో రోగ నిరోధక శక్తి మెరుగుపరుస్తుంది. క్యారెట్, అల్లంలో యాంటీఆక్సిడెంట్లతో పాటు ముఖ్యమైన విటమిన్స్, మినరల్స్ ఉంటాయి. దీనివల్ల శరీరంలో ఇమ్యూనిటీ పెరుగుతుంది.

టమాట సూప్

కావలసిన పదార్థాలు : వెల్లుల్లి రెబ్బలు- నాలుగు, టమాటాలు-అర కేజీ, బటర్ - రెండు స్పూన్లు, ఉల్లిపాయ తరుగు - రెండు స్పూన్లు, బిర్యానీ ఆకు - ఒకటి, మిరియాలు-అర స్పూన్, క్యారెట్ ముక్కలు- పావు కప్పు, బీట్ రూట్ - ఒకటి (చిన్నది), ఉప్పు-రుచికి సరిపడా, షుగర్ -ఒక స్పూను, మిరియాల పొడి-పావు చెంచా, మిల్క్ బ్రెడ్ - రెండు. నూనె- వేయించడానికి సరిపడా.

తయారీ విధానం : ముందుగా స్టవ్‌పై పాన్ పెట్టి బటర్ వేసుకోవాలి. బటర్ కరిగిన తర్వాత కచ్చాపచ్చాగా చేసిన వెల్లుల్లి రెబ్బలు, బిర్యానీ ఆకు, మిరియాలు, ఉల్లిపాయ ముక్కలు వేసి ఫ్రై చేయాలి. ఉల్లిపాయలు వేగిన తర్వాత క్యారెట్ ముక్కలు వేసి మగ్గించాలి. రెండు నిమిషాల తర్వాత బీట్‌రూట్ ముక్కలు వేసి బాగా కలపాలి. (సూప్‌లో ఆర్టిఫిషియల్ కలర్స్ వాడకుండా మంచి రంగు రావడానికి కొన్ని బీట్ రూట్ ముక్కలు వేసుకోవాలి)

కొద్దిసేపటి తర్వాత టమాటా ముక్కలు వేసుకుని బాగా కలుపుకోవాలి. (టమాటాలు బాగా పండినవి అయితే, సూప్ రుచిగా ఉంటుంది) ఇప్పుడు ఇందులో ఉప్పు, కొద్దిగా చక్కెర వేసి కలుపుకోవాలి. తర్వాత 2 గ్లాసుల నీళ్లు పోసి మూతపెట్టి, టమాటాలు మెత్తగా ఉడికించుకోవాలి. టమాటాలు ఉడికిన తర్వాత స్టౌ ఆఫ్ చేయాలి. ఈ మిశ్రమం చల్లారిన తర్వాత మిక్సీ గిన్నెలో వేసి గ్రైండ్ చేసుకోవాలి.



(వేడి మీద వేస్తే మిక్సీ లోంచి చిందిపోతుంది) ఇప్పుడు టమాటా ప్యూరీ మిశ్రమాన్ని వడగట్టుకోవాలి. అందులో రుచికి సరిపడా ఉప్పు, మిరియాల పొడి వేసి కలుపుకోవాలి. స్టౌ మీడియం ఫ్లేమ్‌లో పెట్టి వడగట్టిన మిశ్రమానికి మరికొద్దిగా నీళ్లపోసి ఒక పొంగు వచ్చేంత వరకు ఉడికించుకోవాలి. తర్వాత మిల్క్ బ్రెడ్ చిన్నగా కట్ చేసుకోవాలి. ఇప్పుడు కడాయిలో నూనె వేసి బ్రెడ్ స్లైసెస్ వేసుకోవాలి. అవి గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చే వరకూ ఫ్రై చేసుకుని సూప్‌లో వేసుకోవాలి. ఇలా చేసుకుంటే రెస్టారెంట్ స్టైయిల్‌లో టమాటా సూప్ రెడీ.

చికెన్ సూప్

కావలసిన పదార్థాలు : చికెన్ - 250 గ్రాములు (బోన్ లెస్), ఉల్లిపాయ - 1, వెల్లుల్లి రెబ్బలు - 3, నిమ్మకాయ - సగం, కొత్తిమీర - ఒక కట్ట, బిర్యానీ ఆకులు - 2, లవంగాలు - 4, ఉప్పు - రుచికి తగినంత, మిరియాల పొడి - చిటికెడు, మొక్కజొన్న - అర కప్పు, క్యారెట్ - ఒకటి, క్యాప్సికమ్ - ఒకటి, స్ప్రింగ్ ఆనియన్ - ఒకటి, కార్న్ పౌడర్ - ఒక స్పూను.

తయారీ విధానం : ముందుగా ఉల్లిపాయను సన్నగా తరుగుకోవాలి. ఇప్పుడు ఓ గిన్నెలో నీళ్లు వేసి..బోన్ లెస్ చికెన్, ఉల్లిపాయ ముక్కలు వేయాలి. దానిలోనే వెల్లుల్లి



రెబ్బలు, నిమ్మబద్ద, బిర్యానీ ఆకులు, కొత్తిమీరు, ఉప్పు, మిరియాల పొడి వేసుకోవాలి. ఇప్పుడు స్టౌవ్ వెలిగించి దానిని మరగనివ్వాలి. బాగా ఉడికిన తర్వాత స్టౌవ్ ఆపేయాలి. ఉడికిన చికెన్ ముక్కలను వేరుచేసుకొని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. మిగిలిన ముక్కలను కూడా ఒక గిన్నెలోకి తీసుకొని బాగా స్మాష్ చేసుకొని అదే నీటిలో కలుపుకోవాలి. ఇపుడు కట్ చేసుకున్న చికెన్ ముక్కలు, మొక్కజొన్న గింజలు వేసుకోవాలి. కొత్తిమీర తురుము, చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకున్న క్యాప్సికమ్‌ను వేసి మరోసారి ఉడికించుకోవాలి. ఇప్పుడు ఒక స్పూను కార్న్ పౌడర్‌ను నీళ్ల వేసి కలిపి.. దానిని సూప్‌లో వేసి బాగా కలపాలి. ఈ కార్న్ పొడి వేయడం వల్ల సూప్ చిక్కబడుతుంది.

దానిలో స్ప్రింగ్ ఆనియన్స్ ముక్కలు వేసుకోవాలి. అలాగే బటర్ కూడా వేసుకోవాలి. మూతపెట్టి మరో రెండు నిమిషాలు ఉడికించుకుంటే వేడి వేడి చికెన్ సూప్ రెడీ.

జొన్న, గుమ్మడి సూప్

కావలసిన పదార్థాలు : జొన్నపిండి - మూడు స్పూన్లు, గుమ్మడి ముక్కలు - 350 నుంచి 400 గ్రాములు, ఉల్లిపాయ - ఒకటి, పుదీనా ఆకులు - అరకప్పు, ఉప్పు- రుచికి సరిపడా, మిరియాల పొడి - అర స్పూను, నెయ్యి - ఒకటిన్నర టేబుల్ స్పూన్లు, జీలకర్ర - అర స్పూను, వాము - కొద్దిగా, వెల్లుల్లి రెబ్బలు



- నాలుగు, నిమ్మకాయ - ఒకటి. కొత్తిమీర తరుగు - కొద్దిగా,

తయారీ విధానం : ఇందుకోసం ముందుగా స్టౌపై కడాయి పెట్టుకొని జొన్నపిండిని లో ఫ్లేమ్ మీద మంచి సువాసన వచ్చేంత వరకు వేయించుకొని పక్కనుంచుకోవాలి. ఇప్పుడు స్టౌ మీద మరో పాన్ పెట్టుకొని 750 - 800ఎంఎల్ వాటర్ పోసుకొని మరిగించుకోవాలి. నీళ్ల వేడెక్కి మరుగుతున్నప్పుడు అందులో మీడియం సైజ్‌లో కట్ చేసుకున్న తీపి గుమ్మడి ముక్కలు, కాస్త పెద్దగా తురుముకున్న ఉల్లిపాయ ముక్కలు వేసి మెత్తగా ఉడికించుకోవాలి.

ఆ విధంగా ఉడికించుకున్నాక పుదీనా ఆకులు వేసి కలిపి మరో మూడు నిమిషాల పాటు ఉడికించుకోవాలి. ఆ తర్వాత స్టెయినర్ సహాయంతో ఆ వాటర్‌ని ఒక బౌల్‌లోకి వడకట్టుకోవాలి. ఇప్పుడు మిక్సీ జార్ తీసుకొని అందులో స్టెయినర్‌లో ఉన్న వడకట్టుకున్న గుమ్మడి, ఉల్లి, పుదీనా ఆకుల మిశ్రమాన్ని వేసుకోవాలి. ఆపై ముందుగా వేయించుకున్న జొన్నపిండిని కూడా యాడ్ చేసుకొని గుమ్మడి ముక్కల మిశ్రమాన్ని ఉడికించుకున్న వాటర్‌ని కొద్దిగా పోసుకొని కాస్త బరకగా గ్రైండ్ చేసుకోవాలి. అనంతరం స్టౌపై కడాయి పెట్టుకొని వడకట్టుకున్న గుమ్మడి ముక్కలు ఉడికించిన వాటర్‌ని పోసుకోవాలి. ఆపై అందులో మీరు గ్రైండ్ చేసుకున్న మిశ్రమాన్ని కలుపుతూ కొద్దికొద్దిగా యాడ్ చేసుకోవాలి. ఆ తర్వాత మీడియం ఫ్లేమ్ మీద మిశ్రమం చిక్కగా మారేంత వరకు ఉడికించుకోవాలి. అలా ఉడికించుకునేటప్పుడే అందులో రుచికి సరిపడా ఉప్పు, మిరియాల పొడి వేసుకోవాలి. సూప్ రెండు, మూడు పొంగులు రాగానే మంటను లో ఫ్లేమ్‌లోకి మార్చుకుని కొద్దిసేపు మరిగాక స్టవ్ ఆఫ్ చేయాలి. ఇప్పుడు ఇంకో బర్నర్ మీద ఒక చిన్న కడాయి పెట్టుకొని నెయ్యి వేసుకోవాలి. అది కరిగి కాస్త వేడయ్యాక జీలకర్ర వేసి చిట్లనివ్వాలి. ఆపై వాము వేసి 5 సెకన్లు వేయించుకోవాలి. ఆ తర్వాత సన్నగా కట్ చేసుకున్న వెల్లుల్లి తరుగు వేసుకొని లైట్ గోల్డెన్ కలర్ వచ్చేంత వరకు వేపుకొని స్టౌ ఆఫ్ చేసుకోవాలి. దాన్ని సూప్‌లో పోసుకుని మిక్స్ చేసుకోవాలి. ఇక చివరగా కొద్దిగా కొత్తిమీర తరుగు చల్లుకొని, నిమ్మరసం పిండుకొని వేడివేడిగా సర్వ్ చేసుకుంటే చాలు. ఎంతో టేస్టీగా ఉండే "జొన్న గుమ్మడికాయ సూప్" రెడీ! ■

డస్ట్ అలర్జీ వేధిస్తోందా?

ప్రస్తుత వాతావరణ కాలుష్యం నేపథ్యంలో డస్ట్ అలర్జీ బారిన పడుతోన్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. చిన్న దుమ్ముకే తుమ్ములు రావడం, ముక్కు కారడం, కళ్లలో దురద, కళ్లు ఎర్రబడడం, గొంతులో నొప్పి వంటి సమస్యలకు దారి తీస్తుంది. శ్వాస సంబంధిత సమస్యలు కూడా ఎక్కువతున్నాయి.



- ఒకసారి డస్ట్ ఎలర్జీ బారిన పడ్డామంటే.. తగ్గడం అంత సులువుకాదు. కొన్ని రకాల నేచురల్ టిప్స్ ద్వారా దీనికి చెక్ పెట్టొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఎన్ని మందులు వాడినా తగ్గని డస్ట్ అలర్జీని కొన్ని రకాల వంటింటి చిట్కాలతో చెక్ పెట్టొచ్చని అంటున్నారు. ఇంతకీ ఆ నేచురల్ టిప్స్ ఏంటో చూద్దాం...
- డస్ట్ అలర్జీని చెక్ పెట్టడంలో రాక్‌సాల్ట్ బాగా ఉపయోగపడుతుంది. ఒక కప్పు వేడి నీటిలో రాక్ సాల్ట్‌ను కరిగించి ఆ నీటిని ఆవిరి పట్టాలి. ఇలా చేయడం వల్ల ముక్కు శుభ్రపడుతుంది. గొంతు నొప్పి, వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. దుమ్ము బ్యాక్టీరియా నాశనం అవుతుంది.
- డస్ట్ అలర్జీ ఉన్న వారిలో అల్లం, తేనె కూడా బాగా ఉపయోగపడుతుంది. ఈ రెండింటిలో ఉండే నేచురల్ యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు డస్ట్ అలర్జీని దూరం చేస్తుంది. ఒక చెంచా తేనెలో అల్లం రసం కలిపి ప్రతీరోజూ ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే డస్ట్ అలర్జీ దూరమవుతుంది. శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.
- శీతాకాలంలో డస్ట్ అలర్జీ మరింత ఎక్కువయ్యే అవకాశాలు ఉంటాయి. ముఖ్యంగా శ్వాసకోశ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇలాంటి సమయంలో పసుపు, తులసి ఆకులు క్రియాశీలకంగా ఉపయోగపడతాయి. తులసి ఆకులను ఉడకబెట్టి, అందులో పసుపు వేయాలి. అనంతరం నీరు సగం అయ్యే వరకు వేడి చెయ్యాలి. గోరు వెచ్చ చేసుకొని ఈ నీటిని తాగాలి. ఇది శరీరంలోని విషాన్ని తొలగిస్తుంది.
- రాత్రి పడుకునే ముందు కొబ్బరి నూనె మసాజ్ చేసుకున్నా మంచి ఫలితం ఉంటుంది. ముక్కు, గొంతు దగ్గర కొబ్బరి నూనెను మసాజ్ చేయాలి. ఇది శ్వాస తీసుకోవడంలో తలెత్తే ఇబ్బందుల నుంచి ఉపశనం కలిగిస్తుంది. ■

గ్రూపులొద్దు.. కలిసి పని చేయండి

(మొదటిపేజీ తరువాయి)

తన ఛాంబర్‌లో ప్రధాని నరేంద్ర మోడీ... తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గొడెం నగేశ్, ధర్మపురి అర్వింద్, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు, రాజ్యసభ సభ్యులు డా లక్ష్మణ్, ఎమ్మెల్యేలు రాజా సింగ్, కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, పాయల్ శంకర్, రాకేశ్ రెడ్డి, పాల్వాయి హరీష్‌బాబు, రాం రావు పవార్, సూర్య నారాయణ, బీజేపీ ఎమ్మెల్సీ, మొత్తం 16 మంది హాజరయ్యారు. దాదాపు అరగంట పాటు సాగిన ఈ సమావేశంలో తొలుత కిషన్ రెడ్డి, డీకే అరుణ ప్రధానికి రాష్ట్ర నేతలను పరిచయం చేశారు. ఒక్కొక్కరుగా ప్రధానికి శాలువా కప్పారు.

అనంతరం వారి వారి నియోజక వర్గాల్లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరగాల్సిన అభివద్ధి పనులు, కేంద్ర సాయానికి సంబంధించిన వివరాలను ప్రధానికి డీకే అరుణ అందజేశారు. ఆ ఫైల్‌ను తీసుకున్న తర్వాత... తాజా ఎన్నికల్లో తెలంగాణ లో పార్టీ అధికారంలోకి రాకపోవడానికి గల కారణాలను ఒకొక్కటిగా ప్రధాని ప్రస్తావించారు. ఈ దిశలో రాష్ట్ర నేతలు గ్రూపులుగా ఏర్పడ్డ తీరు, ఆ గ్రూపుల ద్వారా ఒకరిపై ఒకరు చేసుకుంటున్న విమర్శలను వెల్లడించారు. ఇందులో భాగంగా ఎన్నికల ముందు పార్టీ అధ్యక్ష బాధ్యతల్లో మార్పులు చేయాల్సి వచ్చిందని చెప్పినట్లు తెలిసింది. అయినప్పటికీ... ఇంకా గ్రూపు రాజకీయాలు కొనసాగుతున్నాయని, ఇలాంటి తీరు సరికాదని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. నేతలంతా ఏం చేస్తారో తనకు తెలియదని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కాషాయ జెండా ఎగరాలని చెప్పారు.

మహారాష్ట్రను స్ఫూర్తిగా తీసుకోండి

సాధారణంగా తక్కువ మాట్లాడి, ఎక్కువ వినేందుకు ఇష్టపడే మోడీ... రాష్ట్ర నేతల మీటింగ్‌లో మాత్రం క్లాస్ పీకేందుకే టైం కేటాయించినట్టు తెలిసింది. దాదాపు అరగంటలో 20 నిమిషాల పాటు ముఖ్యనేతల్లో క్షీణించిన సఖ్యతను ఏకరువు పెట్టారు. తద్వారా పార్టీకి జరిగిన నష్టం, కింది స్థాయి కార్యకర్తల్లో నెలకొన్న గందరగోళం పై క్లారిటీ ఇచ్చారు. ఈ దిశలో నేత ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షించే పరిస్థితి ఉండదన్నారు. బీజేపీ హైకమాండ్ కేవలం వ్యూహాలు, కావాల్సిన సపోర్ట్ మాత్రమే ఇస్తుందని... క్షేత్ర స్థాయిలో పార్టీని పటిష్టం చేసేది రాష్ట్ర నాయకులే అని తేల్చి చెప్పారు. ఆ విషయంలో తెలంగాణలో నేతల మధ్య నెలకొన్న వ్యక్తిగత విబేధాలు, దూరం పార్టీకి తీవ్ర నష్టాన్ని చేకూర్చుతున్నాయని అభిప్రాయపడ్డారు. బీజేపీ హైకమాండ్ కేవలం అనుసరించాల్సిన వ్యూహాలు, కావాల్సిన సపోర్ట్ మాత్రమే ఇస్తుందని... క్షేత్ర స్థాయిలో పార్టీని పటిష్టం చేసేది రాష్ట్ర నాయకులే అని తేల్చి చెప్పారు. ఆ విషయంలో తెలంగాణలో నేతల మధ్య నెలకొన్న వ్యక్తిగత విబేధాలు, దూరం పార్టీకి తీవ్ర నష్టాన్ని చేకూర్చుతున్నాయని అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ గ్రాండ్ విక్టరీని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ విజయం వెనక కీలక నేతలతో పాటు కింది స్థాయి కార్యకర్త వరకు కలిసికట్టుగా పని చేసిన తీరును వివరించారు. అలాగే గుజరాత్ ఎన్నికల్లో, మున్సిపల్ స్థాయి ఎలక్షన్స్‌లో బీజేపీ ప్రణాళికలు, విజయాలను నేతలకు హితబోధ చేశారు.

ప్రజా సమస్యలపై పోరాడండి

నియోజకవర్గాల వారీగా అభివద్ధి చేయాలనే విజ్ఞప్తులే కాదని... ప్రజా సమస్యలపై పోరాడాలని ప్రధాని మోడీ దిశా నిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ, అభివద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో మరింత బలంగా తీసుకెళ్లాలని చెప్పారు. గడప గడపకు బీజేపీ పార్టీ స్టాండ్‌ను తీసుకెళ్లాలన్నారు. తెలంగాణలో బీజేపీకి ఇంకా మంచి ఆదరణ ఉందని తన సర్వే రిపోర్ట్‌లో తెలిసినట్లు వివరించారు. కుటుంబ పాలన, అహంకారం, అవినీతి అంశాలు బీఆర్ఎస్ పార్టీని ముంచేశాయన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా ప్రజల్లో రోజు రోజుకు విశ్వాసం, నమ్మకం సన్నగిల్లుతున్నట్టు తేలిందన్నారు.

వాామ్మో..దొంగ నోట్లు

(మొదటిపేజీ తరువాయి)

తీయడంలో పూర్తిగా విఫలమైన బీజేపీ సర్కార్.. కనీసం దేశంలో నకిలీ నోట్లను అరికట్టలేకపోయింది. మూడేండ్లలో దొంగనోట్లు మూడు రెట్లు పెరిగిపోయాయి. 2018-19 నుంచి 2022-23 వరకు నకిలీ రూ.500 నోట్లు 317 శాతం పెరిగాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. 2018-19లో రూ.500 విలువ కలిగిన మొత్తం 2186.5 కోట్ల నకిలీ నోట్లను గుర్తించినట్టు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. దీంతో పోల్చితే 2022-23లో ఏకంగా 9,111 కోట్ల దొంగ నోట్లు బయటపడ్డాయన్నారు. వీటిలో 316.6 శాతం పెరుగుదల చోటు చేసుకున్నట్లయ్యిందన్నారు. 2023-24లో రూ.500 నకిలీ నోట్ల సంఖ్య 85,711గా నమోదయ్యిందన్నారు. ఎంపీ టిఎం సెల్వగణపతి అడిగిన ప్రశ్నకు సమాధానంగా పంకజ్ చౌదరీ వివరణ ఇచ్చారు. 2018-19లో 2,184 కోట్ల రూ.2వేల నకిలి నోట్లు గుర్తించబడ్డాయి. ఇవి 2022-23లో 980 కోట్లుగా చోటు చేసుకున్నాయి. 2023-24లో 2,603.5 కోట్లకు పెరగడం ఆందోళనకరం. ఆర్‌బీఐ గణంకాల ప్రకారం.. 2024 మార్చి ముగింపు నాటికి మొత్తం కరెన్సీలో రూ.500 నోట్ల వాటా 86.5 శాతంగా ఉంది. గతేడాది ఇదే సమయం కల్లా 77.1 శాతంగా ఉంది. గతేడాది మేలో రూ.2వేల నోట్లను ఉపసంహరించుకోవడం ద్వారా రూ.500 నోట్లు ఎక్కువగా చెలామణిలోకి వచ్చాయి. 2024 అక్టోబర్ 31 నాటికి 98.04 శాతం విలువ కలిగిన రూ.2వేల నోట్లు ఆర్‌బీఐకి తిరిగి వచ్చాయి.

రూపాయి డీలా

(మొదటిపేజీ తరువాయి)

వరుసగా ఈక్విటీలను తరలించుకుపోవడంతో రూపాయిపై ఒత్తిడి పెరిగింది. మరోవైపు చమురు ధరలు పెరగడమూ, యూఎస్ ఫెడ్ మీటింగ్ అంశాలు ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. భారత స్టాక్ మార్కెట్ల నుంచి ఎఫ్ఐఐలు తరలిపోవడంతో ప్రతికూల ప్రభావం పడుతోంది. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి విలువ 84.38 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 84.48 కనిష్ఠ స్థాయిని తాకింది. వరుసగా రూపాయి విలువ పడిపోవడంతో దిగుమతులు భారం కావడంతో పాటు విదేశీ అప్పులపై అధికంగా చెల్లింపులు చేయాల్సి వస్తుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ఒత్తిడిని పెంచనుంది.

నేటి నుంచి రైతుల పండుగ

(మొదటిపేజీ తరువాయి)

రూ.7,625 కోట్లు, రైతు బీమాకు రూ.1,455 కోట్లు, పంటల బీమాకు రూ. 1,300 కోట్లు, ఉచిత విద్యుత్ కోసం రూ.10,444 కోట్లు, 2023-24 ధాన్యం కొనుగోళ్ల కోసం రూ.10,547 కోట్లు, ప్రస్తుత సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు ఇప్పటి వరకు రూ. 5,040 కోట్లు వ్యయం చేశారు. ఈ మొత్తం రూ. 54,280 కోట్లుగా ఉన్నట్టు ప్రకటించారు.

వక్ఫ్‌బిల్లుపై జేపీసీని పొడిగించండి

బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబే తీర్మానం

ఇప్పటికే ప్రతిక్షాలు డిమాండ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వక్ఫ్‌బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) సమయాన్ని పొడిగించాలని బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబే డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జేపీసీ సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఇప్పటికే ప్రతిపక్షాలు వక్ఫ్‌బిల్లుపై జేపీసీ సమయాన్ని పెంచాలని కోరాయి. ఇప్పటికే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిశాయి. ప్యానెల్ 25 సార్లు మాత్రమే సమావేశమైనందున, వాటాదారులు తమ అభిప్రాయాలను సమర్పించడానికి మరింత సమయం అవసరమని వారు వాదించారు. నవంబర్ 29 గడువులోగా ప్రక్రియను ముగించడానికి ప్రభుత్వం యోచిస్తోందని ప్రతిపక్ష ఎంపీలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో బుధవారం జరిగిన పార్లమెంటరీ ప్యానెల్ సమావేశంలో బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబే ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. వచ్చే బడ్జెట్ సమావేశాల వరకు పొడిగించే అవకాశం ఉంది.

కాల్పుల విరమణ

జెరూసలేం : గత 14 నెలలుగా లెబనాన్‌లో సాగుతున్న మారణహోమానికి ఇజ్రాయిల్, హిజ్బుల్లా స్వస్తి చెప్పాయి. ఇరు పక్షాలు బుధవారం కాల్పుల విరమణను ప్రారంభించాయి. ఒప్పందాన్ని హిజ్బుల్లా ఉల్లంఘిస్తే తిరిగి దాడి జరుపుతానని ఇజ్రాయిల్ ప్రకటించింది. దక్షిణ లెబనాన్ ప్రజలెవ్వరూ త్వరపడి స్వస్థలాలకు చేరుకోవద్దని, సైన్యం ఇప్పటికీ అక్కడ మోహరించి ఉన్నదని ఇజ్రాయిల్ సైనిక ప్రతినిధి ఒకరు తెలిపారు. ఒప్పందం ప్రకారం తొలుత రెండు నెలల పాటు ఇరు పక్షాలు కాల్పుల విరమణ పాటిస్తాయి. దక్షిణ లెబనాన్ నుండి హిజ్బులా మిలిటెంట్లు వైదొలుగుతారు. అలాగే ఇజ్రాయిల్ దళాలు కూడా తమ సరిహద్దుకు చేరుకుంటాయి. వేలాది అదనపు లెబనాన్ దళాలు, ఐరాస శాంతి పరిరక్షక దళాలు దక్షిణ ప్రాంతంలో మోహరిస్తాయి. అమెరికా నేతృత్వంలోని అంతర్జాతీయ బృందం ఒప్పందం అమలును పర్యవేక్షిస్తుంది. కాల్పుల విరమణ బుధవారం ఉదయం నాలుగు గంటలకు ప్రారంభమైంది. ఇజ్రాయిల్ దళాలు మంగళవారం బీరూట్‌లో పెద్ద ఎత్తున వైమానిక దాడులు జరిపాయి. ఘర్షణ ప్రారంభమైన తర్వాత భారీ స్థాయిలో దాడులు జరగడం ఇదే మొదటిసారి. ఈ నేపథ్యంలో ఇరు పక్షాల మధ్య యుద్ధం తీవ్రమవుతుందన్న సంకేతాలు వెలువడ్డాయి. వైమానిక దాడుల్లో 42 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత గంటల వ్యవధిలోనే కాల్పుల విరమణ ప్రకటన వెలువడింది. కాగా గాజాలో జరుగుతున్న భీకర పోరు ప్రస్తావన మాత్రం కాల్పుల విరమణ ఒప్పందంలో లేదు. ఇప్పటికీ హమాస్ చేతిలో కొన్ని డజన్ల మంది బందీలుగా ఉన్నారు. ఘర్షణ రోజురోజుకూ తీవ్ర రూపు దాలుస్తోంది. ఒప్పందాన్ని హిజ్బులా ఉల్లంఘిస్తే దానిపై దాడి చేసే హక్కు ఇజ్రాయిల్‌కు ఉంటుందా అనే విషయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్లు తెలుస్తోంది. ఒప్పందంలో ఈ అంశాన్ని కూడా చేర్చాలని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ పట్టుబట్టారు. అయితే లెబనాన్, హిజ్బుల్లా అందుకు అంగీకరించలేదు. అమెరికా, ఫ్రాన్స్ నేతృత్వంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయిల్ భద్రతా క్యాబినెట్ అంతకుముందు ఆమోదం తెలిపింది. ఈ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందిస్తూ 'ఇది మంచి వార్త' అని వ్యాఖ్యానించారు. గాజాలో కూడా కాల్పుల విరమణకు తన ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన చెప్పారు.

కాల్పుల విరమణ ఒప్పందంపై నెతన్యాహూ టీవీలో ప్రసంగిస్తూ 'ఈ ఒప్పందం గాజాలో హమాస్‌ను ఏకాకిని చేస్తుంది. ప్రధాన శత్రువు అయిన ఇరాన్‌పై దృష్టి సారించేందుకు ఇజ్రాయిల్‌కు అవకాశం ఇస్తుంది. ఒకవేళ హిజ్బుల్లా ఒప్పందాన్ని ఉల్లంఘించి కయ్యానికి కాలు దువ్వితే మేమూ దాడి చేస్తాం. ప్రతి ఉల్లంఘనకూ మా దాడి సమాధానమిస్తుంది' అని స్పష్టం చేశారు. కాల్పుల విరమణ ఒప్పందంపై లెబనాన్ ఆపద్ధర్మ ప్రధాని నజీబ్ మికాతీ హర్షం వ్యక్తం చేశారు. స్థిరత్వాన్ని సాధించడంలో ఇది కీలక అడుగు అవుతుందని, నిరాశ్రయులైన ప్రజలు తిరిగి స్వస్థలాలకు చేరుకుంటారని ఆయన అన్నారు.

శాంతి, సుస్థిరతకు అవకాశం : భారత్

ఇజ్రాయిల్, హిజ్బుల్లా ఒప్పందంపై భారత్ హర్షం వ్యక్తం చేసింది. ఉద్రిక్తతలు సడలాలని, ఇరు పక్షాలు సంయమనం పాటించాలని, చర్చలు, దౌత్యాన్ని ప్రారంభించాలని తాము మొదటి నుండీ కోరుతూనే ఉన్నామని గుర్తు చేసింది. తాజా పరిణామాలు శాంతికి, సుస్థిరతకు దారితీస్తాయని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పెట్టిన పోస్ట్‌లో ఆశాభావం వ్యక్తం చేశారు.

బీజేపీకి డౌన్ ట్రెండ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఒకవైపు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతుంటే, బీజేపీకి మాత్రం డౌన్ ట్రెండ్ మొదలైందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. రైతు భరోసాపై రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాలను కసరత్తు చేస్తున్నదని చెప్పారు. కచ్చితంగా రైతు భరోసా ఇస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. గత కొద్ది రోజులుగా ప్రభుత్వం గురించి కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో, ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై కేటీఆర్ ఇష్టానుసారం విమర్శలు చేస్తున్నారని అన్నారు. సంక్షేమ, గురుకుల వసతి గృహాల్లో జరుగుతున్న ఘటనలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. కాంగ్రెస్ మంత్రులంతా పనిమంతులేననీ, చాలా కష్టపడి పని చేస్తున్నారని తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, ప్రగతిశీల భావాలే లక్ష్యంగా ముందుకు పోతున్నదని చెప్పారు. ఇటీవల కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచారని వివరించారు. మధ్యప్రదేశ్‌లో బీజేపీ మంత్రిని కాంగ్రెస్ అభ్యర్థి ఓడించారని గుర్తు చేశారు. ప్రభుత్వాన్ని పట్టుకుని కేటీఆర్ ఇష్టమెచ్చి మాట్లాడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి, ప్రభుత్వం ఏం తప్పు చేసిందని విమర్శలు చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో భావ స్వేచ్ఛ, అందరికీ స్వతంత్రాన్ని ఇచ్చి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. దళితులు, గిరిజనులకు మూడెకరాల భూమి ఇస్తామని చెప్పి పదేండ్లపాటు రాష్ట్రాన్ని పరిపాలించారని గుర్తు చేశారు. ఎంతమందికి భూ పంపిణీ చేశారని ప్రశ్నించారు. ఎన్నో వాగ్దానాలు చేసి వాటిని నెరవేర్చలేదని విమర్శించారు.

పదేండ్లపాటు మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కు కనీస సంస్కారం కూడా లేదని విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్‌ను సన్యాసి అంటే ఎలా? అని ప్రశ్నించారు. అందుకే ఆయన మైండ్ సెట్ సరిగా లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఒకటి తర్వాత ఒకటి నెరవేర్చుకుంటూ ముందుకు పోతున్నాయని చెప్పారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించి వారి పక్షాన ప్రభుత్వం ప్రతినెలా రూ. 400 కోట్లు ఆర్టీసీకి చెల్లిస్తుందని గుర్తు చేశారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తూ వారి పక్షాన ప్రభుత్వం నెలకు రూ. 150 కోట్లు చెల్లిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు త్వరలోనే భూమి పూజ చేస్తామని తెలిపారు. గత పదేండ్లపాటు రేషన్ కార్డులు లేకుండా ప్రజలను ఇబ్బంది పెట్టారని విమర్శించారు. వాటిని ప్రక్షాళన చేసి తాము కార్డులు ఇవ్వబోతున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీని నాలుగు సార్లు చేయడం వల్ల అది వడ్డీకే సరిపోయిందన్నారు. ఇక రెండో దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత అరకొరగా రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని ఆర్థిక వ్యవస్థను సృష్టించారని ఆరోపించారు. దీంతోపాటు రాష్ట్రంపై అప్పుల భారాన్ని మోపారని చెప్పారు. స్వేచ్ఛగా బతికిన తెలంగాణను బందీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులాలను విడగొడుతున్నారంటూ తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని చెప్పారు. తాము కులాలను సృష్టించడం లేదనీ, అవి శతాబ్దాలుగా ఈ సమాజంలో ఉన్నాయని గుర్తు చేశారు. 'రాష్ట్రంలో వివిధ కులాల వారు ఎంతమంది? రాజ్యాంగ ప్రవేశిక ప్రకారం అందరూ సమానంగా ఎదిగారా? లేదా? అనేది తాము సర్వేలో తెలుసుకుంటాం. ఇంతకాలం రాష్ట్రాన్ని దోపిడీ చేసిన బ్యాచ్ మళ్లీ దోపిడీ చేయాలని చూస్తుంది. అందరి లెక్కలు చెప్పి వాస్తవాలు బయటకు తీస్తే వాళ్లకు ఇబ్బంది' అని హెచ్చరించారు. ఉన్నతాధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని సూచించారు. పరిశుభ్ర వాతావరణం, నాణ్యతతో కూడిన భోజనం అందుతుందా? లేదా? పర్యవేక్షించాలని సీఎం ఆదేశించినట్టు వివరించారు. నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించేందుకు 40 శాతం మెస్ చార్జీలు పెంచినట్టు తెలిపారు. జార్ఖండ్ ఫలితాలు ప్రజల విజయమని చెప్పారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం సోరేన్ సమిష్టి కషి ఫలితమేనన్నారు. హైదరాబాద్ అభివద్ధికి పదివేల కోట్లు కేటాయించామని త్వరలోనే పెద్ద ఎత్తున ప్రారంభోత్సవాలుంటాయని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పంచిన 26 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల వివరాలు సేకరిస్తున్నామని చెప్పారు. ధరణి వచ్చిన తర్వాత వాటి పరిస్థితి ఏంటో లెక్కలు తీసుకుంటున్నట్టు తెలిపారు. వాటిని తిరిగి అర్హులైన పేదలకు పంచుతామని చెప్పారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష పాత్ర నిర్మాణాత్మకంగా ఉండాలని సూచించారు. విచ్ఛిన్నకర ధోరణులను వీడాలని కోరారు.

మధ్యతరగతికి ఆర్థిక సవాళ్లు

(మొదటిపేజీ తరువాయి)

అత్యంత క్షీణత. ఆర్థిక వ్యవస్థలలో ఇటువంటి తిరోగమనాలు సాధారణమే అయిప్పటికీ.. మధ్యతరగతిపై వాటి ప్రభావం తీవ్రంగా ఉంది. వినియోగాన్ని భారీగా తగ్గిస్తుంది.ఆర్‌బీఐ గణంకాల ప్రకారం.. గడిచిన 50 ఏండ్లలో ఎప్పుడూ లేని విధంగా జీడీపీలో కుటుంబాల పొదుపు భారీగా పడిపోయింది. పెరుగుతున్న గృహ రుణాల భారం పరిస్థితిని మరింత దిగజార్చింది. స్థూల పొదుపులు స్థిరంగా ఉన్నప్పటికీ, అన్‌సెక్యూర్డ్ రుణాలు పెరగడం నికర పొదుపులను దెబ్బతీస్తున్నాయి. తక్కువ ఆదాయాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. మధ్యతరగతి ప్రజల వ్యయాలు తగ్గడంతో పట్టణ వినిమయం తగ్గిందని ఇటీవల నెస్లే ఇండియా ఎండీ సురేష్ నారాయణన్ పేర్కొన్నారు. మధ్యతరగతిలోని ప్రతికూల పరిస్థితుల వల్లే అమ్మకాలు పడిపోతున్నాయన్నారు. ఆహార పానీయాల రంగంలో రెండంకెల వృద్ధి రేటు ఇప్పుడు 1.5 శాతం నుంచి 2 శాతానికి పడిపోయిందని నారాయణన్ తెలిపారు. ఇదే తరహాలో హిందుస్థాన్ యూనిలీవర్ సీఈఓ రోహిత్ జావా పేర్కొన్నారు. పట్టణ మార్కెట్లలో ముఖ్యంగా పెద్ద నగరాల్లో వినిమయం తగ్గిందన్నారు. మొత్తం ఎఫ్ఎంసీజీ కొనుగోళ్లలో మూడింటిలో రెండో వంతు మధ్యతరగతి ప్రజలదే కావడం విశేషం. వచ్చే త్రైమాసికాల్లో ఈ తిరోగమనం కొంత తగ్గొచ్చని మార్సెల్లస్ రిపోర్ట్ పేర్కొంది. అయితే సాంకేతిక అంతరాయాలు, కుటుంబాల పొదుపులో మాత్రం ఒత్తిడి ఉండొచ్చని విశ్లేషించింది.

రైతు పండుగను గొప్పగా నిర్వహించాలి

30న మహబూబ్‌నగర్‌కు తరలిరావాలి

పార్టీ నేతల జూమ్ మీటింగ్‌లో మహేష్ కుమార్ గౌడ్ పిలుపు



నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

ఈనెల 30న మహబూబ్‌నగర్‌లో జరగబోయే రైతు పండుగను గొప్పగా నిర్వహించాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పన్నేండు నెలల్లో గొప్ప కార్యక్రమాలను నిర్వహించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో వరంగల్, వేములవాడలో విజయోత్సవాలను నిర్వహించామని గుర్తు చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ నుంచి పార్టీ నేతలతో ఆయన జూమ్ మీటింగ్‌లో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే ఎడ్మ బొజ్జుతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. గతంలో ఎవరూ చేయని విధంగా రైతు ఉత్సవం పెద్ద ఎత్తున నిర్వహించాలని కోరారు. రైతులు, వ్యవసాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పెద్దలు ప్రతి గ్రామంలో రైతులను మహబూబ్‌నగర్ తరలించాలని కోరారు. అక్కడ జరిగే రైతు ఉత్సవాల్లో పెద్దలు చెప్పే కార్యక్రమాలను ప్రజలకు చేరేలా చూడాలని కోరారు. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ ఇథనాల్ కంపెనీకి టీఆర్ఎస్ ప్రభుత్వం జూలై 7, 2023 అనుమతి ఇచ్చిందన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్ కుమారుడు తలసాని సాయి కిరణ్ యాదవ్ డైరెక్టర్‌గా ఉన్న ఆ కంపెనీకి కేసీఆర్ అనుమతి ఇచ్చారని తెలిపారు. ఏదో కాంగ్రెస్ ఇచ్చినట్టుగా ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు ఆందోళనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆ ఊరెళ్లి చర్చిద్దాం రండి అని బీఆర్ఎస్ నేతలకు ఆయన సవాల్ విసిరారు. బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అక్కడ ఏం చేస్తున్నట్టు అని ప్రశ్నించారు. ఇథనాల్ కంపెనీ విషయంలో పూర్వపరాలు పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు.వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఏడాదిపాటు అనేక వ్యవసాయ సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. రాష్ట్రంలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఆయన వివరించారు. మహబూబ్‌నగర్‌లో భారీ ఎత్తున వ్యవసాయ ప్రదర్శన ఉందని చెప్పారు. అలాగే మూడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లాల వారీగా ఇన్‌చార్జి మంత్రులు ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహబూబ్‌నగర్ రైతు సదస్సు పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మధ్యాహ్న భోజన పథకం వంట ధరల పెంపు

- కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

దేశవ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం (పీఎం పోషణ్) వంట ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచింది. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ ఆర్యదర్శి జేబీ నాథ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. బాలవాటికా, ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కో విద్యార్థి వంట ధర రూ.6.19 వరకు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఒక్కో విద్యార్థి వంట ధర రూ.9.29కు పెంచామని తెలిపారు. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తి చొప్పున నిధులను భర్తిస్తాయని వివరించారు. అంటే ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కో విద్యార్థికి ఇచ్చే వంట ధర రూ.6.19లో కేంద్రం రూ.3.71, రాష్ట్ర ప్రభుత్వం రూ.2.48 భరించాలని తెలిపారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఒక్కో విద్యార్థికి ఇచ్చే వంట ధర రూ.9.29లో కేంద్రం రూ.5.57, రాష్ట్ర ప్రభుత్వం రూ.3.72 నిధులను ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ పెరుగుదల వచ్చేనెల ఒకటో తేదీ నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా మధ్యాహ్న భోజన పథకం అమలుకు సంబంధించి ఉత్తర్వులను జారీ చేస్తుంది. రాష్ట్రంలో చివరి సారిగా 2020, జనవరి 28న మధ్యాహ్న భోజన పథకం వంట ధరలను ప్రభుత్వం పెంచింది. ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కో విద్యార్థికి వంట ధర రూ.4.48, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఒక్కో విద్యార్థికి రూ.6.71 ఖర్చు చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ఒకటి నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థుల వరకే మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు మొత్తం నిధులను భరించి మధ్యాహ్న భోజన పథకాన్ని అందిస్తున్నది.



హర్యానా స్టీలర్ గెలుపు

ప్రొ కబడ్డీ సీజన్

నోయిడా: ప్రొ కబడ్డీ సీజన్–11లో భాగంగా బుధవారం జరిగిన పోటీల్లో హర్యానా స్టీలర్స్ మరో విజయాన్ని సొంతం చేసుకుంది. షాహిద్ విజయ్ సింగ్ పాఠక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో పుణేరి పల్టన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హర్యానా జట్టు 38–28 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. హర్యానా జట్టులో శివమ్(13) రైడ్స్‌లో రాణించగా.. మహ్మదేజ్(5), వినయ్(4) ట్యాకిల్స్‌లో రాణించారు. హర్యానా జట్టు రైడ్స్‌లో నిరాశపరిచినా.. ట్యాకిల్స్‌లో అద్భుతంగా రాణించింది. ఆ జట్టు రెండుసార్లు పుణేరి జట్టును ఆలౌట్ కూడా చేసింది. పుణేరి జట్టులో పంకజ్ మోహిత్(10), ఆకాశ్ షిండే(9) రైడ్స్‌లో రాణించగా.. మోహిత్, సావంత్ ట్యాకిల్స్‌లో మెరిసాడు.

ఆంధ్ర గెలుపు

సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీ



హైదరాబాద్: సయ్యద్ ముస్తాక్ అలీ టి20 టోర్నీలో ఆంధ్రప్రదేశ్ జట్టు వరుసగా రెండో విజయాన్ని సొంతం చేసుకుంది. రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో గోవాతో బుధవారం జరిగిన గ్రూప్–ఇ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు 8వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన గోవా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 154పరుగులు చేయగా... ఆ లక్ష్యాన్ని ఆంధ్ర జట్టు 15.4ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఆంధ్ర బౌలర్లు శశికాంత్(2/38), స్టెఫెన్(2/42) రాణించగా.. గోవా బ్యాటర్ సుయాశ్ ప్రభుదేశాయ్(71నాటౌట్) అర్ధసెంచరీతో మెరిసాడు. ఛేదనలో భాగంగా ఆంధ్ర కెప్టెన్ రికీ బుయ్(72), శ్రీకర్ భరత్(52) అజేయ అర్ధసెంచరీలతో రాణించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రికీ బుయ్‌కు లభించగా.. వరుసగా రెండో గెలుపుతో ఆంధ్ర జట్టు 8పాయింట్లతో అగ్రస్థానంలోకి ఎగబాకింది.

హైదరాబాద్‌కు మళ్లీ నిరాశ.. :

గ్రూప్–ఎలో హైదరాబాద్ జట్టు వరుసగా మరో ఓటమిని చవిచూసింది. రాజస్థాన్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు 24పరుగుల తేడాతో పరాజయాన్ని చవిచూసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన రాజస్తాన్ 20ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 187పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా.. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో హైదరాబాద్ జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 8వికెట్లు కోల్పోయి 167పరుగులే చేసింది. రాజస్తాన్ బ్యాటర్లు కార్తీక్ శర్మ(58) అర్ధసెంచరీకి తోడు దీపక్ హుడా(46) బ్యాటింగ్‌లో రాణించారు. హైదరాబాద్ బౌలర్లు రవితేజ, అంకిత్‌రెడ్డికి రెండేసి వికెట్లు, తిలక్ వర్మకు ఒక వికెట్ దక్కింది. ఇక హైదరాబాద్ బ్యాటర్లు తన్మయ్ అగర్వాల్(33), త్యాగరాజన్(32నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించగా.. తిలక్ వర్మ నిరాశపరిచాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కార్తీక్ శర్మకు దక్కింది. దీంతో గ్రూప్–ఎలో హైదరాబాద్ జట్టు మూడు మ్యాచ్‌లు ముగిసేసరికి 4పాయింట్లతో 5వ స్థానంలో కొనసాగుతోంది.

మళ్లీ ఆ ఫ్రాంచైజీల చెంతకే..

ఐపిఎల్-2025 వేలంలో ఆ ఐదుగురు ఆటగాళ్లు..



రవిచంద్రన్ అశ్విన్

జెడ్డా: సౌదీ అరేబియా వేదికగా 24, 25 తేదీల్లో జరిగిన వేలంలో ఐదుగురు ఆటగాళ్లు మళ్లీ పాత ఫ్రాంచైజీల చెంతకు చేరారు. వీరిలో రవిచంద్రన్ అశ్విన్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, ట్రెంట్ బౌల్ట్, జోఫ్రా ఆర్చర్, దేవదత్ పడిక్కల్ తదితరులు ఉన్నారు. అరంగేట్రం సీజన్‌లలో వీరు ఆ ఫ్రాంచైజీల తరఫున ఆడినా.. ఆ తర్వాత వివిధ ఫ్రాంచైజీల చెంతకు చేరారు. 2025 ఐపిఎల్ సీజన్ కోసం జరిగిన వేలంలో వీరిని మళ్లీ పాత ఫ్రాంచైజీలు తమ చెంతకే చేర్చుకున్నాయి.

రవిచంద్రన్ అశ్విన్ (చెన్నై సూపర్‌కింగ్స్) :
2025 వేలంలో రవిచంద్రన్ అశ్విన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ రూ.9.75కోట్లకు కొనుగోలు చేసింది. అశ్విన్ 2009లో ధోనీ సారథ్యంలో చెన్నై తరఫున ఐపిఎల్‌లో అరంగేట్రం చేశాడు. అరంగేట్రం సీజన్‌లో అశ్విన్ కేవలం 2మ్యాచుల్లో మాత్రమే ఆడాడు. ఆ తర్వాత 2015వరకు చెన్నై ఫ్రాంచైజీలోనే కొనసాగాడు. ఆ ఫ్రాంచైజీ 2010, 2011లో టైటిళ్లను చేజిక్కించుకున్న జట్టులో అశ్విన్ ఓ ఆటగాడు. 2015 తర్వాత పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్తాన్ రాయల్స్ తరఫున ఆడిన అశ్విన్.. మళ్లీ 2025వేలంలో చెన్నై సూపర్‌కింగ్స్ కొనుగోలు చేసింది.

గ్లెన్ మ్యాక్స్‌వెల్(పంజాబ్ కింగ్స్) :



ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ తిరిగి పంజాబ్ కింగ్స్ చెంతకు చేరాడు. 2020 తర్వాత పంజాబ్ కింగ్స్‌కు దూరమైన మ్యాక్స్‌వెల్.. నాలుగేళ్ల తర్వాత మళ్లీ జట్టుతో కలిసాడు. 2014 నుంచి 2017వరకు పంజాబ్ కింగ్స్ తరఫున ఆడిన మ్యాక్స్‌వెల్.. 2014 సీజన్‌లో 187.75 స్ట్రయిక్‌రేట్‌తో ఏకంగా 552పరుగులు చేశాడు. గత నాలుగేళ్లు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున ఆడిన మ్యాక్స్‌వెల్.. 2025 సీజన్‌కోసం జరిగిన వేలంలో రూ.4.20కోట్లకు మళ్లీ పంజాబ్ కింగ్స్ వేలంలో కొనుగోలు చేసింది.



ట్రెంట్ బౌల్ట్ (ముంబయి ఇండియన్స్) :
న్యూజిలాండ్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ మళ్లీ ముంబయి ఇండియన్స్ దక్కించుకుంది. 2020వరకు ముంబయి ఇండియన్స్‌కు ఆడిన బౌల్ట్.. 2021 సీజన్ నుంచి 2024 వరకు రాజస్థాన్ రాయల్స్‌కు ఆడాడు. 2020 సీజన్‌లో 15మ్యాచుల్లో 25వికెట్లు తీసిన బౌల్ట్.. ముంబయి జట్టు టైటిల్ చేజిక్కించుకోవడంలో కీలకపాత్ర పోషించాడు. 2025 సీజన్‌కోసం జరిగిన వేలంలో బౌల్ట్‌ను ముంబయి ఇండియన్స్ రూ.12.50కోట్లకు దక్కించుకుంది. జస్ప్రీత్ బుమ్రాతో కలిసి రాబోయే సీజన్‌లో అతడు పేస్ భారాన్ని మోయనున్నాడు.

జోఫ్రా ఆర్చర్ (రాజస్తాన్ రాయల్స్) : ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ తిరిగి రాజస్థాన్ రాయల్స్ వేలంలో దక్కించుకుంది. 2018 నుంచి 2020వరకు రాజస్తాన్ తరఫున ఆడిన ఆర్చర్.. మూడు సీజన్లలో కలిపి మొత్తం 46వికెట్లు పడగొట్టాడు. 2020 సీజన్ ఒక్కదానిలోనే ఆర్చర్ 14 మ్యాచుల్లో 20వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత 2021, 22 సీజన్‌లలో గాయం కారణంగా ఐపిఎల్‌కు దూరం కాగా.. 2023 సీజన్‌లో ముంబయి ఇండియన్స్‌కు ఆడాడు. ఐదు మ్యాచుల్లో ఒక్క వికెట్ కూడా సాధించలేకపోయాడు. ఆ తర్వాత ఐపిఎల్‌కు దూరంగా ఉన్నాడు. తాజా వేలంలో రాజస్తాన్ రాయల్స్ రూ.12.50కోట్లకు తిరిగి కొనుగోలు చేసింది.

దేవదత్ పడిక్కల్ (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు) :



ఎడమచేతి వాటం స్టార్ బ్యాటర్ దేవదత్ పడిక్కల్‌ను ఈసారి వేలంలో రూ.2కోట్లకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. 2020 సీజన్‌లో బెంగళూరు తరఫున ఆడిన పడిక్కల్ 473పరుగులు చేసి రాణించాడు. 2021లో ఒక సెంచరీతో కదం తొక్కాడు. ఆ తర్వాత 2022, 2023 సీజన్‌లలో రాజస్తాన్ రాయల్స్‌కు, 2024లో లక్నో సూపర్‌జెయింట్స్‌కు ఆడిన పడిక్కల్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. గత సీజన్‌లో ఏడు మ్యాచుల్లో కేవలం 38పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. దీంతో బెంగళూరు ఫ్రాంచైజీ మరోసారి అతడి ప్రదర్శనను ఆధారంగా తీసుకొని తిరిగి వేలంలో కొనుగోలు చేసింది.

డింగ్‌కు గుకేశ్ ఝలక్

మూడోరౌండ్‌లో ప్రపంచ ఛాంపియన్ ఓటమి



సింగపూర్: ఫిడే ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ మూడోరౌండ్‌లో గుకేశ్ విజయం సాధించాడు. బుధవారం జరిగిన మూడోరౌండ్ గేమ్‌లో గుకేశ్ ప్రపంచ ఛాంపియన్‌ను ఓడించాడు. తెల్లపావులతో మూడోరౌండ్‌లో ఆడిన గుకేశ్ 37ఎత్తుల తర్వాత విజయం సాధించాడు. సోమవారం జరిగిన తొలిరౌండ్‌లో తెల్లపావులతో ఆడిన గుకేశ్ ఓటమిపాలవ్వగా.. మూడోరౌండ్‌లో తెల్లపావులతో ఆడి గుకేశ్‌ను చిత్తుచేయడం విశేషం. తొలిరౌండ్‌లో ఫ్రెంచ్ గేమ్‌ను ఎంచుకున్న గుకేశ్.. ఆ గేమ్‌లో పరాజయాన్ని చవిచూశాడు. గుకేశ్ డి–4తో గేమ్‌ను ప్రారంభించగా.. డింగ్ ఎన్‌ఎఫ్–6తో గేమ్‌ను మొదలుపెట్టాడు. ప్రపంచ టైటిల్‌కోసం ఇరువురు 14రౌండ్‌లపాటు తలపడనున్నారు. 7.5పాయింట్లు సాధించిన ఆటగాడికి విజయం దక్కనుంది. ఇక మూడోరౌండ్ ముగిసిన అనంతరం ఇరువురు 1.5–1.5పాయింట్లతో సమంగా ఉన్నారు. 2022లో చైనాకు చెందిన డింగ్ లెరెన్ రష్యాకు చెందిన నెపోంనిచ్చిని ఓడించి టైటిల్‌ను చేజిక్కించుకొన్నాడు.

నవచిత్రం

మెప్పించే డిఫరెంట్ లవ్‌స్టోరీ



సిద్ధార్థ్, ఆషిక రంగనాథ్

హీరో సిద్ధార్థ్ నటించిన లేటెస్ట్ మూవీ 'మిస్ యు'. ఎన్.రాజశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఈనెల 29న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధం అవుతోంది. 7 మైల్స్ పర్ సెకండ్ సంస్థ నిర్మాణంలో ఈ చిత్రం రూపొందింది. ఆషిక రంగనాథ్ హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది.

ఈ సందర్భంగా హీరో సిద్ధార్థ్ మాట్లాడుతూ, 'ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకం. డైరెక్టర్ ఈ కథ చెప్పినప్పుడు చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. చాలా రోజుల తరువాత ఒక క్యూట్ లవ్‌స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాను. గిబ్రాన్ ఈ సినిమా కోసం ఎనిమిది సూపర్బ్ ట్యూన్స్ ఇచ్చారు. మ్యూజికల్ లవ్ స్టోరీగా ఈ సినిమా ఈనెల 29న థియేటర్స్‌లో రాబోతోంది. ఈ సినిమా మీద నాకు నమ్మకం ఉంది. ప్రేక్షకులు తప్పకుండా ఈ సినిమాను బాగా రిసీవ్ చేసుకుంటారని అనిపిస్తుంది. శామ్యూల్ మాత్యూస్ మంచి ప్యాషన్ ఉన్న నిర్మాత. ఈ జననేషన్‌లో ఉన్న యంగ్‌స్టర్స్ ఈ మూవీకి బాగా కనెక్ట్ అవుతారు. తెలుగులో రిలీజ్ చేస్తున్న ఏషియన్ సురేష్ సంస్థకు కృతజ్ఞతలు' అని తెలిపారు.



నితిన్, శ్రీలీల

'రాబిన్‌హుడ్' పక్కా హిట్ సినిమా

నితిన్, శ్రీలీల జంటగా వెంకి కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'రాబిన్‌హుడ్'. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

ఈ మూవీ డిసెంబర్ 25న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అవుతుంది. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో హీరో నితిన్ మాట్లాడుతూ,'నేను, వెంకీ కలిసి చేస్తున్న సెకండ్ ఫిల్మ్ ఇది. 'భీష్మ' మ్యాజిక్ ఈ సినిమాతో మళ్లీ రిపీట్ అవుతుందని స్ట్రాంగ్‌గా బిలీవ్ చేస్తున్నాను. శ్రీలీలతో కూడా ఇది నా సెకండ్ ఫిల్మ్. ఈ సినిమాతో హిట్ పెయిర్ అనిపించుకుంటాం. ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్, సాంగ్‌కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇంత మంచి సాంగ్స్ ఇచ్చిన జీవి ప్రకాష్‌కి థ్యాంక్స్. నిర్మాతలు నవీన్, రవి లేకపోతే ఈ సినిమా ఇంత రిచ్‌గా, ఇంత గ్రాండ్‌గా వచ్చేది కాదు. నా కెరీర్‌లోనే ఇది హయ్యస్ట్ బడ్జెట్ సినిమా. నిర్మాతలు పెట్టిన డబ్బుని రెంట్టింపుతో సహా మీనుంచి దోచుకొని డిసెంబర్ 25న 'రాబిన్‌హుడ్' వారికి ఇస్తాడు. నమ్మకంగా చెబుతున్నా ఈ క్రిస్మస్ మాదే' అని అన్నారు.

'ఇది నాకు చాలా స్పెషల్ ఫిలిం. నటనకు మంచి స్కోప్ ఉన్న పాత్ర చేశాను. ఇప్పటివరకు కమర్షియల్ హీరోయిన్‌గా, డాన్సింగ్ స్పెషల్‌గా ప్రేక్షకులు చూశారు. ఈ సినిమాలో నా క్యారెక్టర్ పెర్ఫార్మెన్స్ గురించి స్పెషల్‌గా మాట్లాడుకుంటారని భావిస్తున్నాను' అని శ్రీలీల చెప్పారు.

డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ, 'ఇది చాలా మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అవుతుంది. అందరికీ నచ్చుతుంది' అని తెలిపారు.

'సినిమా చాలా బాగా వచ్చింది. డెఫినెట్ చాలా పెద్ద సినిమా అవుతుంది' అని నిర్మాతలు అన్నారు.

నాన్‌స్టాప్‌గా నవ్విస్తాం..




వెంకటేష్, ఐశ్వర్య రాజేష్

వెంకటేష్ ఎక్స్–కాప్‌గా కనిపించనున్న చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. అనిల్ రావిపూడి దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా విడుదలకు సిద్ధమవుతోంది. ఆద్యంతం నవ్వించే సినిమాగా దీన్ని తెరకెక్కిస్తున్నారు.

ఈ సినిమాలోని ఫస్ట్ సింగిల్ 'గోదారి గట్టుకు..' సంబంధించిన అప్‌డేట్‌ని మేకర్స్ ఇచ్చారు. ఈ పాటను డిసెంబర్ 3వ తేదీన రిలీజ్ చేయబోతున్నారు. భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేసిన ఈ పాటను సంగీత దర్శకుడు రమణ గోగుల పాడటం విశేషం. ఈ బ్రీజీ రొమాంటిక్ మెలోడీకి భాస్కరభట్ల లిరిక్స్ రాశారు. ఈ సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ జంట అందర్నీ అలరిస్తోంది.

హీరో వెంకటేష్, మరో హీరోయిన్ మీనాక్షి చౌదరితో కలసి ప్రస్తుతం డెహ్రాడూన్, ముస్సోరీ, రిషికేశ్‌లోని అద్భుతమైన లోకేషన్లలో ఒక పాటను చిత్రీకరిస్తున్నారు. జనవరి 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



దీపికా పిల్లి, ప్రదీప్ మాచిరాజు

ఎవడో ఈడి కొచ్చినాడు..

హీరో ప్రదీప్ మాచిరాజు తాజాగా నటిస్తున్న చిత్రం 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. ఈ యూనిక్ లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను దర్శక ద్వయం నితిన్, భరత్ రూపొందిస్తున్నారు. దీపికా పిల్లి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని మాంక్స్ అండ్ మంకీస్ నిర్మిస్తోంది.

ఈ చిత్రంలోని 'లే లే లే లే లే..ఎవడో ఈడి కొచ్చినాడు చూడు..' అంటూ సాగే పాటను విడుదల చేసి మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్లను ప్రారంభించారు. రధన్ స్కోర్ చేసిన ఈ ఈ పాటను హీరో మహేష్ బాబు లాంచ్ చేశారు. ప్రదీప్ ఫస్ట్ సినిమా '30 రోజుల్లో ప్రేమించడం ఎలా' లోని 'నీలి నీలి ఆకాశం..' సాంగ్ ఎంత పెద్ద హిట్ అయ్యిందో తెలిసిందే. అదేవిధంగా ఈ పాట కూడా అదే స్థాయిలో పాపులర్ అవ్వడానికి అన్ని ఎలిమెంట్స్‌ని కలిగి ఉంది. ఉదిత్ నారాయణ్ తన మెస్మరైజ్ చేసే వాయిస్ పాటకు అదనపు ఆకర్షణను తీసుకువచ్చింది. లీడ్ పెయిర్ మధ్య కెమిస్ట్రీని అందంగా ప్రజెంట్ చేసే రీతిలో శ్రీధర్ ఆవునూరి లిరిక్స్ అందించారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ మరింత అందాన్ని తీసుకొచ్చింది. బ్లైండ్‌ఫోల్డ్ గేమ్ ద్వారా చిత్రీకరించబడిన ప్రేమకథ ఒక యూనిక్, క్రియేటివ్ కాన్సెప్ట్. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి, అద్భుతమైన గ్రామీణ నేపథ్యంలో అందంగా ఈ పాటను షూట్ చేశారు అని చిత్ర యూనిట్ తెలిపింది.

కమర్షియల్ క్రైమ్ థ్రిల్లర్‌గా 'వీకెండ్'


వి ఐ పి శ్రీ హీరోగా, ప్రియా దేషపాగ హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం 'వీకెండ్'. ఖడ్గధార మూవీస్ బ్యానర్ పై ఐ డీ భారతీ నిర్మిస్తున్నారు. బి. రాము రచయిత, దర్శకులు. పక్కా కమర్షియల్ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా చీరాలలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ప్రారంభమైంది. ఎన్ఆర్ఐ లేళ జయ కెమెరా స్విచ్చాన్ చేయగా, నటుడు అజయ్ ఘోష్ క్లాప్ కొట్టారు. తొలిషెడ్యూల్ అంతా చీరాలలోనే నిర్వహిస్తామని దర్శక,నిర్మాతలు తెలిపారు. అజయ్, ఎస్తర్, డెబోర, సునిత, జబర్దస్త్ అశోక్, యోగి ఖత్రే నటిస్తున్న ఈచిత్రానికి సమర్పణ : ఈశ్వర్ – నిఖిత, డిఓపి : యూఎస్ విజయ్, సంగీతం : ఎన్ అర్జున్, ఎడిటింగ్ : ఈ ఎస్ స్టూడియో.



వివిపి శ్రీ, అజయ్ ఘోష్

ఆ కోటలోని రహస్యాలు ఏంటి?

'శ్రీ గాంధారి' అంటూ హన్సిక భయపెట్టిస్తూనే నవ్వించేందుకు వస్తున్నారు. మసాలా పిక్స్ బ్యానర్‌పై ఆర్ కన్నన్ దర్శకత్వం వహిస్తూ నిర్మించారు. తమిళంలో రూపొందిన ఈ చిత్రాన్ని సరస్వతి డెవలపర్స్‌తో కలిసి లచ్చురామ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాజు నాయక్ తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈ మూవీని వీకేఆర్ (విక్రమ్ కుమార్ రెజింతల) సమర్పిస్తున్నారు. హిందూ ట్రస్ట్ కమిటీకి హెడ్ ఆఫీసర్‌గా పనిచేసే యువతిగా హన్సిక ఈ చిత్రంలో నటించారు. ఆమె గంధర్వ కోట పురాతన స్మారకానికి సంబంధించిన పరిశోధన ప్రాజెక్ట్‌ను చేపట్టడంతో అసలు కథ మొదలవుతుంది. ఈ కోటలో ఉన్న ఎన్నో రహస్యాల్ని ఆమె ఎలా బయటకు తీసుకువచ్చారు? అనేదే ఈ సినిమా. ఈ చిత్రాన్ని డిసెంబర్‌లో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు రాజు నాయక్ సన్నాహాలు చేస్తున్నారు.



హన్సిక

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot No. 8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Published At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot.8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2015/60815